ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-3-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 52 పేజీలు: 10+4 వెల: 6.50


ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం 3వ

జస్టిస్ యశ్వంత్ వర్మ తిరిగి అలహాబాద్ హైకోర్టుకు 5వ

# ఉగాదికి కేబినెట్ విస్తరణ!

## రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, వేణుగోపాల్‌తో సిఎం రేవంత్ బృందం భేటీ


## మంత్రివర్గ విస్తరణ, పిసిసి కార్యవర్గంపై చర్చించాం : మహేష్ కుమార్ గౌడ్

## కేబినెట్‌లో ఇంకా ఖాళీగా ఉన్న ఆరు పదవులు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి24:** తెలంగాణలో రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ ఉగాదినాటికి పూర్తయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు అయ్యాక మంత్రివర్గ విస్తరణపై ఎఐసిసి దృష్టి సారించే అవకాశం ఉందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. కానీ పార్టీ అధిష్ఠానం తక్షణమే ఢిల్లీకి రావాలని పార్టీ కోర్ కమిటీ సభ్యులకు పిలుపునివ్వడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ నేత, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు సోమవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లిఖార్జున ఖర్గే(ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు), రాహుల్‌గాంధీ (లోక్‌సభలో విపక్ష నేత), కెసి వేణుగోపాల్ (ఎఐసిసి ప్రధాన కార్యదర్శి)తో రాష్ట్ర నేతలు గంటన్నరకు పైగా సమావేశం అయ్యారు. మంత్రి వర్గ విస్తరణపై పార్టీలో కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. గత పర్యటనలో మంత్రివర్గ విస్తరణపై ఎలాంటి సమాచారం లేకుండానే రేవంత్ వెనుదిరిగారు. ఈసారైనా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఎఐసిసి నూతన కార్యాలయంలో పార్టీ అధిష్టానం పెద్దలతో రాష్ట్ర నేతలు సమావేశం కావడంతో రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో చర్చ నీయాంశంగా మారింది. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి.

సామాజిక సమీకరణలతోపాటు గతంలో ఇచ్చిన హామీల మేరకు వీటిని భర్తీ చేయాలని పార్టీ అధిష్టానాన్ని వారు కోరనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పెద్దలతో సమావేశానికి తెలంగాణ వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్ కూడా ఆహ్వానం ఉంది. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ పండగ నాటికి కేబినెట్ కూర్పును పూర్తిచేయాలనే లక్ష్యంతో పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందని సమాచారం. రంగారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో చోటు లేదు. దీంతో ఆయా జిల్లాల్లోని వివిధ సామాజిక వర్గాల నేతలంతా రేసులో ఉన్నారు. ఇక నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డితోపాటు పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ సాగర్ రావుతోపాటు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పేరు సైతం వినిపిస్తోంది. మహబూబ్‌నగర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నప్పటికీ ఆయనను తొలగించి ఆ జిల్లా కోటాలో వాకాటి శ్రీహరి ముదిరాజ్‌ను నియామకం చేయవచ్చని ప్రచారం జరుగుతోంది. నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. అయితే ఎంపీ ఎన్నికల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే.. కేబినెట్‌లో బర్త్ కేటాయిస్తామంటూ అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆఫర్ ఇచ్చినట్లు ఓ చర్చ సైతం గతంలో వైరల్ అయింది. ఆయన >>2



## ఎంపీల జీతభత్యాలు మరింత పెంపు

### ఎంపి వేతనం 1.24 లక్షలు

### మాజీ ఎంపిల పింఛను రూ. 31 వేలు

**న్యూఢిల్లీ, మార్చి 24:** పార్లమెంటు సభ్యుల జీతభత్యాలను పెంచుతూకేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఈమేరకు నోటీఫికేషన్ జారీచేసింది. వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఎంపిల జీత భత్యాలు పెరుగుతున్నాయి.రాజ్యసభ సభ్యులు నెలవారీగా ఇకపై 1.24 లక్షలు జీతం తీసుకుంటారు. ప్రస్తుతం ఉన్న లక్ష రూపాయలనుంచి 1.24 లక్షలకుపెరిగింది. ఇక రోజువారి భత్యం కూడా 2000 రూపాయలనుంచి 2500కి పెరిగింది. మాజీ ఎంపిలకు >>2

## సుప్రీం కోర్టులో శ్రవణ్ రావుకు ఊరట

### పోలీసులు అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు

### నెలాఖరున హైదరాబాద్ రాక!

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సోమవారంనాడు కీలకపరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో ఏడవ ముద్దాయిగా వున్న మీడియా అధినేత శ్రవణ్ రావుకు సుప్రీం కోర్టులో పోలీసుల అరెస్టు నుంచి ఊరట లభించగా మొదటి ముద్దాయిగా వున్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ రెండు వారాలు వాయిదా పడింది.రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపి, పోలీసు శాఖలో కలకలం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏడాదిగా అమెరికాలో తల దాచుకున్న ఇద్దరు కీలక నిందితులు భారత్‌కు వచ్చేందుకు ప్రయత్నాలు >>2

## 79గ్రామ పంచాయితీలు మున్సిపాలిటీల్లో విలీనం

**హైదరాబాద్, మార్చి 24 ,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 79గ్రామ పంచాయితీలు షెడ్యూల్ 8 నుంచి తొలగించి పురపాలికలలో విలీనం చేసేందుకు పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రతిపాదన చేయగా వాటిని సభ ఆమోదించిందని తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెంకామారెడ్డి, ఖమ్మం, మేడ్చెల్, మల్కాజిగిరి, ములుగు,నారాయణపేట, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి ,సిద్దిపేట, వరం గల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధిం చిన వీటిలో ఉన్నట్లు మంత్రి పేర్కొంది. సిద్దిపేట జిల్లాలో రెండు,అదిలాబాద్ జిల్లాలో ఒకటి గ్రామ పంచాయితీలు ఒకమండలంనుంచి మరొక మండలానికి మార్చినట్లు మంత్రి సీతక్క పేర్కొంది.

## మరింత వేగంగా టన్నెల్ సహాయక చర్యలు


### నిరంతర పర్యవేక్షణకు ఐఎఎస్ అధికారి నియామకం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి24:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గంలో ప్రమాదం జరిగి నెల రోజులు దాటిపోయింది. ఇప్పటివరకు ప్రమాదంలోచిక్కుకున్న 8మందిలో ఒక్కరి మృతదేహాన్ని మాత్రమే వెలికి తీసిన సహాయ బృందాలు ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగిస్తున్నాయి. అనుమానిత ప్రాంతాలైన డి1,డి2 వద్ద తవ్వకాలు జరిపినా ఇప్పటికీ కనీస ఆనవాళ్లు కూడా లభించలేదు. ఇక డి1 నుంచి ప్రమాదం జరిగిన ప్రదేశం వరకూ 50 మీటర్ల మేర సహాయక చర్యలు చేపట్టే పరిస్థితి లేదు. అక్కడ రెస్క్యూ చేపట్టేందుకు రోబోటిక్స్‌ను లోపలికి పంపినా ఫలితం లేదు. ఈ నేపథ్యంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఎల్‌బిసి ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తెచ్చేందుకు అవసరమైన సహాయకచర్యలను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలను నిరంతరం దగ్గరుండి పర్యవే >>2

## ఎల్ఆర్ఎస్ గడువు పెరగదు: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** ఎల్ఆర్ఎస్‌కు మంచి స్పందన ఉందని,ప్రస్తుతం ఎల్ఆర్ఎస్ గడువును పెంచే ఆలోచన లేదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీలోని లాబీలో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ.. భూ భారతి అమల్లోకి వచ్చిన తర్వాతే రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయన్నారు. అక్రమ లే అవుట్‌లు రిజిస్ట్రేషన్‌చేసిన సబ్ రిజిస్ట్రార్లు సస్పెండ్ అవుతున్నారని తెలిపారు. ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ఎల్ఆర్ఎస్‌ను అమలు చేస్తున్నట్లు చెప్పారు. భూములకు రిజిస్ట్రేషన్ తప్పని సరి అని అన్న మంత్రి భూమికి మ్యాప్ లేని వాళ్లకు సర్వే చేయించి మ్యాప్‌ను నిర్ధారిస్తామన్నారు. సుమారు 1000 మంది సర్వేయర్లను నియమిస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఆన్‌లైన్‌లో నమోదైన 12 లక్షల సాదాబైనామీలను మాత్రమే పరిష్కరిస్తామని చెప్పిన మంత్రి కొత్తగా సాదాబైనామాలు చెల్లవన్నారు.

అదే విధంగా అసైన్డ్ భూములను అమ్ముకునే అవకాశం లేదన్నారు. భూమి సర్వే కావాలంటేనే అమ్మకం, కోనుగోలు దారులు అభ్య >>2



సోమవారం చత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ రజతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

## అభిషేక్ మొహంతికి హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** కరీంనగర్ మాజీ పోలీసు కమిషనర్ అభిషేక్ మొహంతికి హైకోర్టులో ఊరట లభించింది. క్యాట్‌లో విచారణ పూర్తయ్యే వరకు తెలంగాణ నుంచి ఆయనను బదిలీ చేయవద్దని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఉమ్మడి ఏపి కేడర్ 2011 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన అభిషేక్ మొహంతి రాష్ట్ర విభజన తరువాత ఎపికి కేటాయించపడ్డారు. కొం తకాలం అక్కడ పనిచేశాక క్యాట్‌ను ఆశ్రయించి నాలుగేళ్ల క్రితం తెలంగాణకు వచ్చారు. అయితే ఆయ నను ఎపికి బదలీ చేస్తూ ఇటీవల కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆ సమయంలో ఆయన కరీంనగర్ పోలీసు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇదే సమయంలో ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లో వుండడంతో ఆయన బదిలీ తాత్కాలికంగా ఆగింది. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత అభిషేక్ మొహంతిని రాష్ట్ర సర్కారు తెలంగాణ నుంచి రిలీవ్ చేసింది. అయితే తన బదలీని అభిషేక్ మొహంతి హైకోర్టులో సవాల్ చేశారు. తాను తెలంగాణ కేడర్‌ను ఎంచుకుంటే తన ఇష్టానికి వ్యతిరేకంగా ఎపికి బదలీ చేయడం సరైంది కాదని ఆయన హైకోర్టులో వాదించారు. దీనిపై క్యాట్‌లోనూ అభిషేక్ మొహంతి సవాల్ చేశారు. కాగా అభిషేక్ మొహంతి బదిలీ అంశం క్యాట్‌లో తేలే వరకు ఆయన బదలీని ఆపాలని, రిలీవ్ చేయవద్దని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## వడగళ్ల వానతో 11,298 ఎకరాల్లో పంట నష్టం

### సర్వే తదుపరి పరిహారం: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల్లో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఈ నెల 21 నుండి 23 వరకూ తెలంగాణలో కురిసిన వడగళ్ల వానల వలన జరిగిన పంటల నష్టంపై అధికారుల నుండి ప్రాథమిక నివేదిక అందిందన్నారు. దీని ప్రకారం ఈ వడగండల వాన కారణంగా రాష్ట్రంలోని దాదాపు 13 జిల్లాలలోకు చెందిన 64 మండలాలలో 11,298 ఎకరాలలో వివిధ పంటలకు నష్టం జరిగినట్లు తెలిపారు. దీనికి సంబంధించి అధికారులు పంట నష్టాలపై ప్రాథమిక అంచనా వేశారన్నారు. ఈ విధంగా దెబ్బతిన్న పంటల్లో 6,670 ఎకరాలలో వరి, 4,100 ఎకరాలలో మొక్కజొన్న, మరో 309 ఎకరాలలో మామిడి, మిగలినవి ఇతర పంటలు ఉన్నాయని వివరించారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా రైతుల దెబ్బతిన్న పంటల వారీగా సర్వేచేసి తుది నివేదిక రూపొందించాల్సిందిగా వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ పంట నష్టంపై పూర్తి నివేదిక అందగానే నష్ట పరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

## ఏప్రిల్ 13 నుంచి సిఎం జపాన్ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి24:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటన ఖరారైంది. ఏప్రిల్ 2వ వారంలో సిఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల పాటు జపాన్‌లో పర్యటించనున్నారు. ఒసాకలో జరిగే వరల్డ్ ఎక్స్‌పో-2025లో రాష్ట్ర మంత్రుల బృందంతో కలిసి పాల్గొంటారు. ఏప్రిల్ 13న మొదలవనున్న ఈ పర్యటనలో మంత్రులు శ్రీధర్‌బాబు, అధికారులు, మరికొంత మంది ఉండనున్నారు. కాగా, ప్రపంచ ఎక్స్‌పోలు ప్రతి ఐదేళ్లకు ఒకసారి బిఐఇ అనే సంస్థ ద్వారా నిర్వహించబడతాయి. ఇవి ఆరు నెలల పాటు జరుగుతాయి. చివరగా ఇది 2021-22లో దుబాయ్‌లో జరిగింది. ఈ సంవత్సరం జపాన్‌లోని ఒసాకాలో 2025 ఏప్రిల్ 13 నుంచి మొదలవుతుంది. ప్రపంచ ఎక్స్‌పో 2025,జపాన్‌లోని సముద్రం ఒడ్డున ఉన్న ఒక కృతిమ ద్వీపంలో జరుగుతుంది. దీని థీమ్ 'మన జీవితాల కోసం భవిష్యత్ సమాజాన్ని సిద్దం చేయడం. ఇందులో జీవితాలను కాపాడటం, జీవితాలను బలపరచడం,జీవితాలను అనుసంధానం చేయడం వంటి ఉపథీమ్స్ ఉన్నాయి.

## 15 గంటల పాటు సాగిన అసెంబ్లీ సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి24:** సోమవారంనాడు అసెంబ్లీ సమావేశాలు 15 గంటల పాటు సాగింది. మున్సిపల్, సాంఘీక సంక్షేమ,గిరిజన సంక్షేమం,మైనారిటీ సంక్షేమం,ఐటీ,పరిశ్రమలు,పంచాయతీరాజ్, బీసీ సంక్షేమం, రవాణా శాఖల పద్దులపై చర్చ జరిగింది. మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్,శ్రీధర్‌బాబు సమాధానాలు ఇచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి వెళ్లడంతో మంత్రి శ్రీధర్‌బాబు ఉదయం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు సభను సమన్వయం చేశారు.

## జీతభత్యాలు మరింత పెంపు

>> చెల్లించే పింఛన్‌ను 25 వేల నుంచి 31 వేల రూపాయలకు పెంచారు. అదనపు పింఛన్ ప్రతి ఏటా 2వేల నుంచి 2500కు పెంచారు. ప్రస్తుతం జరుగు తున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఈ ప్రకటన వెలు వడింది. అంతకుముందు జీతాలు, భత్యాలు సిట్టింగ్; మాజీ ఎంపిలకు 2018 ఏప్రిల్‌లో ప్రకటించారు. ఎంపి బేసిక్‌పే 2018లో లక్షరూపాయలుగా ఉండేది. ద్రవ్యోల్బణానికి అనుగుణంగాను, జీవనవ్యయం పెరుగుతుండటంతో ఆసూచీలకు అనుగుణంగా వాటిని పెంచారు. 2018 రివిజన్‌ప్రకారం ఎంపిలు 70 వేల రూపాయలు భత్యం తీసుకుంటారు. నియోజకవర్గ భత్యంగా ఉంటుంది. వారి కార్యాలయాలను అప్‌టుడేట్‌గా ఉంచుకోవడం, ఓటర్లతో ముఖాముఖి వంటి వాటికి ఈ నిధులు వినియోగించుకుంటారు. వీటికితోడు 60 వేల రూపాయలు ఆఫీస్ అలవెన్సుగాను, రెండువేల రూపాయలు రోజువారి భత్యంగా పార్లమెంటు సమావేశాలకు హాజరయినందుకు చెల్లిస్తారు. ఈ భత్యాలను కూడా ఇపుడు పెంచారు. వీటికితోడు అదనంగా ఎంపిలు సాలీనా ఫోను, ఇంటర్నెట్ యూసేజి భత్యం కూడా పొందుతారు. 34 ఉచిత దేశీయ విమానప్రయాణాలకు అనుమతి ఉంటుంది. వారితోపాటు వారి కుటుంబాలకు కూడా ఈ సదుపాయం ఉంటుంది. ఇక ఫస్ట్‌క్లాస్ రైలుప్రయాణం అటు వృత్తిపరంగా కానీ, వ్యక్తిగత వినియోగానికిగాని చేయవచ్చు. అలాగే మైలేజి అవెన్సులు కూడా రోడ్డు మార్గంలో వెళితే క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎంపిలు కూడా 50వేల యూనిట్ల ఉచిత విద్యుత్, నాలుగువేల కిలోలీటర్ల రక్షిత మంచినీటిని సాలీనా వినియోగించుకునే సదుపాయం ఉంది. ప్రభుత్వమే వారి హౌసింగ్ వసతిని చూసుకుంటుంది. ఐదేళ్లకాలంలో ఎంపిలు ఉచితంగా ప్రభుత్వం ఇచ్చే ఇంటిలో నివసిస్తారు. హాస్టల్ గదులు, అపార్టుమెంట్లు, లేదా బంగ్లాలు వారి సీనియారిటీ ఆధారంగా ఇస్తారు. వారు ప్రభుత్వం ఇచ్చే ఇంట్లో ఇష్టంలేకపోతే వారికి ఇంటి అద్దెభత్యం చెల్లిస్తారు.

### విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు

## నేషనల్ టాస్క్‌ఫోర్స్

**న్యూఢిల్లీ, మార్చి 24:** విద్యాసంస్థల్లో విద్యార్థులు తరచూ ఆత్మహత్యలకు పాల్పడుతుండడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ఐఐటి, ఢిల్లీలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై విచారణ చేపట్టాలని జస్టిస్ జెబి పార్థివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానకిస ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు, ఆత్మహత్యలను నివారించేందుకు 'నేషనల్ టాస్క్‌ఫోర్స్'ను ఏర్పాటు చేయాలని న్యాయస్థానం అధికారులకు ఆదేశాలు జారి చేసింది. విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం చర్యలు తీసుకునే బాధ్యత ప్రతి విద్యాసంస్థపై ఉంది. కాబట్టి క్యాంపస్ పరిధిలో ఆత్మహత్య వంటి ఏదైనా దురదృష్టకర సంఘటన జరిగినప్పుడు యాజమాన్యం వెంటనే పోలీసులకుకూడా సరైన సమయంలో స్పందించిన వేగంగా చర్యలు తీసుకోవాలి అని ధర్మాసనం పేర్కొంది. విద్యార్థులు మానసిక కుంగుబాటు, ఒత్తిడికి లోనవ కుండా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం, సామాజిక సంస్థలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మొదలైన చర్యలు చేపట్టాలని సూచించింది. ఇటీవల కాలంలో విద్యార్థుల్లో తీవ్రమవుతున్న ఒత్తిడి, మానసిక సమస్యలను వారు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని కోర్టు పేర్కొంది.

# ఉగాదికి కేబినెట్ విస్తరణ!

>> గెలుపుతో తనకు కేబినెట్‌లో చోటు కన్‌ఫార్మ్ అని రాజగోపాల్ రెడ్డి ఇప్పటికే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అదీకాక.. రాజగోపాల్ రెడ్డికి కేబినెట్‌లో చోటు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు సైతం కేబినెట్‌లో కూర్పు కోసం జరుగుతోన్న చర్చల్లో వచ్చే అవకాశముందని తెలుస్తోంది. ఇటీవల రెండు రోజుల కిందట సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర నాయకులు దాదాపు రెండు గంటలపాటు చర్చించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఉన్నఫలంగా పార్టీ అధిష్ఠానం పిలుపుతో కాంగ్రెస్ పెద్దలతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణే ప్రధాన అంశంగా చర్చ జరిగినట్లు పిసిసి వర్గాలు చెబుతున్నాయి. ఉన్న ఆరింటిలో రెండు మంత్రి పదవులు రాజ్‌గోపాల్‌రెడ్డి, వివేక్‌కు అధిష్ఠానం కోటా కింద ఇచ్చే అవకాశం ఉందని, మరో నాలుగులో ఒకటి ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్టీ వర్గానికి చెందిన బాలూ నాయక్‌ను కూడా మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. అదే విధంగా ప్రాతినిథ్యం లేని జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని రాష్ట్ర కమిటీ యోచిస్తోంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజక వర్గం నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ ఒక్కడికి అందరి నుంచి మద్దతు లభిస్తోంది. ఒక మైనార్టిటీ ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని యోచిస్తున్నప్పటికీ ఆ స్థాయిలో ఎవరు కనిపించకపోవడంతో అందుబాటులో ఉన్న మండలి సభ్యులను ఇందుకు రంగంలోకి దింపుతారా అనేది స్పష్టత రాలేదు. ఇప్పటి వరకు జరిగిన సంఘటనలను బట్టి చూస్తే మంత్రి కొండా సురేఖను తొలగించి విజయశాంతిని మంత్రిని చేస్తారని ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖ,జూపల్లి కృష్ణారావులను తొలగిస్తారని, మాదిగలకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇస్తారని, మున్నూరు కాపుకు చీఫ్ విప్ పదవి ఇస్తారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఢిల్లీలో చర్చలు పూర్తయిన అనంతరం మంగళవారం సాయంత్రం లేదా బుధవారం ఉదయం సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు తిరిగి వచ్చే అవకాశం ఉందని సమాచారం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ డీలిమిటేషన్ విధానంపై అసెంబ్లీలో చేయాల్సిన తీర్మానాన్ని బుధవారానికి వాయిదా వేసినట్లు సమాచారం.

**మంత్రివర్గ విస్తరణ, పిసిసి కార్యవర్గంపై చర్చించాం: మహేష్ కుమార్‌గౌడ్**

ఎఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కెసి వేణుగోపాల్‌తో తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, పిసిసి కార్యవర్గంపై చర్చించినట్లు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం గురించి పార్టీ అధిష్ఠానం అడిగి తెలుసుకుందని ఆయన తెలిపారు.పార్టీ అగ్రనేతలతో సమావేశం అనంతరం మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, ఆరోగ్యం, విద్య, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ గురించి ఖర్గే, రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారని చెప్పారు. కార్పొరేషన్ చైర్మన్లు, బోర్డుల నియామకంపై చర్చించినట్లు తెలిపారు. అన్ని శాఖలపై సమగ్ర సమాచారాన్ని పార్టీ అధిష్ఠానం అడిగి తెలుసుకుందని ఆయన అన్నారు.

## అసెంబ్లీలో మహేశ్వర్‌రెడ్డి వర్సెస్ పొన్నం ప్రభాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి24:** అసెంబ్లీలో చర్చలో భాగంగా బిజెఎల్‌పి నేత మహేశ్వరరెడ్డి వేసిన ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ మీ మేనిఫెస్టోలో మూసి ప్రక్షాళన ఉంది, దానికి కేంద్రనిధులు ఎందుకు కేటాయించలేదు? అంటూ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసికి సంబంధించి నిధులు ఇస్తారాలేదా? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..?, మూసి అభివృద్ధి తెలంగాణలో అంతర్భాగంకాదా? అని ప్రశ్నించారు. అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారని, గాంధీని వ్యతిరేకించేమీరు గాంధీ స్మృతివనంకి నిధులుఇస్తారా లేదా..?తెలంగాణ ప్రజలకు చెప్పాలన్నారు. హైదరాబాద్‌కు సంబంధించిన అంశాల్లో మీరు మేనిఫెస్టోలో పెట్టారని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమని తెలిపారు. మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు, వారికి పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నామని వెల్లడించారు. హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టోలో చెప్పారు మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదు? అని ప్రశ్నించారు. ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మూసి పునరాభివృద్ధికి మీరు నిధులు కేటాయిస్తారా లేదా? మీరు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదని సూటిగా ప్రశ్నించారు. సిఎం ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బాపు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి దేశంలోనే బాపు ఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన అన్నారు. అలా చేయడంవల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు.

### వారం - వర్జ్యం

తేది : 25-03-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా.3.47
శ్రవణం రా.3.49
వర్జ్యం ఉ.8.20-9.53
దు.ఉ.8.43-9.32, 2) రా.11.19-12.08
శుభసమయం: ఉ.4.30-5.15
మ.2.15-3.00
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం:** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృషభం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందుతాయి.

**సింహం:**పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. సోదరుల నుండి సాయం అందుకుంటారు.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలుగుతుంది. ఖర్చులు పెరుగుతాయి.

**వృశ్చికం:**ఆర్థిక ఇబ్బందులు తీరి ఊరట చెందుతారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి.వాటిని సద్వినియోగం చేసుకోండి.వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మకరం:** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. నూతన వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** రుణవత్తిడులు ఎదురైన నిదానంగా తీరుస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి24:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం మార్చి 28న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 4 నామినేషన్ల దాఖలుకు ఆఖరి గడువు. 7న దాఖలైన నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహారణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారి ఈ స్థానాన్ని కాంగ్రెస్‌కు మిత్రపక్షమైన ఎంఐఎంకు కేటాయించే అవకాశం ఉంది. ఈ మేరకు ఎంఐఎం అభ్యర్థి బరిలో దిగితే కాంగ్రెస్ మద్దతు ఇవ్వనుందని సమాచారం.

## గడువు పెరగదు

>> ర్థన మేరకు జరుగుతుందన్న ఆయన అది చట్టంలోనే ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా భూ సర్వే చేయదని చెప్పిన మంత్రి పొజిషన్‌లో ఉన్న భూమి రికార్డులకు చాలా తేడా ఉందన్నారు. 10,954 గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే విఆర్‌వో,విఆర్‌ఎ పోస్టులకు విద్యార్హతగా ఇంటర్ మీడియట్ పెట్టినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పేర్ల మార్పు ఏమీ లేదన్న మంత్రి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఒక ఇంటికి రూ.5 లక్షలు ఇస్తుందని వాటిలో రూ.72 వేలు కేంద్రం ఇస్తున్నట్లు చెప్పారు.

## మాజీ సిఎం కెసిఆర్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయండి

### సిఎం రేవంత్‌ను కలిసిన గజ్వేల్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి24:** గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. అసెంబ్లీకి హాజరుకాని మాజీ సిఎం కెసిఆర్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ నేత నర్సారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో సిద్దిపేట నుంచి పాదయాత్రగా కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. సిఎం రేవంత్‌రెడ్డిని జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. గజ్వేల్ ప్రజల గోస నినాదాలతో గజ్వేల్ గల్లి నుండి రాజ్ భవన్ గడప దాకా పాదయాత్ర చేశారు.





సోమవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన ప్రదర్శనలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

## టన్నెల్ సహాయక చర్యలు

>> క్షించేందుకు ఐఎఎస్ అధికారి లోతేటీ శివశంకర్‌ను ప్రత్యేకాధికారిగా నియమించాలని సిఎస్‌ను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదానికి సంబంధించిన కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని సిఎం ఎ.రేవంత్‌రెడ్డి సమీక్షించారు.సిఎంతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల రోజులుగా ప్రమాద స్థలిలో కొనసాగుతున్న సహాయక చర్యల పురోగతిని విపత్తు నిర్వహణ విభాగం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్ర రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాలతో పాటు ప్రైవేటు సంస్థలన్నీ కలిపి 25 ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయని చెప్పారు. మొత్తం 700 మంది సిబ్బంది ఈ ఆపరేషన్‌లో నిమగ్నమైనట్లు చెప్పారు. సొరంగంలో కూలిన రాళ్లు, టిబిఎం విడిభాగాలను వెల్డింగ్ చేసి బయటకు తీస్తున్నామని, ఎప్పటికప్పుడు అక్కడ పేరుకున్న మట్టి, రాళ్ల దిబ్బలు, పూడిక, ఊట నీటిని బయటకు తొలిగిస్తున్నామని చెప్పారు.రెస్క్యూ ఆపరేషన్ కళ్లకు కట్టించేలా ప్రమాదం జరిగిన రోజున, ఇప్పుడున్న పరిస్థితుల ఫొటోలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రదర్శించారు. ఇన్లెట్ వైపు నుంచి సొరంగంలో 14 కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగినందున గాలి,వెలుతురు తక్కువగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడం సంక్లిష్టంగా సాగుతోందని అధికారులు వివరించారు.ప్రమాదం జరిగిన ప్రాంతంలో 30 మీటర్లు అత్యంత ప్రమాదకర జోన్‌గా గుర్తించినట్లు చెప్పారు. జిఎస్ఐ, ఎన్జీఆర్ఐ శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాల్సి ఉంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారు.ప్రమాదానికి గురైన కార్మికుల ఆచూకీ కనుక్కొనేందుకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.ఈ ఆపద సమయంలో చేపట్టాల్సిన అత్యవసర పనులకు కేంద్రం నుంచి అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ సొరంగ ప్రమాదం జరిగింది. ఎనిమిది మంది కార్మికులు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. వీరిలో గుర్ ప్రీత్ సింగ్ మృతదేహం మార్చి 9వ తేదీన లభ్యమైంది. మిగతా కార్మికులను గుర్తించేందుకు ఆపరేషన్ కొనసాగించాలని,అవసరమైన అన్ని ప్రత్యామ్నాయాలను అనుసరించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎక్స్‌పర్ట్ కమిటీ సూచనల మేరకు పనులు కొనసాగించాలని అన్నారు. తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఎన్జీఆర్ఐ, జీఎస్ఐ, సింగరేణి, హైడ్రా, ఫైర్ సర్వీసెస్ ప్రతినిధులు, ఎస్ఎల్బీసీ పనులు చేపడుతున్న కాంట్రాక్టు కంపెనీ ఎండీ పంకజ్ గౌర్,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## శ్రవణ్ రావుకు ఊరట


>> చేస్తూనే పోలీసులు తమపై కఠిన చర్యలు తీసుకోకుండా న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఇందులో మీడియా అధినేత శ్రవణ్ రావుపై కఠిన చర్యలు తీసుకోవద్దని జస్టిస్ బివి నాగరత్న ధర్మాసనం పోలీసు శాఖను సోమవారంనాడు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో శ్రవణ్ రావు సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఈ పిటిషన్‌పై జస్టిస్ బివి నాగరత్న ధర్మాసనం విచారించింది. శ్రవణ్ రావు తరపున సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు వాదనలు వినిపిస్తూ తన క్లయింట్‌ను పోలీసులు అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని కోరారు. శ్రవణ్ రావుకు రక్షణ కల్పిస్తే పోలీసుల విచారణకు సహకరిస్తారని ఆయన తెలిపారు. ఇప్పటివరకు తన క్లయింట్‌కు పోలీసులు కనీసం సిఆర్‌పిసి 41 కింద నోటీసు కూడా ఇవ్వలే దని, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పాత్ర లేకున్నా నిందితుడుగా చేర్చారని ఆయన వాదించారు. అయితే ఈ వాదనలను రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదించిన న్యాయవాది ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావు నిందితుడని, ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు వున్నాయని, ఏడాదికి పైగా అతను తప్పించుకుని అమె రికాలో తలదాచుకున్నాడని ఆయన సుప్రీం కోర్టుకు తెలిపారు.

తప్పు చేయకుంటే అమెరికాకు ఎందుకు పారిపోయాడని పోలీసు శాఖ తరపున వాదించిన న్యాయవాది ప్రశ్నించారు. అమెరికాకు పారిపోయినందునే శ్రవణ్ రావుపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యిందని ఆయన చెబుతూ ఆయనకు ఎలాంటి రక్షణ ఇవ్వవద్దని కోరా రు. దీనిపై పోలీసు శాఖ తరపున వాదించిన న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నిస్తూ ఈ రోజు శ్రవణ్ రావును అరెస్టు చేస్తున్నారా...? అడిగింది. ప్రస్తుతం ఆయన అమెరి కాలో వున్నందున అరెస్టు చేయడం లేదని శ్రవణ్ రావు తరపున వాదించిన శేషాద్రి నాయుడు తెలిపారు. తన క్లయింట్‌కు మధ్యంతర రక్షణ కావాలని కోరగా ముందు నింది తుడుగా వున్న వ్యక్తిని దేశానికి రానివ్వండి అని ధర్మాసనం వెల్లడించింది. తన క్లయింట్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తే 48 గంటల్లో భారత్‌కు వస్తారని శ్రవణ్ రా వు తరపు న్యాయవాది తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత శ్రవణ్ రావుపై కఠిన చర్యలు తీసుకోవద్దని, పోలీసులు అరెస్టు చేయవద్దని సుప్రీం ధర్మాసనం పోలీసు శాఖను ఆదేశించింది. ఇదే సమయంలో శ్రవణ్ రావు పోలీసుల విచారణకు సహకరించాలని ధర్మాసనం పేర్కొంది. కాగా పోలీసుల అరెస్టు నుంచి మినహాయింపు లభించడంతో ఈ నెలాఖరున శ్రవణ్ రావు అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చే వీలుంది.

**ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ రెండు వారాలు వాయిదా**

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న ప్రభాకర్ రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం జరిగిన విచారణ రెండు వారాలు వాయిదా పడింది. ప్రభాకర్ రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టి వేయాలని పోలీసు శాఖ తరపు న్యాయవది కోరారు. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు కొంత సమయం కావాలని ఆయన కోరారు. దీంతో ఈ కేసు విచారణ రెండు వారాలకు వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశించింది.

## న్యాయవాది దారుణ హత్య



హత్యకు గురైన ఇజ్రాయిల్(ఫైల్)

**సైదాబాద్, మార్చి 24 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ న్యాయవాది దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడి కుమార్తె ఫిర్యాదు మేరకు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చంపాపేటలోని ఈస్ట్ మారుతీనగర్‌లో న్యాయవాది ఎర్రబాపు ఇజ్రాయిల్ తన కుటుంబంతో నివస్తున్నాడు. సంతోష్‌నగర్‌లోని శ్రీనివాస అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇజ్రాయిల్‌కు ఒక ఫ్లాట్ ఉంది. ఇదే అపార్ట్‌మెంటులో కాంతారావు అతని భార్య కల్యాణిలు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. అపార్ట్ మెంటులో ఏదైనా కరెంటు పని ఉంటే ఈస్ట్ మారుతీనగర్ సమీపంలోని స్మశానవాటిక వద్ద గదిలో నివాసముంటున్న దస్తగిరిని పిలిపించి రిపేరు చేయించే వారు. ఈ క్రమంలో దస్తగిరి, కల్యాణిల మధ్య అక్రమ సంబంధం ఏర్పడిందని, ఇది తెలుసుకున్న కాంతారావు తన భార్యను తీసుకుని తమ స్వగ్రామానికి వెళ్లిపోయాడని మృతుడి కుమార్తె ద్రాక్షవల్లి తన ఫిర్యాదులో పేర్కొంది. కల్యాణి స్వగ్రామానికి వెళ్లిపోయిన విషయం తెలుసుకున్న దస్తగిరి తిరిగి ఆమెను నగరానికి పిలిపించాలని ఇజ్రాయిల్‌ను కోరాడు. అయితే దీనికి ఇజ్రాయిల్ ఒప్పుకోలేదు. కాగా కల్యాణిని ఇజ్రాయిలే దాచిపెట్టాడని దస్తగిరి భావించాడు. అంతేగాకుండా తాను కల్యాణి భర్త కాంతారావును చంపితే బెయిల్ ఇప్పించాలని ఇజ్రాయిల్‌ను దస్తగిరి కోరాడు. దీంతో తాను బ్రోకర్‌ను కానని, న్యాయవాది నని దస్తగిరిని ఇజ్రాయిల్ మందలించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కల్యాణిని ఇజ్రాయిలే దాచి పెట్టాడని భావించిన దస్తగిరి అతనిపై పగపెంచుకున్నాడు. ఇజ్రాయిల్‌ను అంతమొందించాలని నిర్ణయించు కుని అతని కదలికలను కొద్ది రోజులుగా గమనిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 8.50 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న ఇజ్రాయిల్‌ను అంబేద్కర్ వాడ వద్ద అడ్డగించిన దస్తగిరి కత్తితో విచక్షణా రహితంగా దాడి చేశాడు. రక్తపు మడుగులో పడిపోయిన ఇజ్రాయిల్‌ను అతని కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో డిఆర్‌డిఒ అపోలో ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ కాసేపటికే మృతి చెందాడు. ఇజ్రాయిల్ కుమార్తె ద్రాక్షవల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. కాగా ఇజ్రాయిల్‌ను హత్య చేసిన తర్వాత దస్తగిరి నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్లుగా సమాచారం.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

## యుఎస్-ఇండియానా ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యుఎస్ ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్స హించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలు, పెట్టు బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్స హాకాలను వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభు త్వం ప్రణాళి కాబ ద్ధంగా కృషి చేస్తుంద న్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషిం చేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామ న్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టు బడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామి కవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు హబ్‌గా మారుతున్న తెలంగాణవైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. ఐటి రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్‌లో అత్యుత్తమ స్థానంలో ఉందన్నారు. ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటి సెంటర్‌ను ప్రారంభిం చిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటిం చాలని మంత్రి శ్రీధర్‌బాబును డియెగో మోరాలెస్ ఆహ్వా నించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సిఈఓ ఫాబియో పెరేజ్ పెరేయ్రా, ఇండియానా ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టిజిఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, టిజిఐఐసి సిఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలకు కేంద్రం స్పందన

### తిరుపతి-కరీంనగర్ రైలు ప్రతిరోజు నడపడానికి పరిశీలన

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రులకు రాసిన లేఖలకు కేంద్ర మంత్రులు స్పందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుని ప్రతి రోజు నడిపే ప్రతిపాదనను పరిశీంచాల్సిందిగా సంబంధిత డైరెక్టరేట్‌ను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదేశించినట్లు పొన్నం మంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే తెలంగాణలో 7 కొత్త నవోదయ విద్యాలయాలు ప్రారంభించే ప్రతిపాదనలు ఉన్న విషయాన్ని పేర్కొంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు హన్మకొండ జిల్లా వంగరలో నవోదయ విద్యాలయం ప్రారంభించే ప్రతిపాదనను పరిశీలిస్తామని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధురి తెలిపినట్లు ప్రకటించింది.

# గంజాయి, నాన్‌డ్యూటీ లిక్కర్‌లపై ఎక్సైజ్, రైల్వే పోలీసుల దాడులు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త :** గంజాయి, నాన్ డ్యూటీ లిక్కర్‌పై ఎక్సైజ్, రైల్వే పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో దాడులు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. సోమవారం ఎక్సైజ్ రైల్వే పోలీసుల సమావేశం దక్షిణ మధ్య రైల్వే పోలీస్ అధికారి కే శ్రీనివాసరావు అధ్యక్షతన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఈ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రైల్వే పోలీసులు, ఎక్సైజ్ పోలీసుల మధ్య పరస్పర అవగాహన తో గంజాయి, నాన్ డ్యూటీ లిక్కర్ ను పూర్తిస్థాయిలో అరికట్టాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా ఢిల్లీ నుంచి వస్తున్న మద్యం అక్రమ రవాణా విషయంపై తనిఖీలు ముమ్మరం చేయాలని ఎక్సైజ్ రైల్వే పోలీసులు ఒక అంగీకారానికి వచ్చారు. భువనేశ్వర్, మహారాష్ట్రల నుంచి వస్తున్నటువంటి రైళ్లలో సరఫరా అవుతున్నటువంటి గంజాయి పై కూడా ప్రత్యేకమైన దాడులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నారు.

## రైలులోంచి దూకేసిన ఆమెకు తీవ్రగాయాలు

# ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం

**హైదరాబాద్ ( సికిందరాబాద్ / కంటోన్మెంట్), మార్చి 24, ప్రభాతవార్త:** ఎంఎంటిఎస్ రైలు బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. అతడి నుంచి తప్పించుకునే యత్నంలో బాధితురాలు రైలునుంచి బయటకు దూకగా తీవ్రగాయాల య్యాయి. సికిందకాబాద్ జిఆర్పీ పోలీసులు వివరాల ప్రకారం.. అనంతపురం జిల్లా ఉర్వకొండకు చెందిన యువతి (23) మేడ్చల్‌లో ఓ మహిళా హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 22న సెల్‌ఫోన్ మరమ్మతు కోసం సికిందరాబాద్‌కు వెళ్లి పని ముగించుకుని ఎంఎంటిఎస్ ట్రైన్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లోనే ఆమె ఎక్కింది. ఆ బోగీలో ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్ స్టేషన్‌లో దిగి పోయారు. బోగీలో యువతి ఒక్కరే కూర్చోని సెల్‌ఫోన్ చూసుకోవడంలో నిమగ్నమైంది. అయితే మహిళా బోగిలో ఎక్కిన ఓ యువకుడు (25) శనివారం రాత్రి 7.30 గంటల సమయంలో ఒక్కరే ఆ యువతిని పలకరించే యత్నం చేశాడు. కాసేపటి తరువాత మేడ్చల్ రైల్వేస్టేసన్ రాకముందు యువకుడు ఆమెతో అసభ్య కరంగా ప్రవర్తించడంతో అతని నుంచి తప్పించుకునేందుకు రైలు నుంచి బయ టకు దూకింది. కొంపల్లి సమీప ప్రాంతంలోని రైలుబ్రిడ్జి వద్ద కిందపడి గాయ పడిన ఆమెను స్థానికులు అంబులెన్స్‌లో అదేరోజు రాత్రి వైద్యపరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

### రైలులోంచి దూకిన యువతిని పరామర్శించిన మాజీ మంత్రులు

**హైదరాబాద్ (సికింద రాబాద్):** రాష్ట్రంలో మహి ళలకు భద్రత లేకుండా పోయిందని, ఆడవాళ్లకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎంఎంటిఎస్ రైలు నుండి దూకిన మహిళ గాయాల పాలుకావడంతో గాంధీ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే కోవా లక్ష్మి తదితరులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలితో సోమవారం వారు మాట్లాడి పరామర్శించారు. చికిత్స గురించి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ మహిళలకు రక్షణ లేదనే విషయాన్ని ఈ ఘటన తెలియజేసిందని అన్నారు. నడుస్తున్న రైలు నుండి మానాన్ని కాపాడుకునేందుకు ప్రాణం పోయినా పర్వాలేదు అని ధైర్యంగా యువతి దూకేసిందని, తమకు తెలియగానే వెంటనే పరామర్శించడానికి బిఆర్ఎస్ తరఫున తాము గాంధీ దవాఖానాకు వచ్చామని ఆమె అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం కేటాయించిన రైలు భోగిలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తాము రైల్వే పోలీసులను కోరుతున్నామని అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

మాజీమంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 15 నెలల కాలంలో రాష్ట్రంలో రైతులు, యువత, మహిళలు, ఏఒక్కరు కూడా సంతోషంగా లేరన్నారు. మహిళలకు భద్రత లేకుండా పోయిందని ఈ ఘటన నిరూపించింది అన్నారు. అందాల పోటీలు నిర్వహించడానికి రూ. 200 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, వాటిని మహిళల భద్రతకు ఖర్చు పెట్టాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు.

ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ.. అఘాయిత్యానికి పాల్పడుతున్న యువకుడి నుండి తనను తాను రక్షించుకోవడానికి నడుస్తున్న రైలునుండి దూకేసిన యువతి ధైర్యం అభినంద నీయమన్నారు. గాంధీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కె సునీల్‌కుమార్ మాట్లాడుతూ బాధితురాలిని శనివారంరాత్రి ఎమర్జెన్సీ వార్డుకి తీసుకురాగానే చికిత్స ప్రారం భించామన్నారు. అందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించలేదని తెలిపారు. ఎక్స్ రే, స్కానింగ్ వంటివి చేశామని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నదన్నారు. డెంటల్ సర్జన్, న్యూరో సర్జన్, గైనకాలజీ వైద్యులు ఆమెను పరీక్షిస్తు న్నారని తెలిపారు.

## షారుఖ్‌ఖాన్, సచిన్, విరాట్‌కోహ్లీలపై ఫిర్యాదు

**హైదరాబాద్ (పంజగుట్ట), మార్చి 24, ప్రభాతవార్త:** బెట్టింగ్ యాప్‌లపై దేశవ్యాప్త దుమారం రేగుతోంది, సెలబ్రిటీలపై వరుస ఫిర్యాదులు వస్తుండడంతో తెలంగాణ పోలీసులు ఏంచేయాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. నిన్న టాలీవుడ్ హీరోలు బాలకృష్ణ, రానాలతోపాటు పలువురుపై ఫిర్యాదు చేయగా.. తాజా ఓ వ్యక్తి షారుఖ్‌ఖాన్, సచిన్, విరాట్‌కోహ్లీలపై ఫిర్యాదు చేశారు.

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశారని షారుఖ్‌ఖాన్, సచిన్, విరాట్‌కోహ్లీలపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో అర్జున్‌గౌడ్ ఫిర్యాదు చేశారు. సచిన్, విరాట్, షారూఖ్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ వల్ల తన స్నేహి తుడు ఆత్మహత్య చేసుకున్నాడని అర్జున్‌గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు కంటోన్మెంట్ బోర్డ్ నోటీసు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 24, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్లో ఉన్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు కంటోన్మెంట్ బోర్డ్ నోటీసు జారీ చేసింది. 30 ఏళ్ల నుంచి తమ అధీనంలో పెట్టుకొని క్రికెట్ అసోసియేషన్ కంటోన్మెంట్ బోర్డ్‌కు లీజ్ డబ్బులు చెల్లించకపోవడంతో నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. 1992లో 5.30 ఎకరాలను లీజుకు తీసుకుంది 100 కోట్లు బకాయిలు ఉన్నందుకు ఆ స్థలాన్నిస్వాధీనం చేసుకోడానికి కంటోన్మెంట్ బోర్డ్ రంగం సిద్ధం చేసింది. 1996లో లీజును రద్దు చేసినప్పటికీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మరో 9.30 ఎకరాలను కబ్జా చేసుకుని కార్యకలాపాలను సాగించుకుంటున్నారని బోర్డు ఆరోపణ.


తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ

ఫారం - 7
రూఢీ ప్రకటన
(చట్టం - 30/2013లోని సెక్షన్ 19(1) సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)

జి1/7163/2024 తేది: 17.03.2025
ఫైల్ నెం. సి/21/2023 తేది : .02.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా మరియు నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో విస్తీర్ణం : ఎ.2.22½ గుంటల పట్టా/ప్రభుత్వ భూమి సర్వే నెం. 1465, 1466, 1467, 1468 మరియు 1469 ప్రజా ప్రయోజనార్థం ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో భాగంగా కుడి ప్రధాన కాలువ యొక్క డి-13 యందు కి.మీ. 2.047 నుండి కి.మీ. 2.450 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అని ఉన్నదని భావించినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో విస్తీర్ణం ఎ.2.22½గుం.లు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామం : అమ్మనబోలు మండలం : నార్కెట్‌పల్లి జిల్లా : నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. భూమి స్వభావం ఖుష్కి/తరి విస్తీర్ణం | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం. | భూమిని కోల్పోయే రైతు పేరు తండ్రి / భర్త పేరు | ప్రదేశము పై ఉన్న చెట్లు/నిర్మాణముల్లో ఉన్న ఇతరములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 1465 ఖుష్కి/పట్టా 0.15 | 0.15 | నాతి మల్లేష్ తండ్రి : బుచ్చయ్య నాతి రవి తండ్రి : బుచ్చయ్య | (6) తాటి చెట్లు |
| 2 | 1466 ఖుష్కి/పట్టా 0.10½ | 0.10½ | నల్ల భిక్షంరెడ్డి తండ్రి : వెంకట నరసింహా రెడ్డి | (4) తాటి చెట్లు |
| 3 | 1467 ఖుష్కి/పట్టా 1.02½ | 0.21½ | కన్నెబోయిన రేణుక భర్త: రాములు | -- |
| 4 | | 0.21 | నల్ల భిక్షంరెడ్డి తండ్రి : వెంకట నరసింహా రెడ్డి | -- |
| 5 | 1468 ఖుష్కి/పట్టా భూమి 0.29 | 0.29 | నాతి స్వరూప భర్త : మల్లేష్ | -- |
| 6 | | | నాతి మంజుల భర్త : రవి | -- |
| 7 | 1469 ఖుష్కి/పట్టా 0.05½ | 0.05½ | నాతి మల్లేష్ తండ్రి : బుచ్చయ్య | -- |
| 8 | | | నాతి రవి తండ్రి : బుచ్చయ్య | -- |
| | మొత్తం విస్తీర్ణం | 2.22½ | | |

ప్రతిపాదిత భూమి భూసేకరణ చట్టము, 2013 నెం. 30/2013లోని సెక్షన్ 15 ప్రకారం సంబంధిత భూ యజమానుల నుండి ముసాయిదా నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో అభ్యంతరముల స్వీకరణ మరియు తగిన విచారణ తదుపరి సెక్షన్ 19/1 ప్రకారం డిక్లరేషన్ జారీచేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరం లేదు.

ప్రతిపాదిత భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలుపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాన్ ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్ ఆర్ & ఆర్ & ఎల్.ఏ.యూనిట్-2, నల్లగొండ కార్యాలయములో పరిశీలించుటకు నిమిత్తము అందుబాటులో ఉంచును.

సం/-.ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్ & ఆర్ & ఎల్.ఏ. విభాగము-2, నల్లగొండ
సం/- అదనపు కలెక్టర్, నల్లగొండ
సం/-. జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR RO.NO: 830/LA/PP/Advt/Pub/2024-25



తెలంగాణ రాజపత్రం
PART -1 EXTRAORDINARY PUBLISHED BY AUTHORITY
District Gazette No.A3/09/2025 Dated: 21.03.2025

తెలంగాణ ప్రభుత్వము
భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము, ఖమ్మం
(భూసేకరణ పునరుపాధి కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు సబ్ రూల్ (1) ఆఫ్ రూల్ (19)ను అనుసరించి)

ఫారం – VI
ప్రాథమిక నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్, ఖమ్మం గారి ఫైల్ ఆర్.సి.నెం.1/1027/2018, తేది: 21.03.2025
భూసేకరణ అధికారి & ఆర్.డి.ఓ., ఖమ్మం
ఫైల్ నెం.C1/4690/2018, తేది: 12.03.2025

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, ఖమ్మం ఆదేశానుసారం ఈ దిగువ చూపిన భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఖమ్మం జిల్లా, ఖమ్మం (అర్బన్) మండలం, ఖమ్మం గ్రామములో కొండపల్లి నుండి కాజీపేట సెక్షన్ మధ్య మూడవ లైన్ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి విస్తీర్ణం య.00-07 కుంటలు (847.50 చదరపు గజములు) అవసరమై ఉన్నదనీ భావించినందున భూ సేకరణలోని సముచిత పరిహారం మరియు పారదర్శకత పునరావాస పునరాశ్రయ చట్టం-2013 (నెం.30/2013) లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారి చేయనున్నది.

ఖమ్మం (అర్బన్) మండలంలో ఖమ్మం గ్రామములలోని క్రింద షెడ్యూల్ లో సూచించిన భూమిని కొండపల్లి నుండి కాజీపేట సెక్షన్ మధ్య మూడవ లైన్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు శ్రీయుత కలెక్టర్ / జిల్లా మేజిస్ట్రేట్ , ఖమ్మం గారు ఉత్తర్వులు నెం.జి1/1027/2018, తేది: 27.08.2018, ప్రకారము రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం గారిని భూ సేకరణ అధికారిగా నియమించినారు. కావున ఈ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లా ఖమ్మం (అర్బన్) మండలంలోని ఖమ్మం గ్రామములో, భూమి విస్తీర్ణం య.00-07 కుంటలు (847.50 చదరపు గజములు) భూమి ఈ క్రింద చూపిన విధముగా భూ సేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము: ఖమ్మం, మండలం: ఖమ్మం (అర్బన్), జిల్లా: ఖమ్మం

| క్ర.సం. | గ్రామము | సర్వే నెం. | భూమి రకం | సేకరించవలసిన విస్తీర్ణం (చదరపు గజాలు) | భూమి పట్టాదారు / తండ్రి పేరు లేదా భర్త పేరు | భూమిని అనుభవదారు, ఆసక్తిదారు పేరు మరియు తండ్రి పేరు | ప్రదేశంపై ఉన్న కట్టడాలు / ఇతరములు | హద్దులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 81.00 | కొప్పు ప్రభావతి W/o సర్వరు మూర్తి | కొప్పు ప్రభావతి W/o సర్వరు మూర్తి | RCC Load bearing Structure & Bore well | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: మిట్టపల్లి శాంత రావు ద: రోడ్డు |
| 2 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 94.00 | మిట్టపల్లి శాంత రావు, S/o వెంకటేశ్వర్లు | మిట్టపల్లి శాంత రావు, S/o వెంకటేశ్వర్లు | RCC Load bearing Structure | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: కొప్పు పుష్పవతి ద: కొప్పు ప్రభావతి |
| 3 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 32.00 | కొప్పు పుష్పవతి, W/o రాము రావు | కొప్పు పుష్పవతి, W/o రాము రావు | RCC Load bearing Structure & Bore well | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: Ch.నవీన్ కుమార్ ద: M. శాంత రావు |
| 4 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 66.50 | చొక్కవరపు నవీన్ కుమార్, S/o నాగేశ్వర రావు | చొక్కవరపు నవీన్ కుమార్, S/o నాగేశ్వర రావు | RCC Load bearing Structure G+2 & Bore well | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: స్వంత భూమి ద: కొప్పు పుష్పవతి |
| 5 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 5.00 | కోడుమూరు వెంకట ముక్తేశ్వర రావు | కోడుమూరు వెంకట ముక్తేశ్వర రావు | -- | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: తెరల భాస్కర్ రావు ద: Ch.నవీన్ కుమార్ |
| 6 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 30.50 | తెరాయల భాస్కర్ రావు, S/o రాము రావు | తెరాయల భాస్కర్ రావు, S/o రాము రావు | Building collapsed | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: K. బాబు రావు ద: దారి |
| 7 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 39.00 | కురుమోజు బాబు రావు | కురుమోజు బాబు రావు | RCC Load bearing Structure | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: గోళ్ళ బ్రదర్స్ ద: T. భాస్కర్ రావు |
| 8 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 17.00 | గోళ్ళ నాగ వెంకట జనార్ధన్ రావు, S/o సూర్య ప్రకాష్ రావు | గోళ్ళ నాగ వెంకట జనార్ధన్ రావు, S/o సూర్య ప్రకాష్ రావు | RCC Load bearing Structure (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: చెరుకూరి యుగంధర్ ద: కురుమోజు బాబు రావు |
| 9 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 17.00 | గోళ్ళ భాస్కర్ రావు S/o సూర్య ప్రకాష్ రావు | గోళ్ళ భాస్కర్ రావు S/o సూర్య ప్రకాష్ రావు | RCC Load bearing Structure (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: చెరుకూరి యుగంధర్ ద: కురుమోజు బాబు రావు |
| 10 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 17.00 | గోళ్ళ మురళి కృష్ణ S/o సూర్య ప్రకాష్ రావు | గోళ్ళ మురళి కృష్ణ S/o సూర్య ప్రకాష్ రావు | RCC Load bearing Structure (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: చెరుకూరి యుగంధర్ ద: కురుమోజు బాబు రావు |
| 11 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 26.50 | చెరుకూరి యుగంధర్, S/o కృష్ణ మూర్తి | చెరుకూరి యుగంధర్, S/o కృష్ణ మూర్తి | RCC Load bearing Structure (G+1) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: D.ఆనంద్ ద: గోళ్ళ బ్రదర్స్ |
| 12 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 22.50 | దోకుపర్తి ఆనంద్, S/o రామ రావు | దోకుపర్తి ఆనంద్, S/o రామ రావు | RCC Load bearing Structure (G+1) & Bore well | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: లైబ్రరి ద: Ch. యుగంధర్ |
| 13 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 44.00 | M/s వైశ్య హాస్టల్ @ లైబ్రరి | M/s వైశ్య హాస్టల్ @ లైబ్రరి | RCC Load bearing Structure | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: Ch. వెంకటేశ్వర్లు ద: D.ఆనంద్ |
| 14 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 9.00 | చీకటిమామిళ్ళ వెంకటేశ్వర్లు, S/o సత్యనారాయణ | చీకటిమామిళ్ళ వెంకటేశ్వర్లు, S/o సత్యనారాయణ | Tiled Roof | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: చీకటిమామిళ్ళ బ్రదర్స్ ద: లైబ్రరి |
| 15 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 9.00 | చీకటిమామిళ్ళ గోపాల్, S/o సత్యనారాయణ | చీకటిమామిళ్ళ గోపాల్, S/o సత్యనారాయణ | Tiled Roof | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: చీకటిమామిళ్ళ బ్రదర్స్ ద: లైబ్రరి |
| 16 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 17.00 | చీకటిమామిళ్ళ వీరయ్య, S/o గోవయ్య | చీకటిమామిళ్ళ వీరయ్య, S/o గోవయ్య | Tiled Roof & Bore well | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: చీకటిమామిళ్ళ బ్రదర్స్ ద: లైబ్రరి |
| 17 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 17.00 | చీకటిమామిళ్ళ రాంధాస్, S/o గోవయ్య | చీకటిమామిళ్ళ రాంధాస్, S/o గోవయ్య | Tiled Roof & Bore well | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: చీకటిమామిళ్ళ బ్రదర్స్ ద: లైబ్రరి |
| 18 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 15.00 | చీకటిమామిళ్ళ సత్యమ్మ, W/o రామయ్య | చీకటిమామిళ్ళ సత్యమ్మ, W/o రామయ్య | Tiled Roof | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: M.ప్రదీప్ కుమార్ ద: చీకటిమామిళ్ళ బ్రదర్స్ |
| 19 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 56.00 | మోరియా ప్రదీప్ కుమార్, S/o వీర్ లాల్ మోరియా | మోరియా ప్రదీప్ కుమార్, S/o వీర్ లాల్ మోరియా | RCC Load bearing Structure (G+1) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: N.రేవతి ద: చీకటిమామిళ్ళ బ్రదర్స్ |
| 20 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 21.50 | నాగిశెట్టి రేవతి, W/o మధు | నాగిశెట్టి రేవతి, W/o మధు | RCC Load bearing Structure | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: జగదీష్ ప్రసాద్ ద: M. ప్రదీప్ కుమార్ |
| 21 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 25.00 | జగదీష్ ప్రసాద్ రామ్ నారాయణ S/o నరసింహా ప్రసాద్ | జగదీష్ ప్రసాద్ రామ్ నారాయణ S/o నరసింహా ప్రసాద్ | -- | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: కిరణ్ కుమార్ ద: N.రేవతి |
| 22 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 20.00 | కిరణ్ కుమార్, S/o లక్ష్మి నారాయణ | కిరణ్ కుమార్, S/o లక్ష్మి నారాయణ | -- | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: A.శశికళ ద: జగదీష్ ప్రసాద్ |
| 23 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 42.00 | అర్వపల్లి శశికళ, W/o జయరాం | అర్వపల్లి శశికళ, W/o జయరాం | RCC Load bearing Structure (G+1) (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: Ch. రాము రావు ద: కిరణ్ కుమార్ |
| 24 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 42.00 | అర్వపల్లి జయరాం, W/o వెంకటాద్రి | అర్వపల్లి జయరాం, W/o వెంకటాద్రి | RCC Load bearing Structure (G+1) (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: Ch. రాము రావు ద: కిరణ్ కుమార్ |
| 25 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 18.00 | చిట్టోజు రాము రావు S/o బ్రహ్మం | చిట్టోజు రాము రావు S/o బ్రహ్మం | Tiled Roof | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: P. రాధాకృష్ణ ద: A.జయరాం |
| 26 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 15.00 | పసుమర్తి రాధ కృష్ణ | పసుమర్తి రాధ కృష్ణ | AC Sheet Roof | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: Ch. సుక్కన్య ద: Ch. రాము రావు |
| 27 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 22.00 | చిట్టోజు సుక్కన్య W/o కృష్ణ | చిట్టోజు సుక్కన్య W/o కృష్ణ | Tiled Roof | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: N.విజయలక్ష్మి ద: P.రాధాకృష్ణ |
| 28 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 12.50 | నూకల విజయలక్ష్మి, S/o పూర్ణచందర్ రావు | నూకల విజయలక్ష్మి, S/o పూర్ణచందర్ రావు | RCC Load bearing Structure (G+2) (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: రైల్వే భూమి ద: స్వంత ఇల్లు |
| 29 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 12.50 | నూకల వెంకట మల్లికార్జున రావు S/o కోటేశ్వర రావు | నూకల వెంకట మల్లికార్జున రావు S/o కోటేశ్వర రావు | RCC Load bearing Structure (G+2) (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: రైల్వే భూమి ద: స్వంత ఇల్లు |
| 30 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 1.00 | నూకల సాంబశివ రావు, S/o కోటేశ్వర రావు | నూకల సాంబశివ రావు, S/o కోటేశ్వర రావు | RCC Load bearing Structure (G+2) (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: రైల్వే భూమి ద: స్వంత ఇల్లు |
| 31 | గ్రామం | గ్రామకంఠం | నివాసం | 1.00 | నూకల వర్ధిని, S/o రాము రావు | నూకల వర్ధిని, S/o రాము రావు | RCC Load bearing Structure (G+2) (Joint) | తూ: రోడ్డు ప: స్వంత ఇల్లు ఉ: రైల్వే భూమి ద: స్వంత ఇల్లు |
| | మొత్తం విస్తీర్ణం | | | 847.50 | | | | |

ఇట్టి ప్రకటన భూ సేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం-2013 (నెం.30/2013) లోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూనష్ట పరిహారం చెల్లించుటకూను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, ఖమ్మం మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం వారు భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం వారి కార్యాలయములో అందుబాటులో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయవేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, ఖమ్మం వారు, రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం వారు సిబ్బందికి ఇట్టి ప్రకటనకు సంబంధించిన సెక్షన్-12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, ఖమ్మం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఈ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు, తనఖ మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏదైన అభ్యంతరములున్నయెడల చట్టంలోని సెక్షన్-(15) ప్రకారం, జిల్లా కలెక్టర్, ఖమ్మం/ రెవిన్యూ డివిజనల్ అధికారి ఖమ్మం గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియచేయవలసి యున్నది.

సం/- భూసేకరణ అధికారం & రెవిన్యూ డివిజనల్ అధికారి ఖమ్మం
సం/- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఖమ్మం
సం/- జిల్లా కలెక్టర్ ఖమ్మం

DIPR No.819/LA/PP-Agency/2024-25



తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూ సేకరణ) శాఖ

ఫారం-VI
కలెక్టర్/జాయింట్ కలెక్టర్/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
(నియమం-19 యొక్క ఉప నియమం (1) ప్రకారం)
మరియు సెక్షన్-11(1) యొక్క చట్టం -30/2013)
ప్రాథమిక ప్రకటన

గెజిట్ నెం. 27/2025 తేది: 19.03.2025
నెం.: ఎఫ్/768/2025 తేది: 18.03.2025
ఈ.నెం.: /200/2025 తేది: 19.03.2025

ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణంలో భాగంగా ప్రెషర్ మరియు మైన్ అప్రోచ్ కెనాల్ నిర్మాణం కొరకు నారాయణపేట జిల్లా, ఊట్కూర్ మండలం, బాపూర్ గ్రామం పరిధిలో మొత్తం ఎ.71.21 గుంటలు భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ నారాయణపేట వారు భావించుచున్నారు.

అందువలన పై తెల్పిన సదరు ప్రాజెక్టు కొరకు నారాయణపేట జిల్లా, ఊట్కూర్ మండలం, బాపూర్ గ్రామం యొక్క మొత్తం ఎ.71.21 గుంటలు విస్తీర్ణం గల భూమి ఈ దిగువ తెల్పిన విధంగా వివరణాత్మక వివరం ప్రకారం స్వాధీనత కొరకు ప్రతిపాదించబడినదని తెలుపడమైనది.

| క్ర. సం. | సర్వే నెం. | భూ స్వభావం | భూమి రకం | భూసేకరణ చేయవలసిన విస్తీర్ణం | ఆసక్తి గల వ్యక్తుల పేర్లు | సరిహద్దులు తూ | ఉ | ప | ద | చెట్లు రకం | సంఖ్య | కట్టడాలు రకం | విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 21/ఆ | పట్టా | మెట్ట | 4.02 | దాసరి కనకరాజ్ తండ్రి: వెంకటయ్య | 25 | 20 | 24 | 157 | వేప ఈత | 2 1 | - | - |
| 2 | 21 | పట్టా | మెట్ట | 4.01 | ఆనంద్ కుమార్ తండ్రి: వెంకటయ్య | 25 | 20 | 24 | 158 | వేప | 1 | - | - |
| 3 | 22 | పట్టా | మెట్ట | 0.37 | ముత్తెప లక్ష్మమ్మ భర్త : పెద్దబుగ్గప్ప | 23 | 157 | గ్రామ హద్దులు | 157 | [illegible] | 1 2 | - | - |
| 4 | 23/ఆ | పట్టా | మెట్ట | 0.13 | ముత్తెప భీమ్‌రెడ్డి తండ్రి: బాల్‌రెడ్డి | 24 | 21 | గ్రామ హద్దులు | 22 | - | - | - | - |
| 5 | 23/ఆ | పట్టా | మెట్ట | 0.27 | సావిత్రమ్మ భర్త: కనకరెడ్డి రాములు | 24 | 21 | గ్రామ హద్దులు | 23 | - | - | - | - |
| 6 | 23ఆ/ఆ | పట్టా | మెట్ట | 0.14 | జయమ్మ భర్త: చిన్న బుగ్గప్ప | 24 | 21 | గ్రామ హద్దులు | 24 | - | - | - | - |
| 7 | 24/ఆ/2 | పట్టా | మెట్ట | 0.27 | నర్సిములు తండ్రి: రామప్ప | 26 | 21 | గ్రామ హద్దులు | 23 | - | - | - | - |
| 8 | 30/3 | ప్రభుత్వ భూమి | మెట్ట | 0.10 | ప్రభుత్వ భూమి ఆక్రమణదారుడు- గిరెమ్మ | 20 | 157 | 21 | 157 | - | - | - | - |
| 9 | 118/ఆ | లావని పట్టా | తరి | 0.09 | నర్సిములు గౌడ్ తండ్రి: సిద్దప్పగౌడ్ | 157 | 118 | 158 | 120 | - | - | - | - |
| 10 | 118/ఆ/1 | లావని పట్టా | తరి | 0.08 | వెన్నమ్మ భర్త: ఈడిగ శంకరప్ప | 157 | 118 | 158 | 120 | - | - | - | - |
| 11 | 119/ఆ | పట్టా | మెట్ట | 0.06 | చిన్న బాలప్ప తండ్రి: లక్ష్మయ్య | 158 | 125 | గ్రామ హద్దులు | 126 | - | - | - | - |
| 12 | 119 | పట్టా | మెట్ట | 3.38 | సావిత్రమ్మ భర్త: కనకరెడ్డి రాములు | 158 | 125 | గ్రామ హద్దులు | 127 | వేప | 3 | - | - |
| 13 | 120 | పట్టా | మెట్ట | 0.14 | వెన్నమ్మ భర్త: ఈడిగ శంకరప్ప | 158 | 125 | గ్రామ హద్దులు | 127 | - | - | - | - |
| 14 | 125/ఆ | పట్టా | మెట్ట | 1.06 | వెంకటమ్మ భర్త: జె.రాజు | 120 | 124 | 119 | 126 | వేప | 1 | - | - |
| 15 | 125/ఆ | పట్టా | మెట్ట | 1.06 | జె.సావిత్రమ్మ భర్త: జె.శ్రీనివాస్ | 120 | 124 | 119 | 126 | వేప | 1 | - | - |
| 16 | 126 | పట్టా | మెట్ట | 1.04 | ఖాజా బేగం భర్త: ఇబ్రహీం | 119 | 126 | గ్రామ హద్దులు | 127 | - | - | - | - |
| 17 | 126/ఆ | పట్టా | మెట్ట | 1.04 | ఎండి.రఫీ తండ్రి : ఇబ్రహీం | 119 | 126 | గ్రామ హద్దులు | 128 | - | - | - | - |
| 18 | 126/ఆ/1 | పట్టా | మెట్ట | 2.11 | గోరీ బేగం భర్త: దాంద్ పాషా | 119 | 126 | గ్రామ హద్దులు | 129 | వేప | 1 | - | - |
| 19 | 126/ఆ1 | పట్టా | మెట్ట | 0.32 | భాస్కర్ తండ్రి : రాములు | 119 | 126 | గ్రామ హద్దులు | 130 | వేప | 2 | - | - |
| 20 | 126/ఆ/2 | పట్టా | మెట్ట | 0.32 | పూజారి మహేశ్వరి భర్త: కుర్వ నర్సింహ నర్సిములు | 119 | 126 | గ్రామ హద్దులు | 131 | వేప | 1 | - | - |
| 21 | 126/ఆ2 | పట్టా | మెట్ట | 0.30 | కనకరెడ్డి అనిత భర్త: భాస్కర్ | 119 | 126 | గ్రామ హద్దులు | 132 | - | - | - | - |
| 22 | 127 | పట్టా | మెట్ట | 1.03 | ఖాజా బేగం భర్త: ఇబ్రహీం | 126 | 130 | గ్రామ హద్దులు | 128 | - | - | - | - |
| 23 | 127/ఆ | పట్టా | మెట్ట | 1.02 | ఎండి. రఫీ తండ్రి: ఇబ్రహీం | 126 | 130 | గ్రామ హద్దులు | 130 | - | - | - | - |
| 24 | 127/ఆ1/2 | పట్టా | మెట్ట | 1.01 | మాదారం శ్రేయాస్ కుమార్ రెడ్డి తండ్రి: లక్ష్మారెడ్డి | 126 | 130 | గ్రామ హద్దులు | 130 | - | - | - | - |
| 25 | 128/ఆ | పట్టా | మెట్ట | 0.39 | పోలీస్ పటేల్ అనంతరెడ్డి తండ్రి : తిమ్మప్ప | 127 | 127 | 157 | 151 | - | - | - | - |
| 26 | 128/ఈ | పట్టా | మెట్ట | 0.33 | పోలీస్ పటేల్ వెంకటరెడ్డి తండ్రి : తిమ్మప్ప | 127 | 127 | 157 | 151 | - | - | - | - |
| 27 | 128/ఆ/ఆ | పట్టా | మెట్ట | 0.23 | పెద్ద నర్సిములు తండ్రి: పెద్ద నర్సప్ప | 127 | 127 | 157 | 151 | వేప | 1 | - | - |
| 28 | 128/ఉ | పట్టా | మెట్ట | 1.00 | పోలీస్ పటేల్ తిరుపతి రెడ్డి తండ్రి: తిమ్మప్ప | 127 | 127 | 157 | 151 | - | - | - | - |
| 29 | 128/ఇ | పట్టా | మెట్ట | 0.39 | పోలీస్ పటేల్ ప్రతాప్ రెడ్డి తండ్రి : తిమ్మప్ప | 127 | 127 | 157 | 151 | - | - | - | - |
| 30 | 129/ఈ | పట్టా | మెట్ట | 0.04 | పోలీస్ పటేల్ వెంకటరెడ్డి తండ్రి : తిమ్మప్ప | 129 | 129 | 129 | 129 | - | - | - | - |
| 31 | 143/ఆ/1 | పట్టా | మెట్ట | 0.03 | మల్‌రెడ్డి తండ్రి: వెంకప్ప | 149 | 142 | 143 | 144 | - | - | - | - |
| 32 | 144 | పట్టా | మెట్ట | 0.10 | దాంద్‌పాషా తండ్రి: అమ్మసాబ్ | 145 | 144 | 144 | గ్రామ హద్దులు | - | - | - | - |
| 33 | 145/ఆ | పట్టా | మెట్ట | 0.25 | ఎండి.ఇస్మాయిల్ తండ్రి: ఎండి.సలీం | 147 | 145 | 145 | 144 | - | - | - | - |
| 34 | 147/ఆ/ఆ/1/1 | పట్టా | మెట్ట | 1.10 | శివరాజు తండ్రి: చంద్రప్ప | 151 | 150 | 151 | 147 | - | - | - | - |
| 35 | 147/ఆ | పట్టా | మెట్ట | 1.03 | శివరాజు తండ్రి: చంద్రప్ప | 151 | 150 | 151 | 147 | - | - | - | - |
| 36 | 147/ఆ/ఆ/2 | పట్టా | మెట్ట | 0.06 | శివరాజు తండ్రి: చంద్రప్ప | 151 | 150 | 151 | 147 | - | - | - | - |
| 37 | 147/ఆ/ఆ | పట్టా | మెట్ట | 1.04 | రమేష్ తండ్రి: చంద్రప్ప | 151 | 150 | 151 | 147 | [illegible] | 1 | - | - |
| 38 | 147/ఆ/ఆ/1/2 | పట్టా | మెట్ట | 0.05 | రమేష్ తండ్రి: చంద్రప్ప | 151 | 150 | 151 | 147 | - | - | - | - |
| 39 | 147/ఆ/1 | పట్టా | మెట్ట | 0.35 | రిజ్వాన బేగం భర్త: జాకీర్‌హుస్సేన్ | 151 | 150 | 151 | 147 | - | - | - | - |
| 40 | 147/ఇ | పట్టా | మెట్ట | 2.27 | యూసఫ్ అలీ భర్త: ఎండి.అమీర్ | 151 | 150 | 151 | 147 | - | - | - | - |
| 41 | 147/ఆ/ఆ | పట్టా | మెట్ట | 0.34 | అబ్దుల్ నసీర్ తండ్రి: ఖాజాసాబ్ | 151 | 150 | 151 | 147 | - | - | - | - |
| 42 | 148/ఆ/ఆ | పట్టా | మెట్ట | 1.16 | హన్మంతు తండ్రి: నర్సప్ప | 150 | 148 | 147 | 145 | - | - | - | - |
| 43 | 148/ఆ | పట్టా | మెట్ట | 0.37 | పి.బాలప్ప తండ్రి: నర్సప్ప | 150 | 148 | 147 | 145 | - | - | - | - |
| 44 | 148/ఇ | పట్టా | మెట్ట | 3.08 | అబ్దుల్ ముజీబ్ తండ్రి: ఎండి.అమీర్ | 150 | 148 | 147 | 145 | - | - | - | - |
| 45 | 150/1/ఆ | పట్టా | మెట్ట | 1.31 | షేక్ రెహమాన్ తండ్రి: గులాంనబీ | 129 | 150 | 151 | 148 | - | - | - | - |
| 46 | 150 ఆ8 | పట్టా | మెట్ట | 0.06 | నజీరా బేగం భర్త: [illegible] | 129 | 150 | 151 | 148 | - | - | - | - |
| 47 | 151/1/ఆ | పట్టా | మెట్ట | 0.10 | షేక్ రెహమాన్ తండ్రి: గులాంనబీ | 128 | 150 | 157 | 146 | - | - | - | - |
| 48 | 151/ఆ3 | పట్టా | మెట్ట | 0.20 | నజీరా బేగం భర్త : [illegible] | 128 | 150 | 157 | 146 | - | - | - | - |
| 49 | 151/3 | పట్టా | మెట్ట | 0.04 | నజీరా బేగం భర్త: [illegible] | 128 | 150 | 157 | 146 | - | - | - | - |
| 50 | 151/4 | పట్టా | మెట్ట | 0.30 | ముకరం జా తండ్రి: [illegible] | 128 | 150 | 157 | 146 | - | - | - | - |
| 51 | 151/1 | పట్టా | మెట్ట | 2.10 | ముస్తఫ్ అలీ తండ్రి: [illegible] | 128 | 150 | 157 | 146 | - | - | - | - |
| 52 | 151/ఆ6 | పట్టా | మెట్ట | 0.20 | ఎండి.ఫెరోజ్ తండ్రి: ఎండి.అన్వర్ | 128 | 150 | 157 | 146 | - | - | - | - |
| 53 | 157/ఇ | లావని పట్టా | మెట్ట | 0.07 | లింగంపల్లి ఎల్లప్ప తండ్రి: ఆశప్ప | 21 | 157 | 157 | 118 | - | - | - | - |
| 54 | 157/2 | లావని పట్టా | మెట్ట | 0.04 | కె రాములు తండ్రి: నాగప్ప | 21 | 157 | 157 | 118 | - | - | - | - |
| 55 | 157/1 | లావని పట్టా | మెట్ట | 0.33 | చంద్ర బాయి తండ్రి: [illegible] | 21 | 157 | 157 | 118 | వేప టేకు | 1 14 | - | - |
| 56 | 157/7 | లావని పట్టా | మెట్ట | 1.33 | బుచ్చప్ప తండ్రి: బాలిరెడ్డి | 21 | 157 | 157 | 118 | టేకు | 30 | - | - |
| 57 | 157/ఆ4 | లావని పట్టా | మెట్ట | 0.07 | పుండరీకానర్సిమ్ములు తండ్రి: [illegible] | 21 | 157 | 157 | 118 | - | - | - | - |
| 58 | 157/ఆఆ | లావని పట్టా | మెట్ట | 1.06 | లక్ష్మమ్మ భర్త: సిద్దప్ప గౌడ్ | 21 | 157 | 157 | 118 | - | - | - | - |
| 59 | 157 ఆఆ | లావని పట్టా | మెట్ట | 2.00 | పి.వెంకమ్మ భర్త: ఆంజనేయులు | 21 | 157 | 157 | 118 | టేకు | 30 | - | - |
| 60 | 157/టా | పట్టా | మెట్ట | 4.26 | బి.రేణుక భర్త: బి.శ్రీనివాస్ | 21 | 157 | 157 | 118 | వేప [illegible] | 1 1 | గది | - |
| 61 | 157/8 | ప్రభుత్వ భూమి | మెట్ట | 0.15 | ప్రభుత్వ భూమి ఆక్రమణదారుడు- గిరెమ్మ | 21 | 157 | 157 | 118 | - | - | - | - |
| 62 | 157/8 | ప్రభుత్వ భూమి | మెట్ట | 0.21 | ప్రభుత్వ భూమి ఆక్రమణదారుడు- [illegible] | 21 | 157 | 157 | 118 | - | - | - | - |
| 63 | 157/15 | లావని పట్టా | మెట్ట | 2.00 | గిరెమ్మ తండ్రి : రాములు | 21 | 157 | 157 | 118 | - | - | - | - |
| 64 | 158 | పట్టా | మెట్ట | 0.12 | బాలప్ప తండ్రి: [illegible] | 157 | 118 | 157 | 119 | - | - | - | - |
| 65 | 27/ఆ | పట్టా | మెట్ట | 0.09 | యం.అనంతప్ప తండ్రి: [illegible] | 32 | 28 | 27 | 26 | - | - | - | - |
| 66 | 27/ఆ2 | పట్టా | మెట్ట | 0.23 | గొలిటి వెంకమ్మ భర్త: వెంకటప్ప | 32 | 28 | 27 | 26 | వేప [illegible] | 2 1 | పైప్ లైన్ | - |
| 67 | 45/ఆ2 | పట్టా | మెట్ట | 0.09 | [illegible] | 46 | 45 | గ్రామ హద్దులు | 44 | - | - | - | - |
| 68 | 45/ఆ2 | పట్టా | మెట్ట | 0.10 | కుర్వ నర్సప్ప తండ్రి: [illegible] | గ్రామ హద్దులు | 45 | 45 | 44 | - | - | - | - |
| 69 | 44/ఆ1 | పట్టా | మెట్ట | 0.27 | కుర్వ బసప్ప తండ్రి: [illegible] | 45 | 44 | 44 | 32 | - | - | - | - |
| 70 | 44/ఆ2 | పట్టా | మెట్ట | 0.06 | కుర్వ నర్సిమ్ములు తండ్రి : గుండప్ప | 45 | 33 | గ్రామ హద్దులు | 33 | - | - | - | - |
| 71 | 33/1/1 | పట్టా | మెట్ట | 0.16 | మల్లప్ప తండ్రి : ఎంకప్ప | 44 | 33 | గ్రామ హద్దులు | 32 | - | - | - | - |
| 72 | 33/2 | పట్టా | మెట్ట | 0.18 | కిష్టమ్మ భర్త: [illegible] | 44 | 32 | గ్రామ హద్దులు | 32 | - | - | - | - |
| 73 | 32/ఆ 2/ఆ | పట్టా | మెట్ట | 0.05 | యం.శ్రీను తండ్రి : హన్మంతు | 33 | 32 | 32 | 27 | - | - | - | - |
| 74 | 32/ఆ 2ఆ | పట్టా | మెట్ట | 0.05 | యం.చంద్రశేఖర్ భర్త: వెంకటప్ప | 33 | 32 | 32 | 27 | - | - | - | - |
| 75 | 32/ఆ2 | పట్టా | మెట్ట | 0.06 | యం.రామలింగప్ప తండ్రి : హన్మంతు | 33 | 32 | 32 | 27 | - | - | - | - |
| 76 | 32/ఆ 2/1/2 | పట్టా | మెట్ట | 0.09 | గొలిటి వెంకమ్మ భర్త: వెంకటప్ప | 33 | 32 | 32 | 27 | - | - | - | - |
| 77 | 32/ఆ 1/ఆ | పట్టా | మెట్ట | 0.05 | యం.వెంకమ్మ భర్త : నారాయణ | 33 | 27 | గ్రామ హద్దులు | 27 | - | - | - | - |
| | మొత్తం | | | ఎ.71.21 గుంటలు | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (కేంద్ర చట్టము నెం.30/2013)లో న్యాయమైన సక్రమ పరిహారం మరియు పారదర్శక హక్కు యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల ప్రకారం వారసుల కొరకు ఈ ప్రకటన రూపొందించబడింది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, నారాయణపేట మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నారాయణపేట భూసేకరణ వారి కార్యాలయములో ఏదైనా పని దినములలో పరిశీలించవచ్చును. [illegible]

[illegible]

సం/-.భూసేకరణ అధికారి & రాజస్వ మండలాధికారి, నారాయణపేట
సం/- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) నారాయణపేట
సం/-. జిల్లా కలెక్టర్ నారాయణపేట

DIPR RO.NO:825/LA/PP/Advt/Pub/2024-25

వార్త

అనేక విత్తనాలను విత్తడం ద్వారా నేల ఏ విధంగా సారవంతమవుతుందో, అలాగే రకరకాల విషయాలను పరిశీలించడం ద్వారా మనసు వికసిస్తుంది.

-జెఫర్‌సన్

# ఏదీ దారి?

విత్తు ముందా? చెట్టు ముందా? అనే సంకట స్థితి ఎదురైతే ఎంతటి మేధావులకైనా ఏది ముందో చెప్పలేక జుట్టు పీక్కునే పరిస్థితి ఎదురౌతుంది. ఇప్పుడదే జరిగింది తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్వర్యంలో చెన్నైలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో. కోవిడ్ సమయంలో వాయిదా పడిన డీలిమిటేషన్ ప్రక్రియ మళ్ళీ తెరపైకి వచ్చేసరికి, దానికి సంబంధించిన అనుకూల అంశాలపై దక్షిణాది రాష్ట్రాల మధ్య తర్జనభర్జన జరుగుతోంది. దక్షిణాదిన దాదాపుగా నాలుగు రాష్ట్రాలు కేరళ, కర్ణాటక ,తమిళనాడు, తెలంగాణలలో బీజేపీయేతర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయి. డీలిమిటేషన్ విషయంలో కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేయనప్పటికీ దక్షిణాది రాష్ట్రాలు ఆందోళనకు గురయ్యాయి. బాగా కంగారు పడుతున్నాయి. ఒకపక్కఅఖండ భారత్ దేశం నిర్మితమవ్వాలని ఎంతోమంది దేశ భక్తులు ఆకాంక్షిస్తున్న సమయంలో ప్రస్తుతం ఉనికిలో ఉన్న భారతదేశంలో ఉత్తరాది, దక్షిణాది భావనలు తలెత్తే పరిస్థితి ఎదురవుతోంది. ఎవరి ఆలోచనలు ఎలాఉన్నా ఏలిన వారి నుంచి స్పష్టత కొరవడడంతో దక్షిణాది భావనలకు బీజం ఏర్పడుతోంది. ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కూడా కాదు. రానురాను ఈ అంశం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి తలనొప్పిగా పరిణమించే అవకాశం ఉంది. సాధారణంగా డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో లోక్‌సభ అసెంబ్లీ స్థానాలు సీట్లు పెరుగుతాయి. ఇలా స్థానాలు పెరగడాన్ని అన్నిరాజకీయ పార్టీలు స్వాగతిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చెన్నై సమావేశంలో విచిత్రంగా కొన్నేళ్ల పాటు డీలిమిటేషన్ ప్రక్రియను పక్కనపెట్టాలనే ధోరణి వ్యక్తమయింది. ఆ మేరకు అఖిల పక్షసమావేశం తీర్మానించింది కూడా. పునర్విభజనలో మేలుపొందాలనుకున్నపార్టీలు, రాజకీయ వేత్తలు ఎందరో ఎదురుచూస్తున్నారు. అయినా కనీసం పాతికేళ్లపాటు పార్లమెంట్‌సీట్లు పెరగకపోయినా పర్వలేదన్న రాజీకొచ్చినట్లు అర్థం చేసుకోవాలి. ఇంత కఠినమైన ప్రతిపాదన వెనుక కారణాలు విశ్లేషిస్తే త్రిభాషా అమలు విధానానికి తమిళనాడు విద్యాభివృద్ధి నిధులకూ కేంద్రం లింక్ పెట్టకపోతే, తాజా సమస్య తలెత్తేదే కాదు. గతంలోనూ నియోజకవర్గాల పునర్విభజన సమస్య తలెత్తినప్పుడు ఆనాటి ప్రధాని వాజపేయి చాకచక్యంగా వ్యవహరించారని, ఇప్పుడు ప్రభుత్వం ఆవిధంగా చేస్తే తమకు అభ్యం తరం లేదన్న ఆలోచనను కూడా సభ ముందు పెట్టారు. తీర్మానంలో మాత్రం డీలిమిటేషన్ వాయిదా వైపే మొగ్గు చూపారు. 1977 జనాభా లెక్కల ప్రకారం జరిగిన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజ నలో మరో 25ఏళ్ల పాటు కొనసాగించాలని జేఏసీ కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. ఎటువంటి డీలిమిటేషన్ అయినా అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో చేయాలనికోరారు. ప్రస్తుత ఆలోచనలతో దక్షిణాదిలో కనీసం 100 సీట్లు కోల్పోతాయని గతంలో ప్రధానిచెప్పిన విషయాన్ని గుర్తు కు తెచ్చారు. అదే జరిగితే రాజకీయ పరంగా ప్రాంతీయ పార్టీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతాయి. పునర్విభజనపై తమకున్న సందేహాలను కేంద్రంతీర్చిన తర్వాతనే ముం దడుగు వేయాలని జేఏసీ కోరింది. దక్షిణాది రాష్ట్రాలు జనాభానియంత్రణ పాటిం చకపోతే రాష్ట్రాలలో జనాభా విస్ఫోటనం జరిగి ఉండేది. అభివృద్ధి బాటలు తప్పేది. అలా జరగకుండా చూసినందుకేనా దక్షిణాది రాష్ట్రాలపై పునర్విభజన కత్తిని వెళ్లాడదీస్తున్నారని ఒడిశా మాజీ సిఎం నవీన్ పట్నాయక్ వంటి వారు సైతం సెంటర్‌పై ఆగ్రహం వెలిబుచ్చారు. త్రిభాషా సూత్రం పేరిట బలవం తంగా హిందీ భాషను రుద్దబోతున్నారనేఅభిప్రాయంతో స్టాలిన్ వెంటనే స్పందించారు. ఒకదానికొకటి తోడుగా డీలిమిటేషన్ సమస్యవెలుగులోకి వచ్చింది. దాంతో దక్షిణాదిన అధికారంలోఉన్న 4ప్రధాన రాష్ట్రాలు తీవ్రంగా స్పందించాయి. పార్లమెంట్ సీట్లలో తగ్గినా, అసెంబ్లీ సీట్ల పెరుగుదలపై ప్రభావం కలగని రీతిలో రాష్ట్రాలలో పునర్విభజన జరగాల్సిందేనన్న ఆలోచన కూడా బయటపడింది. ఈ సమస్యల పరిష్కారానికి దేనికీ పొంతన కుదరడం లేదు. చెప్పాలంటే ఒకప్పుడు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, ఇటీవల కాలంలో ఆయారాష్ట్రాలలో అధికారం చెలాయిస్తున్న ప్రాంతీయ పార్టీలు, ఆయా ప్రాంతీయవాసుల అభిమతాలు, ఆకాంక్షలతో ముందుకు పోదలుచు కున్నాయి. కాగా త్రిభాషా సూత్రం పేరిట బలవంతంగా హిందీ భాషను రుద్దబోతున్నారని అనుకున్నస్టాలిన్ వెంటనేస్పందించారు. ఒకదానికొకటి తోడుగా డీలిమిటేషన్ సమస్య వెలుగులోకి వచ్చింది. తాజాపరిస్థితుల్లో దక్షిణాదిన అధికారంలోఉన్న 4ప్రధాన రాష్ట్రాలు తీవ్రంగా స్పందించాయి. ఆయా ప్రాంతాలకు చెందిన ముగ్గురు ముఖ్యమంత్రులు, 14పార్టీల నేతలుసమావేశానికి హాజరై రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం కలిగించకుండానియో జకవర్గాల పునర్విభజన అందరి సమ్మతితో చేపట్టాలని కోరారు. ఒకవేళ పార్లమెంట్ సీట్లలో తగ్గినా, అసెంబ్లీ సీట్ల పెరుగుదలపై ప్రభావం కలగనిరీతిలో పునర్విభజన జరగాల్సిందేనన్న ఆలోచన ప్రాంతీయ పార్టీలది. ఈ సమస్యల పరిష్కారానికి దేనికీ పొంతన కుదరడంలేదు. ఒకదానికొకటి ముడిపడని అంశాలైనా ప్రాంతీయ పార్టీల కలవరపడుతున్నాయి. కుటుంబ సంక్షేమ పథకాలను నిజాయితీగాపాటించడం తమ తప్పిదమా అనే ఆలోచన కూడా చేస్తున్నారు. పునర్విభజన తప్పనిసరి అయితే దక్షిణాదికి ముప్పైమూడు శాతం పార్లమెంటు స్థానాలివ్వడం న్యాయమనే వాదనలు ఉన్నాయి. ఈ వాదనలన్నింటికి ప్రధాన కారణాలను, పరిష్కారాలను విశ్లేషించి దక్షిణాది, ఉత్తరాది అనే భావన కలగని రీతిలో సమస్యను సానుకూలంగా పరిష్కరించాలి.

# సేంద్రియ సేద్యం భవిష్యత్తు భద్రం

**సేంద్రీయ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా అధిక డిమాండ్ ఉంది. రైతులకు అంతర్జాతీయంగా మంచి ధర లభించే అవకాశం కూడా వుంది. ప్రజల్లో నానాటికీ సేంద్రీయ ఆహారంపై అవగాహన పెరుగుతోంది. ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడమే దీనికి కారణం. సేంద్రీయ విధానాల్లో కార్బన్ ఉద్గారాలు తక్కువగా ఉంటాయి. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గుతుంది. అలాగే రసాయన ఎరువుల, పురుగుమందుల వాడకం తగ్గడం వలన పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహారం ఉత్పత్తి చేయాలంటే రసాయన వ్యవసాయం వల్లే సాధ్యమవుతుందని చాలా మంది భావిస్తారు. కాని అది భవిషత్తు తరాల ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే విషయాన్నీ గుర్తించరు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా మొదట్లో కొంత దిగుబడి తగ్గినా రానురాను దిగుబడి, నాణ్యత పెరుగుతోంది. దీర్ఘకాలంలో జనాభాకు సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి అవుతుంది.**


**జి. అజయ్ కుమార్**

ఆరోగ్యకరమైన జీవన శైలికి సేంద్రీయ ఆహారమే జీవనాడి. భారత దేశంలో 4000 సంవత్సరాల క్రితమే సేంద్రీయ సాగుకు సంబంధిన ఆధారాలు లభించాయి. బ్రిటిష్ వారి కాలంలో వ్యవసాయ స్వరూపం పూర్తిగా మారి కృత్రిమ ఎరువుల, యంత్రాల వాడకం మొదలైనది. భారతదేశంలో హరిత విప్లవం తరువాత వీటి వాడకం బాగా పెరిగింది. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల స్థానంలో సేంద్రీయ సాగు వైపు మొగ్గు చూపుతున్నాయి. సంప్రదాయ సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం ఎక్కువగా వుంటుంది. అదే కాకుండా వ్యవసాయ అవసరాల కోసం ఎక్కువగా బాహ్య వనరులపై ఆధారపడడం, పనిముట్లు, యంత్రాల వినియోగం వల్ల వ్యయం అధికం కావడం వంటివి జరుగుతాయి. ఇంకా పర్యావరణం, జీవ వైవిధ్యం, నేలపై అత్యంత ప్రతికూల ప్రభావం చూపుతుంది. ది వరల్డ్ ఆఫ్ ఆర్గానిక్ అగ్రికల్చర్ 2025వార్షిక నివేదిక ప్రకారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 9.9కోట్లహెక్టార్ల విస్తీర్ణంలో సేంద్రీయ సాగు జరుగుతోంది. 43 లక్షలమంది సేంద్రీయ రైతులు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వున్నారు. అందులో అత్యధికంగా 24లక్షల మంది భారతదేశంలోనే వున్నారు. తరువాతి స్థానాల్లో ఉగాండా (5లక్షలు), ఇథియోపియా (2లక్షలు) వున్నాయి. విస్తీర్ణం పరంగా 5.3 కోట్ల హెక్టార్లతో ఆస్ట్రేలియా మొదటి స్థానంలో, 4.5లక్షల హెక్టార్లతో ఇండియా రెండో స్థానంలో వుంది. సేంద్రీయ ఉత్పత్తుల వినియోగంలో అమెరికా, యురోపియన్, కెనడా, బ్రిటన్, స్విట్జర్లాండ్, టర్కీ వంటివి ముందు వరుసలో వున్నాయి. భారతదేశంలో ప్రస్తుతం సేంద్రీయ పద్ధతులను అవలభించే సర్టిఫికేషన్ కలిగిన భూమి వైశాల్యం 10.17 మెగా హెక్టార్లుగా వుంది. వీటి నుండి 2.9 మిలియన్ మెట్రిక్ టన్నుల సర్టిఫైడ్ సేంద్రీయ ఆహార పదార్థాలను ఉత్పత్తి చేస్తున్నారు. వీటిలో ఎక్కువగా ఆహార ధాన్యాలు, చెరుకు, నూనెగింజలు, పత్తి, సుగంధ ద్రవ్యాలు, ఔషధ మొక్కలు, కాఫీ, టీ, పండ్లు, డ్రై ఫ్రూట్స్ వంటివి వున్నాయి. భారత దేశంలో సేంద్రీయ ఉత్పత్తులలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక ఒడిస్సా వంటి రాష్ట్రాలు మొదటివరసలో వున్నాయి. సేంద్రీయ సాగులో ఈశాన్య రాష్ట్రాలు ముందుంటాయి. 2016లో సిక్కిం ప్రపంచంలోనే తొలి సేంద్రీయ రాష్ట్రంగా నిలిచింది. వారి తెగలలో పూర్వ కాలం నుంచే సేంద్రీయ సాగుపై మక్కువ ఎక్కువగా ఉంటుంది. సమస్త జీవకోటి మనుగడకి భూమే ఆధారం. అలాంటి భూమిని, పంటలలో అధిక దిగుబడుల కోసం రసాయన ఎరువులు, పురుగుమందులు వాడి విషతుల్యం చేస్తున్నారు. దాని వలనభూసారం తగ్గి, భూమి కలుషితమై, నీటి కాలుష్యం, పర్యావరణ కాలుష్యం జరిగి, ఆరోగ్య సమస్యలు పెరిగాయి. వీటికి ప్రత్యామ్నాయంగా సేంద్రీయ వ్యవసాయం (ఆర్గానిక్ ఫార్మింగ్) అనేది ఎంతో ఉపయోగకరంగా మారింది. సేంద్రీయ వ్యవసాయం అనేది రసాయనిక ఎరువులు, పురుగు మందులు, ఇతర కృత్రిమ ఉత్పత్తులను ఉపయోగించకుండా, సహజసిద్ధమైన విధానాల్లో పంటలను పెంచే వ్యవసాయ పద్ధతి. ఇదిసహజ ఎరువులు, జీవన ఎరువులు ప్రకృతికి అనుకూలమైన పద్ధతులు ఉపయోగించడం, దీని ద్వారా మట్టిసారాన్ని పెంచి, పర్యావరణాన్ని రక్షి స్తూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడానికి దోహదపడుతుంది. ఈ విధానం ప్రకృతి సమతుల్యతను కాపాడటం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, దీర్ఘకాలికంగా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం వంటి ప్రయోజనాలను కలిగి ఉంటుంది. సేంద్రీ య వ్యవసాయంలో జీవ సమతుల్యం, అధిక దిగుబడుల కోసం సహజ పద్ధతులతో పాటు పోషకాలను కూడా వినియోగిస్తారు. దీనిని ఇంటిగ్రేటెడ్ ఆర్గానిక్




ఫార్మింగ్ అంటారు. అలాకాకుండా పూర్తిగా సహజ పద్ధతులతోనే వ్యవసాయం చేస్తే దానిని ప్యూర్ ఆర్గానిక్ ఫార్మింగ్ అం టారు. రైతులు వారి ప్రాంతాలను, పంటలను బట్టి నచ్చిన విధానాన్ని అనుసరిస్తారు. రసాయన ఎరువుల స్థానంలో సహజఎరువుల వినియోగం, పోస్ట్, వర్మీ కంపోస్ట్, పచ్చి రొట్టె ఎరువులు, గోఆధారిత ఎరువులు మొదలైనవి వాడి మట్టిని సారవంతంగా మార్చడం. వెల్లుల్లి, మిరప, అరిటాకు, నిమ్మ, పచ్చి మిర్చి, వేపాకు, కషాయాలు వంటి స్వాభావిక పద్ధతులు పురుగుల నివారణకు సహాయపడతాయి. రైజోబియం, అజోటోబాక్టర్, పాస్ఫో బాక్టర్, పొటాష్ మొబైలే ఇజింగ్ బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు భూమికి నత్రజని, భాస్వరం, పొటాషియం అందించడంతో పాటు భూసారాన్ని పెంచుతాయి. వీటితో పాటు ఇంకా చాలా జీవన ఎరువులు సేంద్రీయ వ్యవసాయంలో సహాయపడతాయి. ఒకే భూమిలో వివిధరకాల పంటలు సాగుచేసి భూసారాన్ని కోల్పోకుండా కాపాడడం, దీర్ఘకాలం పాటు ఒకే రకమైన పంటను సాగు చేయడంవలన భూమిలో సారం క్షీణించి దిగుబడులు తగ్గడం, వ్యాధులు ప్రబలడం వంటివి జరుగుతాయి. సేంద్రీయ వ్యవసాయ విధానాల్లో తక్కువనీటి వినియోగం ద్వారా నీటివనరుల సంరక్షణ. రసాయన ఎరువుల వినియోగం లేకపోవడం వల్ల భూమి సహజ జీవచర్య కొనసాగుతుంది. మట్టిలో సారం క్షీణించకుండా తేమను నిల్వ ఉంచుకుని, భూసారం పెరుగుతుంది. సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ డిమాండ్ ఎక్కువగా ఉండడం వల్ల అధిక ధరలు లభిస్తాయి. వ్యయం తక్కువగా ఉండడం వల్ల రైతులకు పెట్టుబడి తక్కువగా ఉంటుంది. రసాయనాల ప్రభావం లేకుండా స్వచ్ఛమైన, పోషకభరితమైన ఆహారం అందుబాటులోకి వస్తుంది. దీనివలన క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత, కిడ్నీవ్యాధుల వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ప్రజలలో చాలావరకు ఆరోగ్య సమస్యలు కనుమరుగవుతాయి. నీటి కాలుష్యం, గాలి కాలుష్యం, భూసార నాశనం తగ్గిపోతాయి. కార్బన్‌ఉద్గారాలు తగ్గడం వల్ల వాతావరణ మార్పులను ఎదుర్కోవచ్చు. సేంద్రీయ ఉత్పత్తులకోసం ప్రత్యేక మార్కెట్లను అభివృద్ధి చేసి ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాలి. అలాగే నేరుగా వినియోగదారులకు విక్రయించే విధానాలను కూడా అభివృద్ధి చేయాలి. అలా రైతే నేరుగా లబ్ధి పొందుతాడు. సేంద్రీయ వ్యవసాయం గురించి రైతులకు క్షేత్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యమాలు నిర్వహించాలి. రైతులకు మద్దతుగా నిధులను, రుణాలను అందించాలి. నకిలీ ఉత్పత్తులను అరికట్టేందుకు ప్రత్యేక ప్రమాణాలను (సర్టిఫికేషన్) ఏర్పాటు చేయాలి. తద్వార నిజమైన సేంద్రీయ ఉత్పత్తులు ప్రజలకు చేరువ కావడం జరుగుతుంది, అలాగే నిజమైన సేంద్రీయ రైతుకు లబ్ధి చేకూరుతుంది. సేంద్రీయ వ్యవసాయంలో పరిశోధనలకు అలాగే సేంద్రీయ రైతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం 2005 నేషనల్ పాలసీ ఆన్ ఆర్గానిక్ ఫార్మింగ్ నీ, ఈశాన్య రాష్ట్రాలలో సేంద్రియ సాగుకు సంబంధించి సర్టిఫికేషన్, మార్కెటింగ్ కొరకు మిషన్ ఆన్ ఆర్గానిక్ వేల్యూ చైన్ డెవలప్మెంట్ ఫర్ నార్త్ ఈస్ట్ రీజియన్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. వీటితో పాటు పరంపరగత్ కృషి యోజన, ఆత్మ నిర్భర్ భారత్, వన్ డిస్ట్రిక్ వన్‌ప్రొడక్ట్ వంటివి ఏర్పాటు చేసి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. సేంద్రీయ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా అధిక డిమాండ్ ఉంది. రైతులకు అంతర్జాతీయంగా మంచి ధర లభించే అవకాశం కూడా వుంది. ప్రజల్లో నానాటికీ సేంద్రీయ ఆహారంపై అవగాహన పెరుగుతోంది. ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడమే దీనికి కారణం. సేంద్రీయ విధానాల్లో కార్బన్ ఉద్గారాలు తక్కువగా ఉంటాయి. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గుతుంది. అలాగే రసాయన ఎరువుల, పురుగుమందుల వాడకం తగ్గడం వలన పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహారం ఉత్పత్తి చేయాలంటే రసాయన వ్యవసాయం వల్లే సాధ్యమవుతుందని చాలా మంది భావిస్తారు. కాని అది భవిషత్తుతరాల ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే విషయాన్నీ గుర్తించరు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా మొదట్లో కొంత దిగుబడి తగ్గినా రాను రాను దిగుబడి, నాణ్యత పెరుగుతోంది. దీర్ఘకాలంలో జనాభాకు సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి అవుతుంది. భూమిని సంరక్షించేందుకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించేందుకు సేంద్రీయ సేద్యం అనివార్యంగా మారింది. రైతులు ఈ మార్గాన్ని స్వీకరించి, భూసారాన్ని పునరుద్ధరించి, ప్రకృతిని కాపాడే విధంగా వ్యవసాయం చేయడం ఎంతో అవసరం. ●

ఆకలి రుచి ఎరుగనట్లే, మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కన్పించవు.



ఆస్కార్‌వైల్డ్

మితభాష, మితభుక్తి, మిత నిద్ర ఇహపరాలను సుఖమయం చేస్తాయి.



ప్లినీ

# ప్రజావాక్కు



## అధిక యాంటీ బయోటిక్స్ ప్రమాదం

వ్యాధుల పరిరక్షణలో కీలకపాత్ర పోషించేయాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకం పై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చెసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహన లోపం కారణంగా ఏడాదికి ఏడాది వీటివిచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. గత దశాబ్దకాలంలో 30శాతం వినియోగం పెరిగినట్టు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటీ మైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి ఏటా కోటిమందిమరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి. యాంటి బయాటిక్స్‌ను ఎక్కువగా వాడటంవల్ల బ్యాక్టీరియాలు జన్యుపరిణామం చెంది, మందులను తట్టుకునే శక్తిని పొందుతాయి. దీంతో శక్తివంతమైన యాంటిబయాటిక్స్ వాడాల్సి వస్తుంది. చివరకు వాటిలో కొన్ని ఏ మందులకు లొంగకుండామనుషుల్నిచంపే శక్తినికూడా పొందుతాయి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## టోల్ ఫీజుకు ఇన్సూరెన్స్ ఇవ్వాలి

మనం నిత్యం హైవేలపై ప్రయాణిస్తూ ఉంటాము. రోడ్డు మీదవాహనాలు తిరుగుతే దానికి అనుకూలంగా టోల్ ఫీజు కడుతున్నాం. ఇది ఎంతకాలం అనికట్టాలి. దానికి పరిమితి లేదా? ఎన్ని ఏళ్ల రోడ్ల నిర్మాణ వ్యయం వసూలు చేస్తారు. అసలు అన్ని ఏళ్ల నిర్వహణ కోసం పేద మధ్య తరగతి ప్రజలను బాదడం అవసరమా. పోనీ ఆ టోల్ కట్టిన వారికి ఏదన్నా ఆ రోడ్డు పై ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ ఇస్తున్నారా? అలా కాకుండా అనవసరంగా భారీ టోల్ టాక్సులు వసూలు చేయడం వల్ల ప్రజలకు ఏం లాభం.? ఈ విషయంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తక్షణం స్పందించాలి.

-ఎస్. శేషగిరి, సికింద్రాబాదు

## కార్యాచరణకు నోచుకోని ప్రతిపాదనలు

దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం పరిస్థితి మరింత దారుణంగామారుతోంది. దానితో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పొలాల్నిశుభ్రం చెయ్యడానికి వారి ముందున్న సులభమైన, చౌకైనమార్గంగడ్డిని తగలబెట్టడమే. గడ్డిని తగలబెట్టకుండా ఆపేందుకు రైతులకు ఆర్థిక పరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని, యంత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాలు రకరకాలప్రతిపాదనలు తెరపైకి తెచ్చాయి.

-సి.సాయిరుత్విక్, నల్గొండ

## పన్నుల భారం తగ్గించాలి

రాష్ట్ర పురోభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం పలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం ఆహ్వానించదగిన పరిణామం. అయితే ఇదే సందర్భంలో మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం మోపడం సరికాదు. గత ప్రభుత్వ తప్పిదాలతో విద్యుత్ చార్జీలు గణనీయంగా పెరిగాయి. ఇప్పుడు సర్దుబాటు పేరుతో మరింత పెంచడం దారుణం. అలాగే తాజాగా పిపిపి మోడల్‌లో రహదారులను అభివృద్ధి పరుస్తామంటున్నారు. ఇందువలన కూడా ప్రజలపై పెనుభారం పడుతుంది. రాజధాని రవాణా అవసరాల కోసం రహదారి ప్రతిపాదన కూడా ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు తీసుకు వస్తున్నారు. నిజానికి ఈ ప్రతిపాదనలో ఏ మాత్రం హేతుబద్ధత లేదు. ఆయా గ్రామాలను ఇప్పటికే నిర్మితమై ఉన్న జాతీయ రహదారులు, ప్రతిపాదిత బాహ్య వలయ రహదారికి అనుసంధానించి, అందుకు కావలసిన రహదారులు, వంతెనలు నిర్మిస్తే సరిపోతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## బాధ్యతను విస్మరిస్తున్నారు

ప్రతిపక్ష నాయకుడు తప్పనిసరిగా చట్టసభల సమావేశాలకు హాజరై చర్చల్లోపాల్గొనాలి. ప్రభుత్వవైఫల్యాలను నిలదీయాలి. ప్రజాసమస్యలను సభ దృష్టికి తీసుకురావాలి. సభలో ఎలా నడుచుకోవాలో తమ పార్టీ సభ్యులకే దిశానిర్దేశం చేయాలి. సభ వెలుపల కూడా ప్రజలతో మమేకం అవుతూ వారి సాధకబాధలు తెలుసుకోవాలి. వారికే కష్టం వచ్చినా ఆదుకునేలా ఉండాలి. అంతేకాని అధికారం పోగానే డీలా పడిపోయి శాసనసభ మొహం చూడకుండా ప్రజలను పట్టించుకోకుండా ఒక్క మాట మాట్లాడకుండా మౌనంగాఉండకూడదు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారెవ్వరు ఇలా లేరు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఉక్కుపాదం మోపాలి

యువత గంజాయికి బానిసలవుతున్నారు. దానిలో మునుగుతూ క్షణికావేశంతో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు సైతం మత్తుకు బానిసలవుతున్నారు. గంజాయి చ్లాక్లెట్స్ కూడా విక్రయిస్తున్నారు. గంజాయి కొనుగోలు అనుమానం రాకుండా బస్సులు, లారీలు, వ్యాన్ ట్యాంకర్‌లలో రవాణా చేస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలపై పోలీసులు ఇంకా ఎక్కువ నిఘా పెట్టి వీటి అణచివేతకి ఉక్కుపాదం మోపాలి.

-కె.ఆంజనేయులు, హైదరాబాద్

# కొన్ని రాష్ట్రాలకు కొరుకుడు పడని పునర్విభజన

**జోస్యుల వేణుగోపాల్**

ఒక దేశానికి సంబంధించిన పాలనా పరమైన, అంతర్గతమైన నిర్ణయ్యాలెనప్పటికీ, అది ప్రపంచంలోని కొన్ని దేశాలపైనా, స్వదేశంపైన, స్వదేశంలోని రాష్ట్రాలపైనా పడే ప్రభావాన్ని పాలకులు గుర్తించాలి. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో పునర్విభజన జరిగిన సమయంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న కొన్ని సంస్థానాలు విలీనం కావడం, అన్నీ ఒకే గొడుగు కిందకు రావడం జరిగినా కాశ్మీర్ ప్రస్తావనకు వచ్చినపుడు మాత్రం ఏవో రాజకీయాలు చోటు చేసుకున్నాయనే విమర్శలు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎదురొన్నారు. ఇక అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన క్రితం సారికానీ ఈసారి కానీ వలసదారులంటూ తమ దేశంలో ఉన్నవారు అక్రమంగా ఉద్యోగం పేరుతో నివసిస్తున్నారంటూ కఠినమైన నిర్ణయాలు తీసుకుని లక్షలాది మంది అక్కడ నివసిస్తున్న వారిని దేశం నుండి వారి స్వదేశాలకు గెంటేశారు. ఇకరిటన్ సుంకాలంటూ, ప్రత్యేక సుంకాలంటూ, ఆంక్షలంటూ తమకు అనుకూలంగా లేని దేశాలపై ఏదోవివక్ష కారణంగా నిలకడ లేని విదేశాంగ విధానంతో అగ్రరాజ్యం అలుసైపోతున్నది. చాలా దేశాలు కూడా మతపరమైన విధానాలను తలకెత్తుకుని తమ దేశంలోని పాలనను పట్టించుకోరు. ఇక మన దేశంలో ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాలు 543 పెరిగిన జనాభా ప్రతిపదికన డీలిమిటేషన్ జరుగుతుందనుకుంటున్న సమయంలో ఈ పునర్విభజన పేరు వింటే జనాభా ప్రాతిపదికలో తక్కువగా ఉన్నరాష్ట్రాలు భయపడుతున్నాయి. రాష్ట్రాల్లో కొలువుంటున్న పార్టీలు తమ అధికార ప్రాభవం కోసం అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగాలని కోరుకుంటున్నాయి. ఒక రకంగా జిల్లాలను విభజిస్తూ పెంచుతున్న కారణం కూడా అదేకావచ్చు. కానీ జనన మరణ లెక్కలు చాలాచోట్ల పారదర్శకంగాలేవని ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా లేని ఓటర్ కార్డులనే తొలగిస్తున్నారని కొన్ని పార్టీలు మొత్తుకుంటాయి. ఓటర్ లిస్ట్‌లో చేరని పేర్లు, చేరిన పంథాలో చాలాచోట్ల డెబ్భైశాతమే పోలవుతున్న ఓట్లు, వేసిన ఒట్లన్నీ అవకతవకలు జరిగి ఇ.వి.ఎంలు మింగేశాయనే వివాదాలు, సుమారు 98 కోట్లగా ఉన్న ఓటర్లలో 70కోట్లలోపే ఓటేస్తున్న పరిస్థితిని చక్కదిద్దకుండా గెలుపుకు అనేక మార్గాలు వెతుకుతున్న పార్టీలు, సహేతుకమైన సమాధానాలు చెప్పలేని ఎన్నికల కమీషన్లు, ఇన్ని విఫల వ్యవస్థల మధ్య పునర్విభజన వల్ల జరిగేది మేలో కీడో తెలియదు. మొత్తం 543 పార్లమెంట్ స్థానాలను అలాగే వుంచి జనాభా లెక్కప్రకారం చేస్తే కొన్ని రాష్ట్రాల్లో ఉన్న సీట్లు కోల్పోయి మరికొన్ని రాష్ట్రాలో పెరుగుతాయి. అలా కాకుండా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న అసెంబ్లీలను జనాభా లెక్కన పెంచితే కొన్ని రాష్ట్రాల్లో ఉన్న సీట్లుకోల్పోక రాష్ట్రాలో నియోజక వర్గాల మార్పులతోపాటు కొన్ని రాష్ట్రాలో బాగా ఎక్కువ సీట్లు పెరుగుతాయి. ఇది కేంద్రంలో ఉన్న పాలక పార్టీ రాజకీయ ఎజెండాగా కొంత మంది ప్రతిపక్షాల నాయకులకు అనుమానం. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దీనిపై కొంత వివరణ ఇచ్చినా ఏ పద్ధతి ప్రకారం ఈ ప్రకియ జరుగుతుందో ఖచ్చితమైన వివరణ లేదు. దీని ప్రభావమే రాష్ట్రాల శాసన మండలిపైన, రాజ్య సభపైన కూడా ఉంటుంది. ఒకప్పుడు భాషా ప్రాతిపదికన ఏర్పడ్డ రాష్ట్రాలు అధికారాలు మారడం, ప్రాంతీయ పార్టీలు కేంద్రంలోను, జాతీయ పార్టీలు రాష్ట్రాల్లోను భాగస్వామ్యంగా కొనసాగడం మొదలయ్యాక హద్దులు చెరిగి కేంద్రం మిధ్యఅన్న వారంతా సయోధ్య, సహకారం మా మధ్య అని అధికారం అనుభవిస్తూ వారి ఉనికికి ప్రమాదం వచ్చిన ప్పుడు మాత్రం అన్ని రాష్ట్రాలు, ఈ సమస్యలకు సంబంధం లేని ప్రజలు ఉద్యమించాలని కోరుకుంటారు. 1971 జనాభా లెక్కల ప్రకారం 2026 వరకు రాజ్యాంగ సవరణ లిమిట్ ఉన్నా తర్వాత జరిగిన జనాభా జనన మరణ లెక్కలు యాక్యురస్‌గా వస్తే ఇది సాధ్యపడుతుంది. డీలిమిటేషన్ తర్వాత అది కోల్పోతే ఉత్తరాది రాష్ట్రాల గుత్తాధిపత్యంతో నష్టపోయే ప్రమాదం కూడా ఉంది. దేశమంతా ఒకే విధానం కొనసాగాలనేది కొన్ని పార్టీల వాదన. ఏదిఏమైనా చాలా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న సందర్భంలో ఈ విషయంపై చట్టసభల్లో కూలంకషమైన చర్చ జరిగి ఒక ఏకాభిప్రాయానికి వచ్చాక నిర్ణయాలు తీసుకుంటే మంచిదనేది జనాభిప్రాయం. ●

# న్యాయస్థానాల తీర్పులో జాప్యమెందుకు?

**పూసాల సత్యనారాయణ**

నేను ఎక్కవలసిన రైలు ఒక జీవిత కాలము లేటుఅన్న చందంగా ఉంది నేడు కోర్టులు ఇస్తున్న తీర్పులు. ఇక్కడ మాత్రం ఆలస్యం అమృతం కాదు విషమే. అసలే మనిషి జీవితం చిన్నది. కోర్టుల చుట్టూ దశాబ్దాలుగా తిరిగితే ఆస్తులు అంతస్తులు కరిగిపోయి శక్తులుడిగిపోయి మనిషి బతికి బట్టకట్టేనా? డబ్బుకు గడ్డి తిని మానవత్వం మరచి నిర్దాక్షిణ్యంగా హత్యలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో దృశ్యాలు చూస్తూనే ఉన్నాం. అంటరానితనం, మూఢనమ్మకాలను రూపుమాపుటకు సంఘసంస్కర్తలే గాక కలం పట్టి గళం ఎత్తి పేరు మోసిన కవుల ప్రయత్నాలు కూడా సఫలీకృతము గాకపోవడం శోచనీయం. ప్రేమపెళ్లిళ్లు కులమతాల చిచ్చులో రగిలి పేగుబంధం తెంపుతున్నారు. అగ్రవర్ణాలలో మార్పు ఇంకెప్పుడు వచ్చేది?. నేటి బాలురు రేపటి పౌరులు అంటే వీరేనేమో? తల్లిదండ్రులు అక్షరాస్యత వున్నవారైనా పిల్లలను మనిషిగా ఎందుకు తీర్చి దిద్దలేకపోతున్నారు. మార్పు ఇంటి నుండే మొదలుకావాలి. ఇటీవల కోర్టు ఇచ్చిన తీర్పు సోషల్ మీడియాలో కోడై కూసింది. 'మిర్యాల గూడకు చెందిన మారుతీ రావు కుమార్తె అమృత వర్షిణి, ప్రణయ్‌తో 2018 జనవరి 31 న హైదరాబాద్ ఆర్య సమాజ్‌లో పెళ్ళి చేసుకున్నారు. అమృత ప్రణయ్‌ని పెళ్లిచేసుకోవడం అమృత తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోయారు. వారి పెళ్లివీడియోలు ప్రసార మాధ్యమాలలో చక్కర్లు కొట్టడంతో అవమానంగా భావించి కులోన్మాదం ప్రతీ కారం రగిలిపోయి ప్రణయ్‌ను హత్య చేయుటకు పథకం వేసి చంపించాడు. ఈ సంఘటన 2018 సెప్టెంబర్ 14రోజున చోటు చేసుకొంది. అప్పట్లో ఇది దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కులాలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు ఈ హత్యను తీవ్రంగా ఖండించి ర్యాలీలు, ఆందోళనలునిర్వహించారు. అప్పటి నల్గొండ ఎస్పీ ప్రణయ్ హత్య కేసును సవాల్‌గా తీసుకొని పకడ్బందీగా దర్యాప్తు చేయించి సాక్ష్యాధారాలతో సరైన సమయంలో కోర్టుకు సమర్పించారు. ఆరు సంవత్సరాల తర్వాత తేది 1. 03. 2025 రోజున నల్గొండ రెండవ అదనపు జిల్లా కోర్టు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం సంచలన తీర్పుఇచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మారుతీ రావు 2020లో ఆత్మహత్య చేసుకోగా రెండో నిందితుడు సుభాష్ శర్మకు ఉరిశిక్ష మిగతా ఆరుగురికి యావజ్జీవ కారాగారా శిక్షవిధిస్తూ జడ్జి రోజారమణి గారుతీర్పునిచ్చారు. ఇట్టి తీర్పుపై ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. తన భర్తను చంపిన వారికి ఇన్నాళ్లకు తగిన శిక్ష పడి న్యాయం జరిగినదని అమృత్ వర్షిణి సంతోషంవ్యక్తం



చేశారు. శక్తివంచన లేకుండా కృషి చేసిన అప్పటి ఎస్పీ, పోలీసు యంత్రాంగానికి ఆదర్శనీయంగా నిలిచాడు. ఈ తీర్పు కులోన్మాద హత్యలు చేసిన నేరస్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది అనడంలో సందేహం లేదు. ఈ కేసును ముందే విచారించి శిక్షలు విధించిఉంటే కులోన్మాద హత్యలు జరిగి ఉండేవికాదని బాధిత కుటుంబాలు వాపోయారు. కాలయాపన చేయకుండా త్వరగా తీర్పులు ఇచ్చుటకు 'ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో' విచారణ చేయించి వెంటనే శిక్షలు పడేలా ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి చర్యలు తీసుకోవాలి అని మహిళాలోకం గగ్గోలు పెడుతుంది. అనవసరమైన తీర్పు వాయిదాలు అరికట్టవలసిన బాధ్యత జడ్జ్‌లు న్యాయవాదులే అని సుప్రీం కోర్టు ఇంతకుముందే ఘాటుగా మందలించినా వారిలో మార్పు రాకపోవడం న్యాయమేనా ? ఏది ఏమైనా ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడేది న్యాయస్థానాలే అని చెప్పకతప్పదు. చట్టాలను ధిక్కరించి ఘోరమైన నేరాలు చేసిన దేశాధిపతులైనా ఉరిశిక్షలు నుండి తప్పించుకోలేదు. బ్రిటిష్ కాలం నాటి బూజు పట్టిన చట్టాలను సవరించి కాలానుగుణంగా న్యాయ వ్యవస్థ ప్రక్షాళన చేయవలసిన అత్యంత అవసరం ఎంతైనా ఉంది. ఉన్నత న్యాయస్థానాలు తమ పని దినాలను, పని గంటలను పెంచుకోవల్సిన అవసరం ఉంది. 5గంటల పని వేళలనుసబార్డినేట్ కోర్టుల మాదిరి 6గంటలకు పెంచాలి. సంక్రాంతి, దసరా సెలవులు రద్దు చేయాలి. ప్రాధాన్యత క్రమంలోకేసు విచారణ చేపట్టాలి. ఉన్నత న్యాయస్థానాలు కూడా కేసుల ముగింపుకై కాలపరిమితి విధించుకోవాలి. ప్రాసిక్యూటర్స్ ప్రభుత్వ న్యాయవాదులు అనధికారికంగా ఆబ్సెంట్ అవడం కూడా కేసులు వాయిదాకు కారణాలు. కోర్టుల పని తీరు ప్రజలందరికీ తెలియచేయాలి. హై కోర్టునుండి జూనియర్ సివిల్ జడ్జివరకు కోర్టులో ఎన్నికేసులు విచారణలో ఉన్నాయి? ఎన్ని కేసులు తీర్పులు ఇచ్చారు? పాత కేసుల వివరాలు పత్రికలకు విడుదల చేయాలి. మిగతా న్యాయస్థానాలు ఈవివరాలు పబ్లిక్ నోటీసుబోర్డులో ప్రజలు చూసేలా ప్రదర్శించాలి. ఇందులో హై కోర్టుపర్యవేక్షణ ఉన్నప్పుడే సత్వర పరిష్కారం అయ్యే అవకాశాలుంటాయి. దీనికి న్యాయ శాఖ మంత్రి గాని సుప్రీం కోర్టు ప్రధానన్యాయమూర్తి గానిఫోకస్ చేసిన యెడల శతాబ్దాలుగా కోర్టుచుట్టు తిరిగి అమూల్యమైన జీవితకాలం వృధా కాకుండా ఉండే అవకాశం ఉంది. నేరారోపణ ఎదుర్కొంటున్న వారు అరెస్టు అయిన తర్వాత కోర్టులు వారికి బెయిల్స్ మంజూరి చేయడం చూస్తుంటే న్యావ్యవస్థనుకూడా కాలుష్యం చుట్టేసిందా అన్న సందేహం కలుగుతుంది. న్యాయాధికారులు నీతిగా నిజాయితీగా ఉండి ప్రజాస్వామ్యానికి రక్షణ కవచాలుగా నిలువాలి. న్యాయంపై ప్రజలకు విశ్వాసం ఉండేలా చూసుకోవల్సిన బాధ్యత న్యాయవ్యవస్థపైనే ఉంది. ఏది ఏమైనా వంద మంది దోషులను నిరపరాధులుగా తీర్పు ఇచ్చినను ఒక నిరపరాధిని దోషిగా తీర్పు ఇవ్వరాదు అనేది న్యాయం సారాంశం. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaartha@gmail.com)

# డికె వ్యాఖ్యలపై ఉభయసభల్లో రగడ


## రాజ్యాంగాన్ని మార్చే లక్ష్యంతో కాంగ్రెస్: బిజెపి, అలా అని ఎప్పుడూ శివకుమార్ చెప్పలేదే: ఖర్గే



**న్యూఢిల్లీ, మార్చి 24:** రిజర్వేషన్లపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌చేసిన వ్యాఖ్యలు సోమవారం పార్లమెంటు ఉభయసభలను కుదిపేసాయి. డికె ఎస్ వ్యాఖ్యలతో రాజ్యాంగన్నే మార్చేయాలన్న కాంగ్రెస్ మనస్తత్వం బయట పడిందని బిజెపి విమర్శించగా ప్రతిపక్ష కాంగ్రెస్ గట్టి కౌంటరే ఇచ్చింది. ఈ క్రమంలోనే రాజ్యసభ రెండుగంటలవరకూ కార్యకలాపాలకు దూరంగా ఉంటే లోక్‌సభ పదేపదే వాయిదా పడుతూ వచ్చింది. కర్ణాటక ప్రభుత్వం మైనార్టీ కోటాకింద కాంట్రాక్టుల్లో నాలుగుశాతం ముస్లింలకు కేటాయించడంపై బిజెపికాంగ్రెస్‌లు విమర్శలతో పార్లమెంట్‌ను వేడెక్కించాయి. ప్రత్యేకించి ఆరాష్ట్ర డిప్యూటి సిఎం శివకుమార్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నమని బిజెపి జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు జెపి నడ్డా అన్నారు. మతంపేరుతో రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించలేదు. మైనార్టీలను కాంగ్రెస్ మభ్యపెడుతోంది. ఇలాంటి చట్టాలను విధానాలను ఉపసంహరించుకోవాలి. బిఆర్ అంబేద్కర్ మార్గదర్శకత్వంలో రూపొందించిన రాజ్యాంగాన్ని ఎవరూ మార్చలేరు. అయితే నడ్డా వ్యాఖ్యలకు ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున ఖర్గే కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగాన్ని మారుస్తానని డికెశివకుమార్ అనలేదని ఆమాటకి వస్తే బిజెపినేతలే రాజ్యాంగంపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేసారన్నారు. గతంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ రాజ్యాంగాన్ని మారుస్తానని బహిరంగంగా వ్యాఖ్యానించారని గుర్తుచేసారు. ఇటు లోక్‌సభలో కూడా దుమారం రేగింది. సభ పదేపదే వాయిదాపడుతూ వచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరెన్ రిజిజు డికె ఎస్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. రాజ్యాంగంపై జరుగుతున్న దాడిగా ఆయన వర్ణించారు. ఈక్రమంలో కాంగ్రెస్ ఎంపిలు కౌంటర్లతో సభ హీటెక్కింది. మతపరమైన రిజర్వేషన్లు ప్రత్యేకించి ముస్లింల కోసం రాజ్యాంగానికి కొన్ని మార్పులు అవసరం అని శివకుమార్ అన్నట్లు ప్రచారంలో వచ్చింది. తాను అలా అనలేదని తాజాగా నడ్డా విమర్శల క్రమంలో శివకుమార్ స్పందించారు. బిజెపి తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోంది. జెపి నడ్డా కంటే ఎక్కువ సెన్సిబుల్ సీనియర్ పొలిటీషియన్‌ని అని అన్నారు. 36ఏళ్లుగా అసెంబ్లీలో ఉన్నానని నాకు ప్రాథమిక ఇంగిత జ్ఞానం ఉందని అన్నారు. వివిధ నిర్ణయాల తర్వాత మార్పులు ఉంటాయని క్యాజువల్‌గా చెప్పానన్నారు. రాజ్యాంగాన్ని మార్చబోతున్నామని తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అని మా పార్టీ ఈ దేశానికి రాజ్యాంగాన్ని తీసుకువచ్చిందని అన్నారు.

# ఓట్ల కోసం లక్షల కోట్ల ఎన్నికల వ్యయం అవసరమా?

## ఓట్ల కొనుగోలు కోసమా? పార్టీల ఆర్భాటాల కోసమా?, విరాళాల రూపేణా కూడా కోట్ల కొద్దీ గుంజుతున్న పార్టీలు



**బెంగళూరు, మార్చి 24:** పార్లమెంటుకు గత ఏడాది జరిగిన ఎన్నికల్లోనే 1.35 లక్షలకోట్ల వ్యయం జరిగిందని సర్వేలు చెపుతుంటే ఇవికాకుండా అసెంబ్లీల ఎన్నికలకు చేసిన వ్యయం వేరుగా ఉంది. అయితే ఎన్నికల కమిషన్‌కు పార్టీలు నివేదించిన సొమ్ముల నివేదికలతో ఇవి సరిపోతున్నాయా, ఈ సొమ్ము ఓట్లు గెలుచుకునేందుకే వ్యయం చేస్తున్నారా? ఎన్నికల సంఘానికి ఇచ్చిన అఫిడవిట్లపై ఎంతవరకూ వాస్తవాలున్నాయని అన్నది తేలాల్సి ఉంది. ఎన్నికల సంగం కూడా మొత్తం ఎన్నికల వ్యయాలను బహిరంగపరచాలని, అంతా పారదర్శకమని చెపుతున్న ఎన్నికల సంఘం ప్రభుత్వ నిధుల వ్యయంపైనా ఒక నివేదిక వెల్లడి కావాలన్న డిమాండ్ కూడా ఉంది. కామన్వెల్త్ హ్యూమన్‌రైట్స్ ఇనిషియేటివ్ ఈమేరకు కొన్ని సూచనలు కూడా చేసింది. అధికారిక గణాంకాలను పరిశీలిస్తే 22 రాజకీయ పార్టీలు ఎన్నికల్లో 18,743.31 కోట్లు వ్యయంచేసినట్లు చెపుతున్నాయి. బిజెపి అత్యంత ఎక్కువగా 1737.68కోట్లు ఖర్చుచేసింది. మొత్తం వ్యయంలో 45శాతం బిజెపిదే వాటా. ఇక విరాళాల పరంగాచూస్తే 7416.31 కోట్లరూపాయలు వచ్చాయి. బిజెపికే ఎక్కువగా 84.5 శాతం విరాళాలు అందాయి. ఎన్నికల్లో మనీ పవర్ అత్యధికంగా కనిపిస్తోందని సిహెచ్‌ఆర్ఐ వెంకటేష్ నాయక్ తెలిపారు.ఇక మీడియాకు 992.48 కోట్ల విలువైన మీడియా ప్రకటనలు ప్రింట్, టివి, డిజిటల్ వేదికల్లో ఇచ్చారు. 196.23కోట్లు సోషల్‌మీడియా, వర్చువల్ ప్రచారాలకు ఖర్చు చేసారు. ఏడు రాకీయ పార్టీలు 830.15 కోట్లరూపాయలు వెచ్చించినట్లు చెప్పాయి. స్టార్ క్యాంపెయినర్లకు హెలికాప్టర్లు, ప్రత్యేకవిమానసర్వీసులు వంటివి వినియోగించేందుకు ఖర్చుచేసారు. అలాగే మరో 398.49కోట్లు భారీ ఎత్తున బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్‌లు ప్రమోషనల్ సామగ్రికోసం ఖర్చు చేసినట్లు సర్వేల్లో తేలింది.

ఇంతభారీ మొత్తం ఖర్చుచేసినా రాజ కీయ పార్టీలవద్ద 14,848.46 కోట్లు మూలుగుతోంది. ఈమిగులు మొత్తంఎక్కడికి వెళుతుందన్నదే ప్రశ్న. ఆరు రాజకీయ పార్టీలు బిజెపితో సహా మిగులు సొమ్ములున్నట్లు తేలింది. ఇక సిపిఐ, జెఎంఎం, శివసేన, శిరో మని అకాలిదళ్ వంటివి ఇప్పటికీ వాటి ఎన్నికల వ్యయాలు అందచేయలేదు. మొత్తంగాచూస్తుంటే లక్షలకోట్లు ఖర్చుచేస్తున్న ఈ ఎన్నికల వ్యయం ప్రజల్లోకి వెళ్లడంకంటేపార్టీల ఆర్భాటాలకే ఎక్కువ ఖర్చవుతోంది. ప్రజోపయోగ పనులకు ఈ మొత్తంకానీ ఖర్చుచేస్తే సమగ్రఅభివృద్ధికి దోహదం చేసినట్లవుతుందన్నది రాజ్యాంగ నిపుణుల వాదనగా ఉంది.

### జస్టిస్ యశ్వంత్ వర్మ తిరిగి అలహాబాద్ హైకోర్టుకు..

# సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు

### న్యాయ విధులకు దూరంగా ఉంచుతూ నిర్ణయం



**న్యూఢిల్లీ, మార్చి 24:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిసన యశ్వంత్‌వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్‌వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సిజెఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, సూర్యకాంత్, ఒసి ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. 'మార్చి 20, 24 తేదీల్లో సమావేశమైన కొలీజియం హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టు జ్యురిస్‌డిక్షన్‌కు పంపాలని సిఫారసు చేస్తోంది' అని ఆ అధికారిక ప్రకటన పేర్కొంది. దీనికి ముందు, జస్టిస్ యశ్వంత్‌వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమలులో ఉంటుందని తెలిపింది. ఈ నెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలనమైంది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్ లో కాలిన నోట్లకట్టలు కనిపించిన విడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ విడి యోతో సహా నివేదికను సిజెఐ సంజీవ్‌ఖన్నాకు అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీని సిజెఐ నియమించారు.కాగా, తనకు కానీ, తన కుటుంబసభ్యులకు కానీ ఈ నోట్లకట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతి ష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసినలేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యుపిఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## ఏక్‌నాథ్‌షిండేపై కమెడియన్ కమ్రా వ్యాఖ్యల రగడ

### క్షమాపణలు చెప్పాలని శివసేన డిమాండ్

### కమ్రాపై పోలీసులు కేసు నమోదు

**ముంబయి, మార్చి 24:** మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఏక్‌నాథ్‌షిండేపై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఒక కార్యక్రమంలో పాల్గొన్న కమ్రా షిండేను ఉద్దేశించి వ్యాఖ్యలుచేసారు. ఆయనను ద్రోహిగా పేర్కొన్నారు. దీనితో ఆయనపై పోలీసులు కేసు నమోదుచేసారు. ఖార్‌ప్రాంతంలోని ది యూనికాంటినెంటల్ హోటల్‌లోని హాబిటాట్ కామెడి క్లబ్‌లోకునాల్‌కమ్రా షో జరిగింది. అందులో కమ్రా డిప్యూటిసిఎంనుద్దేశించి ఒక జోక్‌చేసారు. శివసేననుంచి శివసేన బయటికి వచ్చింది. ఎన్సీపీనుంచి ఎన్సీపీ విడిపోయింది. అంతా గందరగోళంగా ఉందంటూ మహారాష్ట్ర రాజకీయాలపై మాట్లాడిన కమెడియన్ ఏక్‌నాథ్‌షిండేను ద్రోహిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా దిల్‌తో పాగల్‌హై అనే హిందీపాటలోని చరణాలను రాజకీయాలకు అనుగుణంగా మార్చి అవమానకర రీతిలోపాడారు. ఈ విడియోను శివసేన యుబిటి ఎంపి సంజయ్‌రౌత్ ఎక్స్‌లో పోస్టుచేస్తూ కునాల్ కాకమాల్ అంటూ ఎద్దేవా చేసారు. దీనితో మరింత వివాదాస్పదం అయింది. కమెడియన్ వ్యాఖ్యలపై ఆగ్రహం చెందిన శివసేన కేడర్ ఆదివారం రాత్రిషో జరిగిన హోటల్‌పై దాడిచేసారు. పోలీసులు రంగంలోకి దిగి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీనితో తమ క్లబ్‌ను మూసేస్తున్నట్లు హాబిటాట్ స్టుడియో ప్రకటించింది. కమెడియన్ కమ్రాపై శివసేన పోలీసులకు ఫిర్యాదుచేసింది. దీనితో కేసునమోదయింది. హోటల్‌పై దాడిని శివసేన యుబిటినేత ఆదిత్య థాకరే ఖండించారు. కమెడియన్ పాట నూరుశాతం వాస్తవమన్నారు. దాడి ఘటన మాత్రం కుట్రపూరితమైనదని ఆరోపించారు. **సీఎం ఫడ్నవిస్ సీరియస్:** కాగా కునాల్‌కమ్రా ఏక్‌నాథ్‌షిండేపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని సీఎం దేవేంద్రఫడ్నవిస్ హెచ్చరించారు. నేను హాస్యానికి వ్యతిరేకం కాదని, అయితే ఆపేరుతో ఇతరులను అగౌరవపరిచే హక్కు ఎవరిచ్చారన్నారు. దిగజారుడు హాస్యం, డిప్యూటిసిఎంను కించపరచడం సరికాదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో ఆతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అజిత్ పవార్‌కూడా స్పందిస్తూ ఎవరూ చట్టపరిధిని దాటి వ్యవహరించకూడదన్నారు. ఎవరైనా హద్దుల్లోనే ఉండాలని అన్నారు. వారి వ్యాఖ్య లతో పోలీసు జోక్యంచేసుకునే పరిస్థితి రాకూడదు.

# తీరప్రాంత రక్షణే ధ్యేయంగా సిఐఎస్‌ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్

## శ్రీహరికోట సమీపంలో సిఐఎస్‌ఎఫ్ దళాలకు అభినందన సభ, ఆంధ్రా నుంచి తమిళనాడుకు చేరుకున్న బృందం





తడ మండలం అక్కంపేట జైన్ టెంపుల్‌లో కార్యక్రమం ప్రారంభించిన సిఐఎస్‌ఎఫ్ దళాలు, కోస్తా తీరప్రాంతంలో సైకిల్‌యాత్ర చేసిన బృందానికి స్వాగతం పలికిన షార్ డైరెక్టర్ రాజరాజన్ తదితరులు, అక్కంపేట జైన్ మందిరం వద్ద సిఐఎస్‌ఎఫ్ దళాల సందడి

**శ్రీహరికోట (తడ), మార్చి 24 ప్రభాతవార్త:** మన దేశ తీరప్రాంతాన్ని రక్షించుకోవడమే ధ్యేయంగా కేంద్రప్రభుత్వం సిఐఎస్‌ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్ చేపట్టింది. దేశంలోని ముఖ్య ప్రాంతాల రక్షణ కోసం ఏర్పడిన సిఐఎస్‌ఎఫ్ కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలను ఏర్పాటు చేసి 56వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తూర్పుతీర ప్రాంతాల్లో ఈ యాత్ర మొదలుపెట్టారు. కోల్‌కతా నుంచి కన్యాకుమారి దాకా 6,553 కిలోమీటర్ల దూరం 125 మంది సిఐఎస్‌ఎఫ్ పోలీసులు సైకిళ్లలో ఈ యాత్ర మొదలుపెట్టారు. ప్రతిచోట వీరికి ఘనస్వాగతాలు లభించడం, వసతి, ఇతర ఏర్పాట్లు కల్పించడం గత కొన్నిరోజులుగా జరుగుతోంది. ఈ నెల 7న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించిన ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు తీరప్రాంతంలో వివిధ గ్రామాలు, పట్టణాలను దాటుకొని సోమవారం తమిళనాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రా సరిహద్దుల్లోని తిరుపతి జిల్లా తడ మండలం అక్కంపేట వద్ద ఉన్న జైన్ మందిరంలో వీరికి శ్రీహరికోట సిఐఎస్‌ఎఫ్, షార్ అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. జైన్ మందిరంలోనే అభినందన సభ ఏర్పాటు చేశారు. శ్రీహరికోట స్పేస్ సెంట్రల్ స్కూలు నుంచి వచ్చిన విద్యార్థులు వీరికి స్వాగతం పలకడంతో పాటు పూలమాలలతో సత్కరించారు. 125 మందికి పైగా ఉన్న ఈ బృందం తమకు లభించిన సాదర స్వాగతానికి పులకించిపోయారు. అనంతరం తమ యాత్ర ఉద్దేశం, ఇప్పటిదాకా తూర్పు తీరప్రాంతంలో ఎదురైన అనుభవాల గురించి మాట్లాడారు. సముద్రతీర ప్రాంతాల నుంచి ఇతర దేశస్తులు, ఉగ్రవాదులు దేశంలోకి చొరబడకుండా తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేయడానికి ఈ యాత్ర ప్రారంభించామని వారు పేర్కొన్నారు. సిఐఎస్‌ఎఫ్ ఉన్నతాధికారులు ఐసి శరవణన్, డిఐజి అపరాజిత మహాపాత్ర, సీనియర్ కమాండెంట్లు సంజీత్‌కుమార్ కార్తికేయన్ తదితరులు మాట్లాడుతూ తమకు ఈ యాత్రలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీహరికోట సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ ఆధ్వర్యంలో అక్కడికి సమీపంలోని జైన్ మందిరం వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, కంట్రోలర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు రమేష్‌బాబు, గోపీకృష్ణ, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు, సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ కొండప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**విభిన్న సంప్రదాయాలు, భాషలు దాటుకొని:** తొమ్మిది రాష్ట్రాలకు చెందిన విభిన్న సంప్రదాయాలు, భిన్నమైన భాషలను దాటుకొని సోమవారం సిఐఎస్‌ఎఫ్ దళాల తీరప్రాంత సైకిల్ యాత్ర ఆంధ్రా ప్రాంతం నుంచి తమిళనాడుకు బయలుదేరిందని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తెలిపారు. 25 రోజుల తర్వాత ఈ యాత్ర తమిళనాడులోని కన్యాకుమారితో ముగుస్తుందని ఆయన చెప్పారు. ఇటువంటి భారీ యాత్రకు ప్రతిచోటా ఆదరణ లభించిందని, శ్రీహరికోటలోని సిఐఎస్‌ఎఫ్ దళాలు కూడా ఈ యాత్రలో భాగం పంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటతో పాటు ఇతర ఇస్రో కేంద్రాలను కూడా ఈ సిఐఎస్‌ఎఫ్ దళాలు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాయని గుర్తు చేశారు. ప్రజల మధ్య దేశరక్షణ కోసం అవగాహన కల్పించ దానికి ఇటువంటి యాత్ర ధైర్యసా హసాలతో చేస్తున్న వారిని ఆయన అభినందించారు.

**సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆహ్వానం:** తమిళనాడులోకి ప్రవేశించిన సిఐఎస్‌ఎఫ్ కోస్తా సైకిల్‌యాత్రను తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ ఘనంగా ఘనంగా స్వాగతించారు. ఆయన ఒక ప్రకటన చేస్తూ మన దేశ రక్షణ కోసం కష్టపడుతున్న సిఐఎస్‌ఎఫ్ సైనికుల పనితీరును అభినందించారు. గతంలో 26/11 దాడిలో ఉగ్రవాదులు సముద్రం గుండా వచ్చి దాడి చేసిన ఘటనను ఆయన గుర్తు చేశారు. సముద్ర తీరప్రాంతాల్లో నివసించే ప్రజలు కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని రజనీకాంత్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.




# విద్యార్థి వీసాలకు యుఎస్‌లో కోత..


## 41 శాతం దరఖాస్తుల తిరస్కరణ

**వాషింగ్టన్, మార్చి 24:** విదేశాల్లో పైచదువులు చదవాలన్నది చాలామంది కల. అందులోనూ అమెరికాలో ఉన్నత విద్యఅభ్యసించేందుకు మరింత అధికంగా మక్కువ చూపుతుంటారు. అలా చాలా దేశాల నుంచి యేటా ఎంతో మంది విద్యార్థులు అగ్రరాజ్యానికి వెళ్తుంటారు. అయితే, గత కొంతకాలంగా ఈ విద్యార్థి వీసాల సంఖ్యకు అమెరికా సర్కారు భారీగా కత్తెర వేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41 శాతం వీసా దరఖాస్తులను తిరస్కరించింది. దశాబ్దం క్రితంతో పోలిస్తే ఎఫ్-1 వీసాల తిరస్కరణ దాదాపు రెట్టింపు కావడం గమనార్హం.

అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం 2023-24ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా ఇందులో 2.79లక్షల (దాదాపు 41 శాతం) దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36 శాతం) అప్లికేషన్లకు అధికారులు ఆమోదం తెలపలేదు. 2013-14ఆర్థిక సంవత్సరంలో 7.69 లక్షల మంది విద్యార్థి వీసాల కోసం దరఖాస్తు చేసుకోగా.. 1.73 లక్షల (23 శాతం) అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. నాటితో పోలిస్తే గతేడాది సంఖ్య దాదాపు రెట్టింపుగా ఉంది. అయితే, దేశాల వారీగా తిరస్కరణకు గురైన వారి సంఖ్యను అమెరికా వెల్లడించలేదు. కానీ, గతేడాది డిసెంబరు 9 నాటి వరకు ఉన్న గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం తొలి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలు 38 శాతం తగ్గినట్లు తెలిసింది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే తొలిసారి. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల డేటా ప్రకారం 2024 జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 64 వేల మంది భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలను జారీ చేశారు. అంతకుముందు 2023 ఇదే సమయంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉండటం గమనార్హం. **ఏమిటి ఎఫ్-1 వీసా?:** ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్‌టైమ్ విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది. ఆగస్టు-డిసెంబరు సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా వెళ్తుంటారు.

# అమెరికాది దుందుడుకు చర్య

### సెకండ్ లేడీ ఉషావాన్స్ పర్యటనపై గ్రీన్‌ల్యాండ్ పిఎం



**నుక్, మార్చి 24:** అమెరికా అధ్యక్ష కార్యవర్గంలోని కీలక అధికారులు, సెకండ్ లేడీ ఉషా వాన్స్ తమ దేశంలో అనధికారిక పర్యటనకు రానుండటాన్ని గ్రీన్‌ల్యాండ్ తప్పుపట్టింది. దానిని ఓ దుందుడుకు చర్యగా అభివర్ణించింది. ఈ మేరకు ప్రధాని మూట్ బి ఎగేడ్ ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ పర్యటనపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. 'అమెరికా భద్రతా సలహాదారు గ్రీన్‌ల్యాండ్‌లో ఏం చేస్తున్నారు. మాపై శక్తి ప్రదర్శనకే ఆయన వస్తున్నారు. ఆ పర్యటనతో ట్రంప్ ప్రణాళికలపై అమెరికన్లకు నమ్మకం పెరుగుతుంది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన నేత ఫ్రెడ్రిక్ నీల్సన్ మాట్లాడుతూ తమ దేశమంటే చిన్నచూపును అమెరికన్ల పర్యటన తెలియజేస్తోందన్నారు. ఇక డెన్మార్క్ ప్రధాని ఫ్రెడ్రిక్సన్ ఓ వార్తా సంస్థకు తన స్పందన తెలియజేశారు. అమెరికా ప్రతినిధి బృందం పర్యటనను కొంత తీవ్రంగానే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రీన్‌ల్యాండ్‌లో జరిగే సంప్రదాయ డాగ్‌స్లెడ్ రేస్‌ను వీక్షించేందుకు ఉషావాన్స్ పర్యటించనున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అంతేకాదు ఉషతోపాటు ఆమె కుమారుడు, అమెరికా ప్రతినిధుల బృందం ఉంటుందని పేర్కొంది. గ్రీన్‌ల్యాండ్ సంప్రదాయాలను ఆమె తెలుసుకొంటారని వెల్లడించింది. 1953 వరకు డెన్మార్క్ గ్రీన్‌ల్యాండ్ కాలనీగానే కొనసాగింది. ఆ తర్వాత దానికి స్వయం పాలనకు సంబంధించిన అవకాశాలు వచ్చాయి. 2009లో తమ భూభాగంపై ఖనిజాలు, శాంతి భద్రతలు, కోర్టులు-చట్టాలపై అధికారాలు సంక్ర మించాయి. ఇప్పటికే డెన్మార్క్ చేతిలో భద్రత, విదేశాంగ విధానం, ద్రవ్య పరపతి విధానం ఉన్నాయి.



### సిమ్లా ఎయిర్ పోర్టులో

# రన్‌వే నుంచి దూసుకెళ్లిన విమానం

## తీవ్ర భయాందోళనలకు గురైన ప్రయాణికులు

**సిమ్లా, మార్చి 24:** సిమ్లా ఎయిర్‌పోర్టులో ఓ భారీ విమాన ప్రమాదం తృటిలో తప్పింది. అలయన్స్ ఎయిర్ ఫ్లయిట్ నేడు రన్‌వే నుంచి అదుపు తప్పి దూసుకెళ్లింది. ఈ విమానంలో హిమాచల్ ప్రదేశ్ డిప్యూటీ సిఎం ముఖేశ్ అగ్నిహోత్రి, రాష్ట్ర డిజిపి అతుల్ వర్మ సహా 44 మంది ప్రయాణికులు ఉన్నారు. ఢిల్లీ నుంచి బయల్దేరి సిమ్లాలో ల్యాండింగ్ చేసే సమయంలో విమానం బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో పైలట్ విషయాన్ని ప్రయాణికులకు తెలియజేసి, ఎమర్జెన్సీ బ్రేకులు వేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ప్రయాణికులు ఒక్క సారిగా తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. ఈ ప్రమాదంపై ఆలయన్స్ఎయిర్ ఇప్పటి వరకు స్పందించలేదు. ఈ విమానం ఢిల్లీ, సిమ్లా, ధర్మశాల, ఢిల్లీ మధ్య ప్రయాణిస్తుంది. ఈ ఉదయం మేము విమానంలో సిమ్లా చేరు కొన్నాం. ల్యాండింగ్ సమయంలో కొన్ని సమ స్యలు ఎదురయ్యాయి. సాంకేతిక అంశాలు నాకు తెలియదు. కానీ, విమానం ఎక్కడ దిగాలో అక్కడ ల్యాండ్ కాలేదు. ఆగాల్సిన చోట ఆగలేదు. రన్‌వే చివరికి దూసుకెళ్లి ఆగింది. వేగాన్ని తగ్గించేందుకు శక్తిమంతమైన బ్రేకులు వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత మరో 25 నిమిషాలపాటు విమానంలోనే ఉండిపోవాల్సి వచ్చింది అని హిమాచల్ ప్రదేశ్ డిప్యూటీ సిఎం అగ్నిహోత్రి తెలిపారు.

# అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్‌లో పర్యటన



**న్యూఢిల్లీ, మార్చి 24:** అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ మార్చి 25 నుంచి 29వ తేదీ వరకు భారత్‌లో పర్యటించన్నున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు తప్పవంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. ఇతర దేశాలతో ట్రంప్ వాణిజ్య యుద్ధాలను కొనసాగిస్తున్న వేళ ఆ దేశానికి చెందిన వాణిజ్య ప్రతినిధి భారత్‌లో పర్యటిం చడం ప్రాధాన్యం సంతరించుకుంది. దక్షిణ, మధ్య ఆసియాకు అమెరికా సహాయ వాణిజ్య ప్రతినిధిగా ఉన్న బ్రెండన్ లించ్, యూఎస్ అధికారుల బృందంతో కలిసి వచ్చే నెలలో భారత్ రానున్నారని, అయిదు రోజుల పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, సుంకాల అమలు మొదలైన విషయా లగురించి వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ సహా ఇతర భారత అధికారులతో చర్చలు జరపనున్నారని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. లెవీలు, మార్కెట్ యాక్సెస్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించే పలు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల గురించి కూడా మాట్లాడుకోనున్నట్లు వెల్లడించాయి. భారతదేశంతో పెట్టుబడి, వాణిజ్య సంబంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిబద్ధతతో ఉన్నామని, త్వరలో భారత అధికారులతో చర్చలు జరపడానికి ఎదురు చూస్తున్నామని బ్రెండన్ లించ్ పేర్కొ న్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడిం చాయి. ట్రంప్ సుంకాల విధింపుకు మరికొద్ది రోజులే గడువున్న నేపథ్యంలో సుంకాలు సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రయ త్నాలు చేస్తున్నామని భారత్ పేర్కొంది. ఇరు వురికీ ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం కోసం ఓ ఫ్రేమ్‌వర్క్ రూపకల్పనకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపింది. పర స్పరం ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం అమెరికా యంత్రాంగంతో వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుపుతున్నాం. వీటిని ముందుకు తీసుకెళ్లే ప్రక్రియలో ఇరు దేశాలు నిమగ్నమై ఉన్నాయి. వాణిజ్యాన్ని విస్తరించడం, మార్కెట్ యాక్సెస్, సుంకాల తగ్గింపు, సప్లై, చైన్ సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇవి కొనసాగుతున్నాయి అవి విదేశాంగశాఖ అధికారి ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు.

## కొమురవెల్లి బ్రహ్మోత్సవాల్లో వైభవంగా అగ్నిగుండాలు

**కొమురవెల్లి, మార్చి 24, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలకమైన అగ్నిగుండాల కార్యక్రమం అదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమై సోమవారం వేకవ జాము వరకు ఉత్కంఠ భరింతంగా కొనసాగింది. దేవాలయం ఆధ్వర్యంలో అగ్నిగుండాల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే అగ్నిగుండాలకు ఎంతో ప్రాముఖ్య ఉంది. అగ్ని గుండం దాటి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుంటే కొరిన కోరికలు తీరడడంతో పాటు కష్టాలు తొలిగిపోతాయని భక్తుల నమ్మకం. అలయ ఈవో రామాంజ నేయు లు, ధర్మకర్తలు అలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారుల అధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ వేదిక అవరణలో రాత్రి 7 గంటలకు వీరభద్ర ప్రస్తాయం, భద్రకాళి పూజ, 11 గంటలకు అగ్నిగుండముల ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం 5 గంటలకు గురుపూజ, బలహరణం, అగ్నిగుండాల ప్రవేశం, విజయోత్సంం, 11 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఏకాదశ రుద్రాభిషేకం, మహామంగళహారతి, మంత్రపుష్పం, జంగమర్చాన. అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.


ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**పోలీసు సిబ్బందిని అభినందించిన సిపి అనురాధ**

జిల్లాలో జరిగే అతిపెద్ద జాతర కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మో త్సవాల సందర్భంగా గత మూడు నెలల నుంచి 10 ఆదివారాల పాటు ముఖ్యట ఘట్టాలైన చిన్న పట్నం, పెద్ద పట్నం, లస్కర్ బోనాలు, చివరి ఆదివారం అగ్నిగుండాలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందని అమె అభినందించారు.

## బిసిలు ఐక్యతతో కూటమిగా ఉద్యమించాలి

### అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**హైదరాబాద్, మార్చి 24,ప్రభాతవార్త:** రాజ్యాధికారమే లక్ష్యంగా బిసిలు ఐక్య కూట మిగా ఏర్పడి ఉద్యమించాలని పలువురు వక్తలు సూచించారు. సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బిసి రాజ్యాధికార సమితి చైర్మన్ దాసు సురేశ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష బిసి నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎంపి ఆర్.కృష్ణయ్య, ఎంఎల్‌సి అద్దంకి దయాకర్, బిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహారాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ 75 ఏండ్లుగా బిసిలు రాజకీయంగా అణచివేయబడుతున్నారని తెలిపారు. బిసిలు భేషజాలు వదిలి ఒక శక్తిగా రూపాంతరం చెంది, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమించాలని సూచించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యమం బలంగా మారిందన్నారు. చిరంజీవులు మాట్లాడుతూ బిసి ఉద్యమానికి అస్తిత్వబలం, సైద్ధాంతిక పునాది అవసరమన్నారు. సమావేశంలో మాజీ ఎంపి రాపోలు ఆనందభాస్కర్, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసి సంఘం నేతలు విఠల్, గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్‌పేట్ వరకు మెట్రోను విస్తరించండి

### అసెంబ్లీలో పద్దులపై మాట్లాడిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట్ వరకు మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం హయత్‌నగర్ వరకు విస్తరించే నిడివిని మరో 24కి.మి వరకు పెంచాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డిరంగారెడ్డి అన్నారు. శాసనసభలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పద్దుల డిమాండ్‌పై మాట్లాడతూ ఫ్యూచర్ సిటితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను అమెరికా, లండన్, ఇస్తాంబుల్ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగర్‌రోడ్డు, శైలం సిటి మధ్య ఒక గొప్పసిటి వస్తుందని ఆయన తెలిపారు. గత ఎన్నికలలలో మోసం చేసి నన్ను ఓడించి ఫార్మసిటి తో గత పాలకులు విషం చిమ్మాలనుకున్నారని అయితే ప్రజలు వారినికట్టడిచేశారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాయమైన చెరువులపై హైడ్రా చర్యలుతీసుకోవాలని సూచించారు. తుర్కయాంజల్ చెరువు మధ్య రోడ్డువేసిన వారి తోనే దాని మట్టిని తొలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. రియల్టర్ కంపెనీలకు చెరువులు అప్పగించడంతో 141చెరువుల విస్తీర్ణం తగ్గిపోయిందని లేక్‌వ్యూపేరుతో వెంచర్లు చేసుకొని ప్రభుత్వ జాగలు అమ్ముకొంటున్నారని వారిపై హైడ్రా కొరఢా విదిలించాలనిఆయన సూచించారు. జంట నగరాలకు కృష్ణానది నీటిని తెచ్చింది కాంగ్రెస్, గోదావరి నీళ్ల తెచ్చేది కూడ మూసిలో నింపేది కూడా కాంగ్రెస్ అని ఆయన అన్నారు. మూసి ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం మున్సిపాల్టీలను కుదవబెట్టి అప్పులు తెచ్చి వాటిని డైవర్షన్ చేసిందని ఆరోపించారు. మౌళిక సదుపాయలు కొత్త మున్సిపాల్టీలలో కల్పించాలని సూచించారు. కొత్తమున్సిపాల్టీలకు 4500 కోట్ల రూపాయలు కేటాయించాలిన కోరారు. సైకిల్‌కు సైకిల్, బైకు బైకు, కారుకు కారు అని గత వరదల సమయంలో హామి ఇచ్చిన రాజకీయపార్టీలు ప్రజలను మోసం చేశారని ఇప్పటికీ వారిహామిలు ఏమైనాయని ప్రశ్నించారు. హైదరాబాద్‌ను మురికి కూపంగా గత పాలకులు మార్చినారని ఆయన ఆరోపించారు. రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుటను 95ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆయన ఆవేదన చెందారు. బతుకమ్మకుంటలో నీళ్ల నింపుతామని ఆయన తెలిపారు.

# ఆర్థికం తెలియకుండానే ఇన్ని హామీలు ఇచ్చారా?

### రూ.49.50వేల కోట్లు రైతు రుణమాఫీ చేయాల్సిందే
### మైనార్టీలకే పండుగలా? బిసిలకు పర్వదినాలు లేవా?
### పద్దులపై చర్చలో బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** 'ఏ మాటకు ఆ మాటే.. కఠిన నిర్ణయాలు తీసుకొనేందుకు ధైర్యం కూడా కావాలి, సిఎం వెనుకడాటం లేదు, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని భావిస్తే ఇంతమంది ప్రాణత్యాగం చేసేవారు కాదేమో..' అంటూ శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే పాయల్‌శంకర్ పద్దులపై చర్చ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సరైన రీతిలో అమలు కావాలంటే ఉద్యోగులు కూడా సంతోషంగా ఉండాలి, లేదంటే సక్షేమ పథకాలు సరిగా అమలుకావని పాయల్ శంకర్ అన్నారు. సంక్షేమం మాట దేవుడు ఎరుగు.. నేను జమచేసుకొన్న నా పొదుపు రావడంలేదు. నా బిడ్డ పెళ్లి చేయాలే, నా కొడుకు పెళ్లి చేయాలే, ఆసుపత్రి బిల్లు కట్టాలే, ఇల్లు కట్టుకోవాలని ఆవేదన చెందుతున్నారు. రోజు అనేకమంది ఉద్యోగులు ఫోన్ చేస్తున్నారు. ముందు ఈ రాష్ట్ర పరిస్థితి బాగుపడాలే.. దానికోసం ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. నేను ఈరోజు ఉన్న ప్రభుత్వంపై నిందేసి... గతంలో ఉన్నవారిపై అనేసి నేను ముగించాలని అనుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే కదా ఈ సంక్షేమ పథకాలు అమలు అయ్యేది. ఒక పక్క మా ప్రభుత్వ ఉద్యోగులు 310 జిఒతోని ఆ రకంగా ఇబ్బంది ఉంటే వాళ్ల జమ చేసుకున్న డబ్బులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉంటే సంక్షేమ పథకాలు ఏరకంగా అమలు చేయగలరో ప్రభుత్వం ఆలోచించాలే. తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ ఇంత చిన్నాభిన్నం అవుతుందని, జీతాలు ఇవ్వని పరిస్థితిలోకి వెళతుందని ఎవ్వరు భావించలేదని ఆయన ఆవేదన చెందారు.



ముఖ్యమంత్రికి తెలియదా అధ్యక్షా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు కేన్సర్ ఉన్నదని ఆ రోజు ఎంపిగా, మాజీ శాసనసభ్యుడిగా పిసిసి చీఫ్‌గా ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గురించి తెలియకుండానే ఇన్ని హామీలు ఇచ్చారా అని ఆయన నిలదీశారు. ఈ రాష్ట్రం మా చేతికి ఇస్తే అన్ని రకాలుగా చక్కబరుస్తామని అనేక బహిరంగ సభల్లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు తప్పించుకోవడానికి వీలులేదని శంకర్ అన్నారు.

ఎస్‌ఎల్‌బిసి లెక్కల ప్రకారం రూ.49వేల 500కోట్లు రుణాలు రైతులు తీసుకొన్నారు. గత బడ్జెట్‌లో రైతుల రుణమాఫీ కోసం 31వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టామని తెలిపారు. 19వేల కోట్లు త్వరలో సమకూర్చుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటే మొత్తం రుణమాఫీ అవుతుందని భావించామని అన్నారు. రెండులక్షల లోపు రుణం ఉండి కూడా రుణమాఫీ కాని ఒక వ్యక్తి కలెక్టర్, వ్యవసాయ అధికారి చుట్టు తిరుగుతున్నా ఫలితంలేదు. రైతుల బాధలను అర్థం చేసుకోండి అని పాయల్‌శంకర్ అన్నారు.

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానం ఇస్తూ.. చిన్న రాష్ట్రం, కొత్తరాష్ట్రం ఇప్పుడు 20వేల కోట్లు మొదటి సంవత్సరంలోనే ఆర్థిక పరిస్థితి వెసులుబాటులేని స్థితిలోనే రుణమాఫీ చేశాం. గతంలో 11వేల కోట్లు అరకొరగా గత ప్రభుత్వం చేసిందని తుమ్మల వివరించారు. దానికి ఎనిమిదివేల 8,500 కోట్లరూపాయలు వడ్డీకోసం కట్టారని గత పాలనలోని రుణమాఫీపై మాట్లాడుతుంటే బిఆర్‌ఎస్ అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి రైతుబంధు సంగతేంటని రన్నింగ్ కామెంట్రీ వినిపించడంతో పల్లా... రైతుబంధు విషయం నాకు తెలుసు అని తుమ్మల ప్రతిస్పందించారు. 33వేల కోట్లు రైతు భరోసా చెల్లించామని, అందులో రూ.7625కోట్లు గత ప్రభుత్వం బకాయిలు కూడా చెల్లించామని తెలిపారు. తదనంతరం పాయల్ శంకర్ మాట్లాడుతూ ఫీజు రియింబర్స్‌మెంట్ అంశంలో బిసిలకు అన్యాయం చేసి మైనార్టీలకు మాత్రమే ఇచ్చారని మాకు పండుగలు లేవా బిసిలకు ఉగాది పండుగలు అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక సంపద పెంచండి వాటి ఫలాలు పంచండి కానీ భూములు విక్రయించి అప్పులు తెచ్చి పెట్టవద్దని ఆయన సూచించారు.

## 'మార్పు ప్రాణాంతకంగా పరిణమించింది!'

### హైదరాబాద్ అభివృద్ధిని విస్మరిస్తున్న ప్రభుత్వం
### తగ్గుతున్న ఉద్యోగకల్పన.. నిష్క్రమిస్తున్న పరిశ్రమలు
### శాసనసభలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** 'మార్పు ప్రాణాంతకంగా మా తమ్ముడు వేణుగోపాల్‌రెడ్డికి పరిణమించింది. మన ప్రభుత్వం గెలిపించు కోవాలని తమ్ముడు నాకు ఫోన్‌చేసి చెప్పాడు కాంగ్రెస్‌కు ఓటేయించి వాడి ప్రాణాలమీదికి తెచ్చుకొన్నాడు... ఇప్పుడు రియల్ కుదేలవడంతో బలవన్మరణం చెందాడు..' కొంపల్లిలో ఇటీవల నేను, కెటిఆర్ ఇద్దరం పరామర్శకు వెళ్లిన ఇంట్లో ఓ సోదరి ఇలా కన్నీరు పెట్టుకొంది. గత పదిహేను నెలలుగా తెలంగాణలో అన్ని రంగాలు కుదేలైనాయనని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వివేకానంద విమర్శించారు. సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. పురపాలక సంక్షేమ పరిశ్రమలు, ఐటీ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి పద్ధులపై చర్చను శాసనసభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్‌బాబు, మహిళా శిశుసంక్షేమంశాఖ మంత్రి సీతక్క ప్రతిపాదించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వివేకానంద పద్దుల డిమాండ్‌పై మాట్లాడుతూ సింగపూర్‌కు మన సిఎం, ఐటి మంత్రి పోయి ప్రైవేటు కంపెనీలతో పెట్టుబడులకు సమావేశాలు నిర్వహిస్తే సింగపూర్‌ప్రైమినిస్టర్ ఒడిశాకు వచ్చి ఎంవోయులు కుదుర్చుకున్నారని, ఇక్కడకు పెట్టుబడులు రాకపోగా ఉన్న అభివృద్ధి దెబ్బతింటున్నదని ఆవేదన చెందారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఒకలక్షా 47వేల మంది యువతకు ఐటి కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తే ఈ పదిహేను నెలలలో వాటి సంఖ్య కేవలం 42వేలకు పడిపోయిందని గణాంకాలతో వివేకానంద వివరించారు. ఐటి ఎగుమతుల విలువ గతంలో 2,41,235 కోట్లు అంటే 31శాతం వృద్ధిరేటుతో ఉండేదని తెలిపారు. ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్ నగరం అభివృద్ధిని పూర్తిగా పాలకులు విస్మరి స్తున్నా రని హైదరాబాద్ నగరం అభివృద్ధి పాలకులు విస్మరించడంతోపాటు హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో ఇళ్లను కూల్చివేయడం, రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్ళే మెట్రో ప్రాజెక్టును అటుకెక్కించడంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థపైనే పెను ప్రతికూల ప్రభావం పడిందని పేరెన్నికగల పలు కార్పొరేట్ కంపెనీలు హైదరాబాద్ నుంచి పెట్టుబడి ఉపసంహరించుకొని పొరుగు రాష్ట్రాలకు పారిపోతున్నాయని ఆవేదన చెందారు. జిహెచ్ఎంసికి రూ.2654కోట్లు కేటాయిస్తే కేవలం రూ1.200కోట్లు మాత్రమే విడుదలచేశారని వివేకానంద విమర్శించారు. జలమండలికి రూ.3385కోట్లు కేటాయిసేనత రుణాలకే రూ.800కోట్లు విడుదల చేశారని ఆయన అన్నారు. రాయదుర్గం నుంచి ఆర్‌జిఐ వరకు మెట్రో రైలు సర్వీసు అభివృద్ధి పనులు చేయాల్సి ఉండగా ఆ పనులు మధ్యలోనే నిలిపివేశారని దీనితో ఐటి కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి వెనుకాడుతున్నారని ఆవేదన చెందారు. పాతబస్తీ నుంచి మెట్రోకు రూ.1100 ప్రతిపాదించి రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చారని ఆయన విమర్శించారు. మూసీ నది ప్రక్షాళనకు కాలుష్య రహిత నదిగా తీర్చిదిద్దేందుకు రూ.1500కోట్లు ప్రతిపాదించి 80కోట్లు విడుదల చేశారని ఆయన అన్నారు. గత ఏడాది గణాంకాలను పరిశీలిస్తే పూర్తిగా హైదరాబాద్ విస్మరిస్తున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. రీజినల్‌రింగ్ రోడ్ రూ.2000కోట్లు హెచ్ఎండిఏ 2000కోట్లు అభివృద్ధి పనులకు రూ.500కోట్లు కేటాయించినా వాటిని విడుదల చేయలేదని విమర్శించారు. నీటికోసం ప్రజలు పాట్లు పడుతున్నారని అన్నారు. ఎస్ఎస్‌పి డెడ్‌స్టోరేజి నుంచి నీటిని తరలించే సుంకిశాల కూలిన ఘటనపై మెగా ఇంజనీర్ కంపెనీ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ఆయన నిలదీశారు. కొండపోచమ్మ నుంచి నీటిని హైదరాబాద్‌కు తరలించకుండా 63 కిమి దూరంలో ఉన్న మల్లన్నసాగర్ నుంచి ఆరేడువేల కోట్ల రూపాయలు పెట్టి నీరు తీసుకొని రావడానికి ప్రభుత్వం పూనుకోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తంచేశారు. ఒకే కంపెనీకి 200 పైగా సబ్‌స్టేషన్‌లను నిర్మించే పనులు అప్పగించడంతో అవి జరుగకపోగా కరెంటు లోడ్ పెరిగి నిత్యం కరెంటు పోతున్నదని వివేకానంద తెలిపారు. ఐటి కారిడార్‌లో రెండేసి గంటలు కరెంటు కోతలు సరికాదని ఆయన సూచించారు. కూట్లో రాయితీయనోళ్ళు ఏట్లో రాయితీస్తారా ఒలంపిక్స్ తెలంగాణలో నిర్వహిస్తారా అని వివేకానంద ప్రశ్నించారు.



## వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాలకు నిధులు ఇవ్వండి



### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు మల్లు రవి విజ్ఞప్తి

**హైదరాబాద్,మార్చి24,ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక విశ్వవిద్యాలయాలలో మౌళిక వసతులతోపాటు అకాడమిక్ అంశాల అభివృద్ధికి యాభైశాతం కేంద్రప్రభుత్వ నిధులు సమకూర్చాలని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కలిసి తెలంగాణలో సాగు విస్తీర్ణం దినదినం పెరుగుతోందని సాంప్రదాయక పంటలు మాత్రమే కాకుండా రైతుకు లాభదాయకంగా ఉండే ఆహారపంటలు వాణిజ్యతరహాలో పండించేందుకు వీలుగా వ్యవసాయ విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసం ఉందని తెలిపారు. అదే విధంగా కూరగాయల, పండ్లు వంటి సాగు విస్తీర్ణం పెంచి వాతావర్ణసమతుల్యత కాపాడేందుకు వీలుగా రసాయనేతర పంటలు దిగుబడికి వీలుగా పరిశోదనలు జరిపేందుకు నిధులు సమకూర్చాల్సిన అవసం ఉందని తెలిపారు. పశుసంవర్ధ యూనివర్సిటీ ఆవశ్యకతను వివరించారు. పాడిపంటలు ఉంటేనే పల్లెలు ఆర్థికంగా పుష్టితో ఉంటాయని వీటిని కొత్తగా తెలంగాణలో అభివృద్ది పరిచేందుకు వీలుగా సహాయం అందించాలని కోరారు. అలాగే ఏవియేషన్ మంత్రిని కలిసి మహబూబ్‌నగర్‌కు ఏయిర్‌పోర్టు ఇవ్వాలని కోరారు.

## రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### గజ్వేల్‌తో కెసిఆర్‌కు తల్లీపిల్ల బంధం
### మాజీమంత్రి హరీశ్‌రావు

**గజ్వేల్, మార్చి 24, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర, దివాల్‌కోర్ రాజకీయాలు చేస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సోమవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్‌తో కెసిఆర్ బంధం తల్లి పిల్ల బంధమని, కెసిఆర్ కృషితోనే సకల సౌకర్యాలు, అభివృద్ధితో ఆదర్శ పట్టణంగా తయారైందన్నారు. రాష్ట్రంలోనే గజ్వేల్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. సాగునీరు, త్రాగునీరుతో పాటు గజ్వేల్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, గజ్వేల్‌కు రైలు తీసుకువచ్చిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రావడంతోనే భూములు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.

రాష్ట్రం మొత్తం దివాలా తీసిందని, గతంలో ఉన్న నాయకులు కనీసం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మూడు కిలోమీటర్ల రోడ్డులో 36 గుంతలు పడినా ఎవరూ పట్టించుకోలేదని, కెసిఆర్ గజ్వేల్ రాకతోనే నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటు చేశారన్నారు. రేవంత్‌రెడ్డి సిఎం అయినా గజ్వేల్ మీద ఏడుస్తూనే ఉన్నాడని, కెసిఆర్ అంటే రైతుబంధు అని, రేవంత్‌రెడ్డి అంటే రైతుబంధు మింగిన రాబందు అని ఘాటుగా విమర్శించారు. కెసిఆర్‌ను విమర్శించే నైతిక హక్కు రేవంత్‌రెడ్డికి లేదని హెచ్చరించారు.


మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

**నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తా**

కొండపోచమ్మ, మల్లన్నసాగర్ భూ నిర్వాసితుల సమస్యలపై ఈనెల 26న అసెంబ్లీలో కట్ మోషన్ ఇస్తున్నానని, ఇరిగేషన్ మీద మల్లన్నసాగర్ ముంపు బాధితుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ముంపు బాధితులకు సుమారు 90 శాతం వరకు ప్యాకేజీలు అందించారని, కొంత మంది నిర్వాసితులకు కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, మరో 200 కోట్ల నిధులు విడుదల చేస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో తంజుముల్ మజీద్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు దేశపతి శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, అంజిరెడ్డి, నూనె కుమార్‌యాదవ్, పంగ మల్లేశం, ఊడెం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలకు రహదారులు నిర్మించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** మారుమూల గిరిజన తండాలకు కూడా రహదారులు నిర్మించాలని.. వైద్య సదుపాయం బాగా పెరగాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. గిరిజనులు పండించే ఆరుకు కాఫీ ప్రోత్సాహానికి అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఇటు కేంద్రప్రభుత్వం కలిసి అరుకు కాఫీని పార్లమెంట్ సభ్యులకు రుచి చూపించడంతోపాటు రెండు షాపులుకూడా ప్రారంబించినందుకు అభినందిస్తున్నట్టు నారాయణ తెలిపారు. అలాగే గిరిజనప్రాంతంలో చిరుధాన్యాలు, పిప్పళ్ళు, మిరియాలు, ఔషద ప్రయోజనాలకు ఉపయోగపడే వన మూలికల పెంపుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు.

## దేశంలో జనగణనతో కులగణన చేపట్టాలి

### సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, మార్చి 24ప్రభాతవార్త:** దేశంలో జనగణన తోపాటు కులగణన చేపట్టాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు డిమాండ్‌చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపడితే జనాభా ప్రాతిపదికన చేయకుండా భౌగోళిక చదరుపు అడుగులకు అనుగుణంగా చేయాలని సూచించారు. జనాభా ప్రాతిపదికన చేయడం వల్ల దక్షిణభారత దేశం తీవ్రంగా నష్టపోతుందని ఆయన ఆవేదనచెందారు. దక్షిణభారత దేశంలోని అన్ని రాజకీయపార్టీలు దీనిని వ్యతిరేకించాలని కోరారు. పార్లమెంట్‌లో 42శాతం రిజర్వేషన్‌కు అనుకూలంగా మోడీ ప్రభుత్వం కూడా పార్లమెంట్‌లో తీర్మాణం చేసిబిల్లుకు మద్దతు తెలుపాలని కోరారు. లోక్‌సభ ప్రతిపక్షసభ్యుడు రాహుల్‌గాంధీ ఈ విషయంలో నరేంద్రమోడీని కలుస్తానరని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీకి వెళ్ళి అదే పనిపై పోయారని తెలిపారు.

## హిందూ సమాజానికి కెటిఆర్ క్షమాపణ చెప్పాలి


### బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్ రాములవారి అక్షింతలపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తూ, చివరకు దేవుడిని కూడా రాజకీయాల్లోకి తీసుకురావడం సిగ్గుచేటు అని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ సభలో కెటిఆర్ అహంకారంతో మాట్లాడారు. అయోధ్యనుంచి అక్షింతలు రాలేదని, తెలంగాణలో రేషన్ బియ్యాన్ని ఇంటింటికి పంచి బిజెపి అధికారంలోకి వచ్చిందని తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. అయోధ్యలో ఉన్నది బాలరాముడి గుడి లేదా సీతారాముల గుడి అన్న విషయం కెటిఆర్‌కి తెలియదు అన్నారు. తెలంగాణలోని రేషన్ బియ్యాన్ని అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలుగా ప్రజలకు పంచారంటూ హిందూ సమాజాన్ని కించపరిచేలా మాట్లాడారు. రంజాన్ సందర్భంగా ముస్లింలను శాంతిపరిచే ఉద్దేశంతో, హిందూ దేవుళ్లను కించపరిచేలా కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్, కెటిఆర్ వంటి నాయకులతో పాటు, కాంగ్రెస్ నాయకులు కూడా హిందుత్వాన్ని హేళన చేస్తూ బిజెపిపైన విమర్శలు గుప్పిస్తు న్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ముస్లింల ఓటుబ్యాంకు కోసం హిందూ దేవుళ్లను, హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడటం దారుణంగా ఉందన్నారు. 'దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పిల్లలను కనడం లేదని, అందుకే తమపై కుట్ర జరుగుతోందని హీనంగా మాట్లాడటం దారుణం. బిజెపి ఎక్కడైనా పిల్లలు కనొద్దు, సంతానాన్ని పెంచవద్దు, జనాభా తగ్గించుకోవాలి' అని చెప్పిందా? అంటూ ప్రశ్నించారు.

# తులం బంగారం ఎక్కడ.. రంజాన్ తోఫాలు ఎక్కడ?

### ప్రజలకు హామీలు ఇస్తున్నారు.. నెరవేర్చేందుకు నిధులు లేవు
### ఫేక్‌ల గురించి కథ చెప్పిన అక్బరుద్దీన్ ఒవైసి

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తున్నాయని, అయితే ఆ హామీలు నెరవేర్చేందుకు నిధులు లేవని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసి అన్నారు. ఇది చేస్తాం, అది చేస్తాం అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతుందన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ ఫేకులకు సంబంధించిన ఒక కథను వివరించారు. అక్బరుద్దిన్ చెప్పిన కథ వినిపించగానే నవ్వులు పూశాయి. అయితే ఈ కథకు అంతర్భాగమైన ప్రభుత్వాల హామీలు, ఆర్థిక స్థితిగతుల మధ్య అంతరం అందరికి అర్థమైందన్నారు.



ప్రజలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడంలేదు. ఈ వ్యాఖ్యలను ద్వారా ప్రభుత్వ విధానాలను పునః సమీక్షించి, అసలు లబ్దిదారులకు ప్రయో జనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇద్దరు ఫేక్‌ల గురించిన కథనను వివరిస్తూ.. మొదటి ఫేకు మా తాత దగ్గర ఉన్న భూమి ఎంతంటే విత్తనాలు చల్లుకుంటూ వెళ్తే ఆఖరి విత్తనం పడేంత సమయంలో మొదటి విత్తనం కోతకు వచ్చేస్తుంది. రెండో ఫేకు గురించి చెప్తూ, మాతాత దగ్గర ఒక పెద్ద వెదురు బొంగు ఉంది, అంది ఎంత పెద్దగా ఉందంటే, ఆకాశంలో ఇటు నక్షత్రా లు అటు, అటు నక్షత్రాలను ఇటు జరిపేంత పొడవుగా ఉంటుంది. మొదటి ఫేకు అంత పెద్ద బొంగు ఎక్కడ దాచిపెట్టావని అడిగితే రెండో ఫేకు సమాధానం ఇస్తూ మీ తాత భూమిలో అంటూ పేర్కొంటారు. ఈ కథ విని పించగానే అసెంబ్లీలో ఒక్కసారిగా నవ్వులు పూయిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖజానాకు సంబం ధించిన వివరాలను ఒవైసి వివరించారు. స్కాలర్‌షిప్‌లు దుర్వినియోగం కాకుండా చూడాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీలకు విదేశీ స్కాలర్‌షిప్‌లు, స్కాలర్‌షిప్ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయని వీటిని అరకట్టి తద్వారా అర్హులైన వారికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఎంఎస్ క్రియేటివ్ స్కూల్ విద్య పూర్తి చేసిన తర్వాత భారతదేశానికి తిరిగి రాగల వారికి రూ.20 లక్షల విలువైన విదేశీ స్కాలర్ షిప్‌లను మంజూరు చేయాలని కూడా ఆయన సూచించారు. అదనంగా, లబ్ధిదారులు తమ చదువుల తర్వాత కొంత కాలం తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి ఒక ఖాతాను సృష్టించాలని ప్రతిపాదించారు. ఒవైసీ సూచనను అభినందిస్తూ, శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు, అటువంటి పథకాల నుండి ప్రయోజనం పొందుతున్న సంపన్న వ్యక్తులు ఆందోళనకరమైన సమస్య అని అంగీకరించారు. దీనిని పరిష్కరించడంలో అన్ని పార్టీలు ఐక్యంగా ఉండాలని కోరారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసినటువంటి మైనారిటీల సబ్ ప్లాన్, బిసి సబ్‌ప్లాన్‌ను ప్రభుత్వం అమలు చేయాలని కూడా ఒవైసీ డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో, ఎస్సీ కార్పొరేషన్‌లో లేదా బీసీ సంక్షేమ శాఖ, మైనారిటీల సంక్షేమం కింద ఉన్న 22 కార్పొరేషన్లలో, మైనారిటీల సంక్షేమ శాఖలో ఉద్యోగుల సంఖ్యను పెంచాలని ఒవైసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మైనారిటీల సంక్షేమ నివాస విద్యా సంస్థల నిర్మాణం కోసం కేంద్రం రూ.160 కోట్లు విడుదల చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కళ్యాణ లక్ష్మీ పథకం కింద ఇస్తామన్న తులం బంగారం ఎక్కడా అని ప్రశ్నిం చారు. గత ప్రభుత్వం మైనార్టీలో పేదలకు మేలుకలిగే విధంగా గత ప్రభుత్వం రంజాన్‌ను పురస్కరించకుని తోఫాలను అందచేసిందని, కాని ఈ ప్రభుత్వంలో ఇటువంటి ఏమీ లేవని, ప్రభుత్వం కేవలం ఇఫ్తార్ విందులకు మాత్రమే పరిమితమైందన్నారు.



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నగేష్

# ఏడో వేతన సవరణ సంఘం అరియర్స్‌ను విడుదల చేయాలి

## కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన ఎంపిలు

**హైదరాబాద్ (అత్తాపూర్) మార్చి 24, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్‌ను విడుదల చేయించ వలసిందిగా కోరుతూ సోమవారం ఎంపిలు ఈటెల రాజేందర్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,నగేష్‌లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రినిర్మల సీతారామన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ వర్సిటీ బోధన సిబ్బంది యొక్క ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ విషయంలో సహకరించమని వారికి కేంద్రం నుంచి రావలసిన 17.5 కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్‌గా రిలీజ్ చేయాలని విన్నవించారు. తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టీ ఏ ఎస్ ఏ) వినతి పత్రాన్ని కూడా జతచేస్తూ ఆర్థిక శాఖ మంత్రికి వినతిపత్రాన్ని ఇచ్చారు. యూనివర్సిటీ బోధన సిబ్బంది కి, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఈ పీ ఆర్ సి ఆరియర్స్ యొక్క సెంట్రల్ గ్రాంట్ విషయంలో చొరవ తీసుకున్నందుకు ఈటల రాజేందర్‌కు, ఇతర పార్లమెంట్ సభ్యులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఒకేఒక్క వికెట్‌తో ఢిల్లీ కేపిటల్స్ విక్టరీ

## ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఓటమి

**విశాఖపట్టణం, మార్చి 23:** ఐపిఎల్ 18వ సీజన్‌లో నాలుగో మ్యాచ్ ఉత్కంఠభరితంగా ముగిసింది. టాప్‌ఆర్డర్ విఫలం అయినా మిడిల్‌ఆర్డర్ టెయిలెండర్ల అసమాన ప్రతిభతో ఢిల్లీకేపిటల్స్ ఒక్క వికెట్ తేడాతో ఘన విజయం సాధించింది. అశుతోష్ శర్మ66 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. సూపర్‌ఇన్నింగ్స్‌తో జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. విప్రజ్‌నిగమ్ 39, ట్రిస్టన్ స్టబ్స్ 34 పరుగుల మెరుపులతో ఓటమి అంచునుంచి బయటపడిన ఢిల్లీ చివరకు లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఊహించని షాకిచ్చింది. ఢిల్లీ లక్నోమధ్య జరిగిన మ్యాచ్ ఫ్యాన్స్‌కు అసలైన క్రికెట్ మజా అందించింది. భారీఛేదనలో వరుసగా వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచిన ఢిల్లీ అనూహ్యంగా పంత్‌సేనకు షాకిచ్చింది. 209 పరుగుల ఛేదనలో శార్దూల్‌ఠాకూర్ మొదటి ఓవర్‌లోనే ఓపెనర్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(1)అభిషేక్‌పొరెల్ వికెట్లను కోల్పోయింది. ఆ దశలో సిద్ధార్థ్ బౌలింగ్‌లోసమీర్ రిజ్వీ(4) వికెట్‌కీపర్ పంత్‌చేతికి దొరికిపోయాడు. పవర్‌ప్లేలో ధాటిగా ఆడిన కెప్టెన్ అక్షర్‌పటేల్ 22పరుగులుచేసి వెనుదిరిగాడు. ఇక ఢిల్లీ పీకల్లోతు కష్టాల్లోంచి బయటపడుతుందా అన్న అనుమానాలు ఫ్యాన్స్‌ను వెంటాడాయి. ఆరు ఓవర్లకు ఢిల్లీ 58 పరుగులుచేసింది. ఫాఫ్ డుప్లెసిస్23, ట్రిస్టన్‌స్టబ్స్ 34 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడారు. గతసీజన్‌లో దంచిన స్టబ్స్ ఫామ్‌ను కొనసాగిస్తూ స్వీప్‌షాట్లతో బౌండరీలు బాదేశాడు. సిద్ధార్థ్ వేసిన 13వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్సర్లు బాదిన అతడు మూడో బంతికి బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత విప్రజ్‌నిగమ్39 పరుగులుచేసిన స్వంతశైలి బౌండరీలతో చెలరేగాడు. ఒంటిచేత్తో భారీ సిక్సర్లు బాదాడు.దాంతో 13,14,15వ ఓవర్లలో 15కుపైగా రన్స్ వచ్చాయి. దాంతో సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రిన్స్ వేసిన 16వ ఓవర్‌లో అశుతోష్ ఆరు, నాలుగు,విప్రజ్ రెండుఫోర్లు సాధించగా ఢిల్లీస్కోరు 168పరుగుకు చేరింది. కానీ ప్రైమ్ బౌట్ అనంతరం ఢిల్లీ టెయిలెండర్లు వరుసగా పెవిలియన్‌చేరినా అశుతోష్‌శర్మ 66 పరుగులతో నాటౌట్‌గానిలిచి తన పట్టును విడవకుండా కొనసాగాడు. చివరి 12 బంతుల్లో 22 పరుగులు అవసరం కాగా కుల్దీప్ బౌండరీకొట్టి తర్వాత బంతికి రనౌట్ అయ్యాడు. ఆఖరులో అశుతోష్‌మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా వరుసగా ఆరు, నాలుగు పరుగులతోజట్టుస్కోర్ 200 దాటించాడు. చివరి ఓవర్‌లో సిక్సర్‌తో మ్యాచ్‌ను విజయతీరంచేర్చాడు. ఇక తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నోసూపర్‌జెయింట్ ఎనిమిది వికెట్ల నష్టానికి 208 పరుగులుచేసింది. ఆదినుంచి ఢిల్లీ బౌలర్లను ఉతికారేసిన ఎనిమిది వికెట్ల నష్టానికి 208 పరుగులుసాధించింది. ఓపెనర్ మిచెల్‌మార్ష్72, నికోలస్‌పూరన్75 అర్ధశతకాలతో భారీస్కోరుకు బాటలువేసారు. చివరలో డేవిడ్ మిల్లర్ 27 పరుగులతో నాటౌట్‌గానిలిచాడు. సిక్సర్లతో విజృంభించి స్కోరును 200 దాటించాడు. టాస్‌ఓడిన లక్నోకు ఓపెనర్లు మిచెల్‌మార్ష్, ఎయిడెన్ మార్క్‌రమ్ 15పరుగులతోశుభారంభం ఇచ్చారు. స్టార్క్‌వేసినతొలిఓవర్ చివర బంతిని స్టాండ్స్‌లోకి పంపిన మార్ష్ ఇన్నింగ్స్‌కు మంచి ఊపు తెచ్చాడు. స్టార్క్‌వేసిన రెండో ఓవర్‌లో రెచ్చిపోయిన మార్ష్‌వరుసగా 4,6,4 పరుగులుసాధించాడు. తర్వాతవచ్చిన నికోలస్‌పూరన్ 75 పరుగులుచేసాడు. తన పవర్‌హిట్టింగ్‌తో ఢిల్లీ బౌలర్లను వణికించాడు. ఇద్దరూ చెలరేగి ఆడటంతోలక్నోస్కోరు 9 ఓవర్లకే వంద దాటింది. అర్ధశతకాల అనంతరం ఇద్దరూఔట్‌కాగా కెప్టెన్‌రిషబ్‌పంత్‌ను కుల్దీప్ డకౌట్ చేసాడు. డేవిడ్ మిల్లర్ 27 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టు స్కోరును 200 దాటించాడు.మోహిత్‌శర్మ వేసిన ఇన్నింగ్స్ చివరిబంతిని స్టాండ్స్‌లోకి పంపించడంతో పంత్‌సేన ఢిల్లీముందు 209 పరుగుల టార్గెట్ ఉంచింది.

# బెట్టింగ్ యాప్‌ల విచారణలో కీలక మలుపు

## నిందితులుగా యాప్‌ల యజమానులు.. సెలబ్రిటీల విచారణకు సన్నాహాలు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌ల విచారణ కీల క మలుపు తిరిగింది. ఈ కేసులో ఇప్పటి వరకు యూట్యూ బ ర్లతో పాటు సినీ తారలు, టివి నటు లపై కేసులు నమోదు చేసిన పోలీసులు ఈ విషయంలో తాజాగా మరో అడుగు ముందుకు వేసి యాప్‌ల యజమానులను కూ డా నిందితుల జాబితాలో చేర్చారు. ఈ కేసులో సెలబ్రిటీలుగా వున్న వారిని వరుసగా విచారించేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. అయితే న్యాయపరంగా సమస్యలు రాకుండా వుండేందుకు కొందరిని సాక్షులుగా పరిగణించాలని భావిస్తున్నట్లు తెలిసింది. బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం దేశంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

దేశ వ్యాప్తంగా ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేసిన బెట్టింగ్ యాప్‌లపై కఠిన చర్యలకు సిద్ధపడ్డ పోలీసు శాఖ సోమవారం నాడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసుకు సంబంధించి మొదట పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కూ ట్యూబర్లతో పాటు టివి యాంకర్లపై కేసు నమోదవడం తెలిసిందే.

అ నంతరం సైబరాబాద్ పరి ధిలోని మియాపూర్‌లో సినీ తారలతో పాటు సెలబ్రిటీలపైనా కేసులు నమోదవడం విదితమే. దీనికి సంబంధించి రెండు పోలీసు స్టేషన్ల నుంచి కొందరికి నోటీసులు జారీ కాగా ఇందులో కొందరు విచారణకు హాజరయ్యారు. మరికొందరు పత్తా లేకుండా పోగా ఇంకొందరు విచారణకు సమయం కోరారు. అయితే బెట్టింగ్ యాప్‌ల బా ధితుల ఫిర్యాదుల మేరకు యాప్‌ల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు పోలీసు శాఖ నిర్ణయించింది.

మొదటి దఫాగా 19 మంది యాప్‌ల యజమా నులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కం, ఏ 23 యోలో 247, ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్స్, తాజ్ 77, వివి బుక్, ధనిబక్ 365, మామ 247, తెలుగు 365, ఎస్ 365, జై 365, జెట్ ఎక్స్, పరిమ్యాచ్, తాజ్ 777 బుక్, ఆంధ్రా 365 బెట్టింగ్ యాప్‌లపై కేసులు నమోదు చేసిన పో లీసులు వీటి యజ మానులను నిందితులుగా చేర్చారు. వీరందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

**సెలబ్రిటీల విచారణకు సన్నాహాలు.. ముందుగా నోటీసులు**

ఇదిలావుండగా బెట్టింగ్ యాప్‌ల గోల్‌మాల్‌లో ఆరో పణలు ఎదుర్కొంటున్న సినీ ప్రముఖులు, సెల బ్రిటీలను విచారించేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. ముందుగా వీరికి నోటీసులు జారీచేసి ఆ తరువాత విచారణకు పిలవాలని పోలీసులు భావిస్తున్నారు. అదేపనిగా యాప్‌ల గురించి ప్రచారం చేసే యూట్యూబర్లు కాకుండా నాలుగైదేళ్ల క్రితం ప్రచారంచేసి, ఆ తరువాత మిన్నకున్న సెలబ్రిటీలను మాత్రం సాక్షులుగా పరిగణించాలని పోలీసులు యోచిస్తున్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తేయండి

## స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 24:** సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. ఇదిలా ఉండగా, ఇప్పటివరకు తనని సస్పెండ్ చేస్తూ బులెటిన్ ఎందుకు ఇవ్వలేదని ఎంఎల్ఎ జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీకి రావొద్దు అనడానికి ఎలాంటి పరిమితి ఉందని, తనని సస్పెండ్ చేసినట్లు బులెటిన్ ఇస్తే తాను రాను అని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ ఎంఎల్ఎ జగదీశ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఏ కారణంతో నన్ను సస్పెండ్ చేశారని, వారం నుంచి ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదన్నారు. అసెంబ్లీ ఇష్టారాజ్యంగా నడుస్తోందని, పద్ధతి ప్రకారం నడవట్లేదని, రాజ్యాంగం విలువలు, నిబంధనలు లేకుండా అసెం బ్లీ నడుస్తోందని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. సస్పెండ్ చేశారో లేదో ఇప్పటికీ ఆధారాలు లేవని, ఇప్పటికే సభాపతిని రెండు సార్లు కలిసి విజ్ఞప్తి చేశానని, ప్రభుత్వ అరాచకత్వానికి పరాకాష్టలా కనిపిస్తోందని ధ్వజమెత్తారు. సస్పెన్షన్ బులెటిన్ ఇవ్వాలని, లేకుంటే సభాపతిని కలుస్తానని వివరించారు. తాను కోర్టుకు పోతానన్న భయంతో బులెటిన్ ఇవ్వడంలేదని మండిపడ్డారు. మంత్రులు జవాబివ్వలేక పోవడంతోనే ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారని జగదీశ్ రెడ్డి చురకలంటించారు. దావత్‌లకు కూడా మంత్రులు ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని, నిన్న జానారెడ్డి ఇంట్లో జరిగిన దావత్‌కు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెలికాప్టర్లలో వెళ్లారని తెలిపారు.



సోమవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను వినతిపత్రం ఇస్తున్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

# నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్షలు

## ఏప్రిల్ నెలాఖరులో ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు నేటి(మంగళవారం మార్చి 25)తో ముగియనున్నాయి. మూల్యాంకనాన్ని ఏప్రిల్ 10లోపుగా ముగించుకొని.. నెలాఖరులో ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు కసరత్తు చేస్తోంది. ప్రధాన పరీక్షలు ఈ నెల 20తో ముగియగా.. ఆ తరువాత నుంచి ఒకేషనల్, బ్రిడ్జికోర్సుకి సంబంధించిన పరీక్షలు కొనసాగుతున్నాయి. నేటితో మొత్తం ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి. సోమవారం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1, జియోగ్రఫీ-1 పరీక్షలు జరిగాయి.

# గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలి

## హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన అభ్యర్థులు

## 4 వారాలకు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లి బాలారిష్టాలను తొలగించుకొని.. కేసులను తప్పించుకొని గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మెయిన్స్ ఫలితాలను వెల్లడించింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. అయితే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల నేపథ్యంలో జవాబు పత్రాలను తిరిగి రీవాల్యుయేషన్ చేయించాలని కోరుతూ కొందరు అభ్యర్థులు సోమవారం హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలపై పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మెయిన్స్ పేపర్ వాల్యుయేషన్ సరిగా జరగలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. 18 పేపర్లు ఉంటే కేవలం 12 మంది నిపుణులతోనే వాల్యుయేషన్ జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగితే సరైన నిపుణులతో వాల్యుయేషన్ చేయించలేదని అభ్యర్థుల తరపున కోర్టుకు తెలిపారు. తెలుగు మీడియం అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయినట్టు అభ్యర్థులు పిటిషన్‌లో తెలిపారు. ఒక్క నిపుణుడితోనే తెలుగు, ఇంగ్లీష్ మీడియం పేపర్లు దిద్దించారని.. దీంతో నాణ్యతలో లోపం ఉందని పేర్కొన్నారు. పిటిషనర్ వాదనలు విన్న అనంతరం హైకోర్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి)కి నోటీసులు జారీ చేసింది. 4 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని టిజిపిఎస్‌సిని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేస్తూ హైకోర్టు ధర్మాసనం కేసును వాయిదా వేసింది.

# గ్రామీణ క్రికెట్ అభివృద్ధే లక్ష్యంగా టిడిసిఎ కృషి

## ఎంపి వద్ది రాజు రవిచంద్ర

**హైదరాబాద్ (శంషాబాద్), మార్చి 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామీణ క్రికెట్ అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) చేస్తున్న కృషిని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. ఎన్నో ఏళ్లగా గ్రామీణ క్రికెటర్ల అభ్యున్నతి కోసం కష్టపడుతున్న టీడీసీఏ వ్యవస్థాపక చైర్మన్, శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి సేవలను రవిచంద్ర ప్రశంసించారు. సోమవారం శంషాబాద్‌లోని తొండుపల్లిలో అమెరికా అండర్17 యూత్ అకాడమీ జట్టు తో టీడీసీఏ నిర్వహిస్తున్న వన్డే టోర్నమెంట్‌ను రవిచంద్ర ప్రారంభించారు. ఈ టోర్నీలో ఏవైసీఏ జట్టుతో పాటు తెలంగాణ రూరల్ రైజర్స్, పాంథర్స్, వారియర్స్ టీమ్‌లు పాల్గొంటున్నాయి. తొలుత కొద్దిసేపు సరదాగా క్రికెట్ ఆడిన రవిచంద్ర ఆతర్వాత టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ క్రికెట్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్న టీడీసీఏను రాష్ట్రంలోని క్రికెట్ ప్రేమికులందరూ ఒక తాటిపైకి వచ్చి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉన్నారని, వారిని వెలుగులోకి తీసుకురావాలంటే ఇలాంటి టోర్నీలు సాధ్యమైనన్ని ఎక్కువ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. టీడీసీఏ ఈ బాధ్యతను భుజానికెత్తుకోవడం గ్రామీణ క్రికెటర్లకు శుభపరిణామం అన్నారు. అనంతరం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రికెటర్ల ఆశయాలు, ఆకాంక్షలు ముందుకు తీసుకెళ్లగలిగేది టీడీసీఏ మాత్రమేనని అన్నారు. హైదరాబాద్ కాకుండా మిగిలిన తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా టీడీసీఏకు బీసీసీఐ గుర్తింపు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయమై బీసీసీఐతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవైసీఏ అధ్యక్షుడు కొలిపాక అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తతలకు దారితీసిన వైద్యఆరోగ్య శాఖ కమిషనరేట్ ముట్టడి

## వందలాది ఆశా వర్కర్ల అరెస్టు, వివిధ పోలీసుస్టేషన్‌లకు తరలింపు



ఆశావర్కర్లను అరెస్టు చేస్తున్న పోలీసులు


**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 24, ప్రభాతవార్త:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిర్వహించిన సోమవారం ఉద్రిక్తతలకు దారితీసింది. ఆశాల డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఆశాలు బయలుదేరి నగరంలోని కోఠి వైద్యఆరోగ్య శాఖ కమిషనర్ డైరెక్టర్ కార్యాలయం ముట్టడికి వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తీవ్ర నిర్బంధకాండను ప్రయోగించి ముందస్తుగానే ఆశాలను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. అయినా పోలీస్ నిర్బంధాలను ఛేధించి వేల మంది ఆశాలు డైరెక్టర్ ఆఫీస్ ప్రధాన గేట్ వద్ద బైఠాయించారు. వందలాది మంది పోలీసులు అడ్డుకొని అక్రమ అరెస్టులు చేశారు. మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులు ఆశాలను కొట్టి, గాయపరచి బలవంతంగా వ్యానుల్లో కుక్కారు. ఈ సందర్భంగా జయమ్మ అనే ఆశా వర్కర్ స్పృహ తప్పి పడిపోయినా పోలీసులు కనికరించలేదు. అనేకమంది కాళ్ళు, చేతులకు గాయాలయ్యాయి. ఆశాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా ప్రవర్తించింది. ఈ అరెస్టులు, తోపులాటల్లో రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి మని, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, సిఐటియు హైదరాబాద్ సౌత్ అధ్యక్షురాలు మీనా, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలాదేవి, హేమలత, గంగమణి, సావిత్రి, మేడ్చల్ జిల్లా రుక్మిణీ, నిజామాబాద్ జిల్లా నూర్జహాన్, హైదరాబాద్ జిల్లా సిఐటియు నాయకులు మహేందర్ తో పాటు వందలాది మందిని అరెస్టులు చేసి ఉస్మానియా యూనివర్సిటీ, కాచిగూడ, నారాయణగూడ, సుల్తాన్‌బజార్, అంబర్‌పేట పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు. ఈ అరెస్టులను నిరసిస్తూ పోలీస్ స్టేషన్ల ముందు కూడా ఆశాలు నిరసనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన వారిని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు, డి.జి. నర్సింహారావు, కోట రమేష్, పైళ్ళ ఆశయ్య తదితర రాష్ట్ర నాయకులు సందర్శించారు. అరెస్ట్ అయిన వారిని వెంటనే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు.

**ఆశా వర్కర్ల అరెస్టు అక్రమం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

**హైదరాబాద్, మార్చి 24, ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపిన ఆశా వర్కర్లనను అరెస్టు చేయడం అక్రమమని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. వారి న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆ తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు రు.18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి అమలు చేయాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తయినవారికి ప్రమోషన్ సౌకర్యం కల్పించాలన్నారు. వెంటనే ఆశా వర్కర్లతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

# సమగ్రమైన పారిశ్రామిక విధానం రూపొందించాలి: కూనంనేని

**హైదరాబాద్,మార్చి 24,ప్రభాతవార్త:** రాష్ట్రానికి సమగ్రమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలని సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో సోమవారం పరిశ్రమలు, వాణిజ్యం, పురపాలక, పట్టణాభివృద్ధి, సాంఘిక, గిరిజన, బిసి, మైనార్టీల సంక్షేమం, సమాచార సాంకేతిక, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం పద్దులపై జరిగిన చర్చలో కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు దృష్టి అంతా హైదరాబాద్ కేంద్రకరిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇతర జిల్లాల్లో స్థానికంగా ఉన్న విస్తారమైన వనరులు, ఖనిజాలు, పంటలు ఆధార పరిశ్రమలు ఏర్పాటు చేయడంలేదన్నారు. వివిధ జిల్లాల్లో ఉన్న వనరులను ప్రభుత్వంఅధ్యయనం చేసి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం జిల్లాలో పాత బొగ్గు గనుల్లో నిల్వలు తగ్గిపోతున్న క్రమంలో కొత్తవాటిపై దృష్టి సారించాలన్నారు. బయ్యారంలో విస్తృతంగా ఐరన్ ఓర్ ఉందని, అక్కడ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్దఎత్తున చర్చ జరగడం, ఏర్పాటుకు కేంద్రం సైతం సుముఖత వ్యక్తం చేయడం, రాష్ట్ర విభజన సమయంలో ఈ అంశాన్ని సైతం పొందపర్చినప్పటకీ ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఐటి రంగంలో శ్రమ దోపిడి శ్రమ దోపిడి ఎక్కడో లేదని, సాఫ్ట్ రంగంలో మన కళ్ల ముందే అది జరుగుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు.



**సూర్యాపేట జిల్లాకు కమ్యూనిస్టు నేత ధర్మభిక్షం పేరు పెట్టాలి**

సమాజంలోని అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపి, కమ్యూనిస్టు దిగ్గజం బొమ్మగాని ధర్మబిక్షం పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలా వీలుకానిపక్షంలో ఏదైనా ప్రాజెక్టుకు ధర్మభిక్షం పేరు పెట్టాలని సోమవారం శాసనసభలో సూచించారు. నల్లగొండ జిల్లా తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అయితే అందులో పాల్గొన్న నాయకులకు ధర్మ భిక్షం ప్రేరణ అని కూనంనేని గుర్తు చేశారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్



బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద, సంజయ్

# కెసిఆర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

**హైదరాబాద్,మార్చి 24,ప్రభాతవార్త:** కేంద్రమంత్రి బండి సంజయ్ మా పార్టీ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఆధారాలు లేకుండా తీవ్ర ఆరోపణలు చేశారని మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మరో ఎమ్మెల్యే సంజయ్‌తో కలిసి మాట్లాడారు. బాధ్యతగల పదవిలో ఉండి కేసీఆర్ పట్ల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆవాఖ్యలు పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. బీజేపీ అధ్యక్ష పదవి పోటీ నెలకొన్న నేపథ్యంలో ఆపదవి దక్కించుకోవడం కోసమే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారని కేపీ వివేకానంద ఆరోపించారు. హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి ఈ వ్యాఖ్యలు చేయడం ఆ పదవిని కించపరిచేలా ఉందని బండి సంజయ్ మానసిక పరిస్థితి సరిగా లేదని విమర్శించారు. బండి సంజయ్‌కి దమ్ముంటే హైదరాబాద్‌కు ఒక నేషనల్ పార్క్ తీసుకురావాలని.. తెలంగాణకు నిధులు తీసుకురావాలని సూచించారు. ఆదమ్ము, ధైర్యం లేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

**కెసిఆర్‌కు మాట్లాడే ముఖం లేదు: విప్ ఆది శ్రీనివాస్**

అసెంబ్లీలో మాట్లాడేందుకు కెసిఆర్‌కు ముఖం లేదని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. ప్రతిపక్ష నేత పదవి క్యాబినెట్ పదవి కాదా? అని ప్రశ్నించారు. ఒకరు పింక్ బుక్, ఒకరు బ్లాక్ బుక్, మరొకరు రెడ్‌బుక్‌లో రాసుకొంటున్నాం అంటున్నారని, ప్రజలు రేవంత్‌రెడ్డి పేరును కెసిఆర్ గుండెల్లో రాశారన్నారు. కెసిఆర్ కుటుంబంలోని నలుగురు తప్ప, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.

**నోటికొచ్చినట్టు మాట్లాడటం సరికాదు: విప్ అడ్లూరి**

కెటిఆర్ నోటికొచ్చినట్టు బాధ్యతరాహిత్యంగా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంఎల్ఎ, విప్ అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడితే మంచి పద్ధతి కాదని సూచించారు.



**వాస్తవాలు భయటపడతాయని భయమా? ప్రభుత్వంపై బిజెపి ఎమ్మెల్యేల ఫైర్**

కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మొన్న కురిసిన అకాల వర్షం వల్ల అనేక మంది రైతులు నష్టపోయారని అన్నారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తుంటే.. వారి మీదకు బాంబులు తీసుకొచ్చినట్లు అడ్డుపడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వైఫల్యాలు, వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయనే భయంతో ప్రభుత్వం కనిపిస్తోందని విమర్శించారు.

# ఉపాధి హామీ దిమ్మెకూలి బాలుడి మృతి

**పరిగి/కుల్కచర్ల, మార్చి 24, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం అల్లాపూర్ తండాలో విషాదం చోటుచేసుకుంది. అంగన్వాడి భవనానికి ఆనుకొని ఉన్న ఉపాధి హామీ దిమ్మె కూలి విస్లావత్ సాయి (4) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అదే తండా కు చెందిన విస్లావత్ లక్ష్మణ్ దంపతుల కుమారుడైన సాయి, ఆదివారం సెలవు రోజు ముగించుకుని హుషారుగా అంగన్వాడి కేంద్రానికి వెళ్లి, ఆడుకుంటూ దిమ్మెకు తగలడంతో తలకు బలమైన గాయాలై విగత జీవిగా మారడంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటన జరగగానే పరిగి ప్రభుత్వాసుపత్రికి బాలుడిని తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో బాలుడి తల్లిదండ్రులు బోరున విలపించారు. కుటుంబసభ్యులు శోకసంద్రం లో మునిగి పోయారు. తాండా ప్రజలు మాట్లాడుతూ ఉపాధి హామీ దిమ్మె ప్రమాదకరంగా ఉందని పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి, అధికారులకు ఫిర్యాదు చేశామని, అయినా పట్టించుకోలేదని, మరమ్మత్తులు చేసినా ఈరోజు సంఘటన జరిగేది కాదని వారు వాపోయారు. అధికారుల నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి చెందాడని , అధికారులు తమకు న్యాయం చేయాలని కుటుంబీకులు తాండా ప్రజలు కోరుతున్నారు.

**ఎమ్మెల్యే టి.రామ్మోహాన్‌రెడ్డి ప్రగాఢ సంతాపం**

మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ద్వారా ఫోన్ లో వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బాలుడి మృతి , తనకు తీవ్ర మనోవేదన కలిగించిందని అనుకోకుండా జరిగిన సంఘటనకు బాధ్యత వహించి కుటుంబానికి ఆసరాగా అంగన్వాడీ ఉద్యోగం కల్పిస్తామని , కుటుంబీకులు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, అధికారులు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.

**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పరామర్శ**

తీవ్రంగా గాయపడిన బాలుడిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలియగానే అక్కడికి చేరుకున్న ఆయన ప్రభుత్వంపై తీవ్రంగా మండి పడ్డారు.. ముమ్మాటికి ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమేనని, బాలుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, న్యాయం చేయాలని కోరారు. తక్షణ సహాయంగా మృతి చెందిన బాలుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

# యువి క్రియేషన్స్ వరుణ్ తేజ్ షూటింగ్ షురూ

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఇండో కొరియన్ హారర్‌కామెడీ విటి15తో సర్ ప్రైజ్ చేయబోతున్నారు. వరుణ్ తేజ్ పుట్టినరోజున అనౌన్స్ చేసిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఎక్స్ యిటింగ్ పోస్టర్ చాలా క్యురియాసిటీని పెంచింది, థ్రిల్లింగ్, హిలేరియస్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని హామీ ఇచ్చింది. యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణంలో ఎస్ థమన్ సంగీతం అందించనున్న ఈ చిత్రం వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌గా కాబోతోంది. ఈ చిత్రం హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమంతో ఘనంగా ప్రారంభమైయింది. ఈ వేడుక అఫీషియల్‌గా ఈ ఎక్స యిటింగ్ ప్రాజెక్ట్‌కు నాంది పలికింది. పూజా కార్యక్రమంలో ప్రాజెక్ట్‌లోని టీం సభ్యులు పాల్గొన్నారు. ఈ యూనిక్ సినిమా టిక్ అడ్వంచర్‌ని ప్రారంభించడానికి సిద్ధంగా



ఉన్నారు. విటి15 రెగ్యులర్ షూటింగ్ కూడా హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరికొత్త పాత్రలో అలరించబోతున్నారు. ఈ హిలేరియస్ అడ్వంచరస్ మూవీకి సంబధించిన మరిన్ని అప్‌డేట్స్ ని మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు. ఈ సినిమా ఎమోషన్స్, థ్రిల్స్ రోలర్ కోస్టర్ రైడ్‌గా ఉండబోతోంది.తారాగణం: వరుణ్ తేజ్
సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: మేర్లపాక గాంధీ
నిర్మాతలు: యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: ఎస్ థమన్
పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# 'ఓ భామ అయ్యో రామ' టీజర్ విడుదల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఓ భామ అయ్యో రామ. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్)



ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఎంటర్‌టైన్ చేయనున్న ఈ చిత్రం టీజర్‌ను సోమవారం విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి మాట్లాడుతూ, ప్రదీప్ నాకు స్నేహితుడు. సుహాస్‌కు నేను అభిమానిని. మంచి కథలను ఎంచుకుని చేస్తాడు. ఆయన హీరో అనగానే ఈ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాను. దర్శకుడు తొలి సినిమా దర్శకుడిగా చేయలేదు. ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా చేశాడు. మాళవిక అభినయం బాగుంటుంది ఈ సినిమాలో. తప్పకుండా ఈ సినిమా విజయం సాధిస్తుంది అనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత హరీష్ మాట్లాడుతూ, ఈ సినిమా చేసిన నా టెక్నిషియన్స్, ఆర్టిస్ట్‌లు ఎంతో సపోర్ట్ చేసి మంచి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చారు. బెస్ట్ క్వాలిటీ సినిమా ఇవ్వబోతున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. హీరోయిన్ మాళవిక మాట్లాడుతూ, ఈ సినిమాపై నాకు చాలా నమ్మకం ఉంది. నాకు తెలుగులో ఓ మంచి సినిమాతో అడుగు పెడుతున్నందుకు ఆనందంగా ఉంది. తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది అన్నారు. రామ్ గోదాల మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి సినిమా తీయాలనే కల ఉంటుంది. దర్శకుడిగా తన పేరును వెండితెరపై చూసుకోవాలని ఉంటుంది. ఈ రోజు నేను దర్శకుడి నా పేరు చూసుకోవడానికి కారణం హీరో సుహాస్. నిర్మాత హరీష్ కథ చెప్పగానే క్వాలిటీగా తీద్దామని చెప్పాడు. ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు.రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ, దర్శకుడు రామ్ నాకు ఎప్పట్నుంచో తెలుసు. చెప్పిన వెంటనే నాకు లవ్‌స్టోరీ ఎందుకు అన్నాను. కానీ కన్విన్స్ చేశాడు. ఈ చిత్రంలో సాంగ్స్ చాలా బాగుంటాయి. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా చాలా క్వాలిటీగా సినిమాను తీస్తున్నాడు. సినిమాలో ప్రతి సన్నివేశం కొత్తగా ఉంటుంది. లవ్‌స్టోరీ కొత్తగా ఉంటుంది. పాటలు చాలా బాగుంటాయి తప్పకుండా సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్పిరిట్ మీడియా ప్రవీణ్, ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి, ఆదిత్య మ్యూజిక్ నిరంజన్, మణికందన్, సుహాస్ మెహిన్, సాత్విక్ తదితరలు పాల్గొన్నారు. టీజర్‌ను గమనిస్తే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది.

# 'ఆదిత్య 369' రీరిలీజ్

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' మళ్లీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమాను 4కె డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో మరింత అధునాతనంగా మళ్ళీ ప్రేక్షకులకు అందిస్తున్నారు. శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, నంద మూరి బాలకృష్ణ శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా రెండు విభిన్న పాత్రల్లో అద్భుతంగా నటించారు. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. ఇప్పటి టెక్నికల్ హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా రీరిలీజ్‌కి సిద్ధమైంది. చక్కని థియేటర్లు లభించడంతో, ముందుగా అను



కున్న ఏప్రిల్ 11న కాకుండా ఏప్రిల్ 4వ తేదీనే రీ రిలీజ్ చేయాలని నిర్ణయించాం అన్నారు.

# ఫుల్ కామెడీ మూవీ 'మ్యాడ్ స్క్వేర్'

బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందుతోన్న మ్యాడ్ స్క్వేర్ కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. మార్చి 28న విడుదల కానున్న మ్యాడ్ స్క్వేర్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా మీడియాతో ముచ్చటించిన మ్యాడ్ గ్యాంగ్ నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

**మీ ముగ్గురి కాంబినేషన్ బాగుంది. ఇతర సినిమాల్లో కూడా కలిసి నటిస్తారా?**
**రామ్ నితిన్:** మ్యాడ్ అనేది మాకు ఎంతో స్పెషల్ మూవీ. మ్యాడ్ వరకే ఆ ప్రత్యేకత ఉంటే బాగుంటుంది అనిపిస్తుంది. **సంగీత్ శోభన్:** ఇప్పటిదాకా అయితే దాని గురించి ఆలోచించలేదు.

**ఈ చిత్రానికి మెయిన్ హీరో ఎవరంటే ఏం చెప్తారు?** వినోదమే ఈ సినిమాకి మెయిన్ హీరో. ఆ వినోదమే మ్యాడ్ స్క్వేర్ ని నడిపిస్తుంది.



**మ్యాడ్ స్క్వేర్‌తో ఎంత మ్యాడ్ క్రియేట్ చేయబోతున్నారు?**
**రామ్ నితిన్:** మ్యాడ్‌తో పోలిస్తే మ్యాడ్ స్క్వేర్ లో కామెడీ ఎక్కువ ఉంటుంది. ఈసారి అశోక్(నార్నె నితిన్), మనోజ్(రామ్ నితిన్) పాత్రలు కూడా ఎక్కువ వినోదాన్ని పంచుతాయి. ప్రేక్షకులు ఈ కామెడీని బాగా రిసీవ్ చేసుకుంటారని నమ్ముతున్నాము.

**మ్యాడ్ స్క్వేర్ కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?** **రామ్ నితిన్:** మ్యాడ్ నా మొదటి సినిమా. ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారు అనే భయం కాస్త ఉండేది. మ్యాడ్ స్క్వేర్‌కి ఎలాంటి భయం లేదు. చాలా కాన్ఫిడెంట్‌గా చేశాము. దాంతో పర్ఫామెన్స్ ఇంకా బెటర్‌గా వచ్చింది. **నార్నె నితిన్:** మ్యాడ్ లో ప్రతి పాత్రకు ఒక ట్రాక్ ఉంటుంది. నా పాత్ర మొదట కాస్త సీరియస్‌గా ఉంటుంది. చివరికి వచ్చేసరికి మిగతాపాత్రల్లాగా కామెడీ చేస్తుంటాను. ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్‌లో పూర్తి కామెడీ పాత్రలో కనిపిస్తాను. అందుకు తగ్గట్టు నన్ను నేను మలుచుకున్నాను.

# 'కన్నప్ప'తో శివభక్తుడిగా మారిపోయా..

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై డా.మంచు మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీని ఏప్రిల్ 25న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ లో భాగంగా రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీం పాల్గొంది.

ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ, 'నేను మామూలుగా ఆంజనేయ స్వామి భక్తుడ్ని. కానీ కన్నప్పతో ప్రయాణం ప్రారంభం అవ్వడంతో శివ భక్తుడిగా మారిపోయాను. కన్నప్ప సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రభాస్ పాత్రను ఎంత ఊహించుకున్నా.. అంతకు మించి అనేలా ఉంటుంది. కన్నప్ప ప్రయాణంలో నేను ఎంతో నేర్చుకున్నాను. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా కన్నప్ప భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది' అని అన్నారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ, 'కన్నప్ప లాంటి గొప్ప చిత్రంలో ఓ మంచి పాత్రను



వేయడం నా అదృష్టం. ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతకు థాంక్స్. మా అందరి కెరీర్ కన్నప్పకి ముందు.. కన్నప్పకి తరువాత అన్నట్టుగా మారుతుంది. నా బర్త్ డే సందర్భంగా కన్నప్పను రిలీజ్ చేస్తున్నారు. విష్ణు నటన చూసి అంతా ఫిదాఅవుతారు. మైండ్ బ్లోయింగ్ అనేలా సినిమా ఉంటుంది' అని అన్నారు. రఘుబాబు మాట్లాడుతూ, "కన్నప్ప'లాంటి చిత్రంలో నటించే అవకాశం రావడమే అదృష్టం. కన్నప్ప సినిమా అద్భుతంగా వచ్చింది. విష్ణు బాబు ఈ చిత్రంతో మరో స్థాయికి వెళ్తారు. కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న రాబోతోంది. అందరినీ మెప్పించేలా ఈ మూవీ ఉంటుంది' అని అన్నారు. ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ,'2015లోనే విష్ణు ఈకన్నప్ప కథను అనుకున్నారు. 2016 జనవరిలో నేను శ్రీ కాళ హస్తికి వెళ్లి శివుడ్ని దర్శించుకున్నాను. ఆ శివుడే నన్ను ఈ ప్రాజెక్ట్‌లోకి పంపించాడు. అదే శివ లీల. మహాభారతం సీరియల్‌ను అందరూ ప్రేమించారు.

# సంతోష్ ఫిల్మ్ బ్యానర్‌పై 'అభినవ్'

ఆదిత్య, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్ వంటి సందేశాత్మక బాలల చిత్రాలతో పసి మనసుల్లో మంచి నాటే ప్రయత్నం చేసి ఎంతోమంది పిల్లల, తల్లి దండ్రుల ప్రశంసలతో పాటు జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ బ్యానర్‌పై రూపొందిస్తున్న మరో బాలల చిత్రం అభినవ్. ఈ చిత్రంలో సమ్మెటగాంధీ, సత్యఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాను చిల్డ్రన్స్ డే సందర్భంగా నవంబర్ 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శక, నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, మన సమాజానికి జాఢ్యంలా పట్టుకున్న డ్రగ్స్ భూతం విద్యార్థులనూ వదలడం లేదు. డ్రగ్ మాఫియా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మన దేశాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోంది. ఇందులో అంతర్జాతీయ కుట్రకోణం కూడా ఉండొచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మాఫియా బాగా పెరిగింది. స్వాతంత్ర్య సమరయోధుడైన తన తాతయ్య నారాయణరావు స్ఫూర్తితో అభినవ్ అనే సాహస బాలుడు ఈ గంజాయి మాఫియా ఆట ఎలా కట్టించాడు అనేది ఈ చిత్రంలో చూడబోతున్నారు. తన స్నేహితులతో కలిసి అభినవ్ చేసిన సాహసాలు ఆకట్టుకుంటాయి. తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత సమాజం కోసం సినిమా వాళ్లు చిన్న వీడియో చేయాలని కోరారు. నేను డ్రగ్స్ రహిత సమాజం కోసం నా వంతుగా ఈసినిమాను నిర్మించి దర్శకత్వం వహించాను. డ్రగ్ మాఫియా మన గ్రామీణ ప్రాంతాల్లోనూ బాగా విస్తరించింది. ఎన్ సీసీ, స్కౌట్స్, యోగ, ధ్యానం నేర్చుకోవడం ద్వారానే పిల్లలు ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండగలరు. మన దేశం ఆర్థికంగా వెనక బాటుకు పిల్లల్లో అక్షరాస్యత లేకపోవడం కూడా కారణం. పిల్లలను బాగా చదివించడం





ద్వారా మన దేశాన్ని అగ్రగామిగా నిలపవచ్చు. ఇలాంటి అంశాలన్నీ అభినవ్ చిత్రంలో చూపిస్తున్నాం. ఈ సినిమాను త్వరగా పూర్తి చేసి నవంబర్ 14న చిల్డ్రన్స్ డే సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. అభినవ్ చిత్రాన్ని విద్యార్థులకు చూపించడం ద్వారా వారిలో మంచి ఆలోచనలు కలిగించి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా చేయాలని ప్రయత్నిస్తున్నాం.



దక్షా నాగర్కర్ నయా లుక్

# 'హిట్: ది థర్డ్ కేస్' నుంచి మెలోడీ సాంగ్

నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ హిట్:ది థర్డ్ కేస్‌లో హిట్ ఆఫీసర్‌గా ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. టీజర్ నాని క్యారెక్టర్‌ని ఫెరోషియస్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. ఈ చిత్రానికి డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. వాల్ పోస్టర్ సినిమా, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ సినిమా మ్యూజికల్ జర్నీ ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ రిలీజ్ చేయడంతో ప్రారంభమైయింది. మెలోడీ మాస్ట్రో మిక్కీ జె మేయర్ జంట నాని, శ్రీనిధి శెట్టిల అందమైన ప్రేమ ప్రయాణాన్ని ప్రజెంట్ చేసే రొమాంటిక్ బల్లాడ్‌ను కంపోజ్ చేశారు. నాని ప్రారంభంలో ఇంటెన్స్, దూకుడు స్వభావం వ్యక్తి. శ్రీనిధి రాకతో సాఫ్ట్‌గా మారుతాడు. సాంగ్ ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా వుంది. లీడ్ పెయిర్ ఎమోషన్‌ని బ్యూటీఫుల్‌గా చూపించింది. సిద్ శ్రీరామ్ మ్యాజికల్ వోకల్స్ పాటకు మరింత మ్యాజిక్‌ని యాడ్ చేసింది. నూతన మోహన్ వోకల్స్ సాంగ్‌కు కంప్లీట్ నెస్ తీసుకొచ్చింది. లిరిక్ రైటర్ కృష్ణకాంత్ భావోద్వేగాలను అందంగా పొయిటిక్‌గా ఎక్స్ ప్రెస్ చేసే సాహిత్యం రాశారు. బీచ్ లీడ్ పెయిర్



ప్రేమకు సాక్షిగా కనిపించడం అద్భుతంగా వుంది. తుపాకీ ఆకారంలో బ్రిడ్జ్, వంతెన చివర్లో గులాబీ డిఫరెంట్ వ్యక్తిత్వాలకు మెటాఫర్‌గా నిలిచింది. నాని శ్రీనిధికి దగ్గరగా రావడం, ముద్దు పెట్టిన రొమాంటిక్ గెస్చర్‌లో సాంగ్‌కి ఫినిషింగ్ ఇవ్వడం మెమరబుల్‌గా వుంది. నాని, శ్రీనిధి శెట్టిల కెమిస్ట్రీ అద్భుతంగా వుంది. పరిణతి చెంది ప్రేమకథను ప్రజెంట్ చేసింది. మ్యూజికల్ కంపోజిషన్, వోకల్స్, మరపురాని సాహిత్యంతో "ప్రేమ వెల్లువ" చార్ట్‌బస్టర్ సంచలనంగా మారడానికి అవసరమైన అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి.

# 'రాబిన్‌హుడ్' ప్రిరిలీజ్, ట్రైలర్ లాంచ్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించింది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు.ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిధి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్‌చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రిరిలీజ్ ఈవెంట్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. రాబిన్‌హుడ్ ప్రిరిలీజ్ అండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. గత 15ఏళ్లుగా మీరందరూ చూపిస్తున్న ప్రేమకి, సపోర్ట్‌కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మైత్రీ మూవీ మేకర్స్ కి, హీరో నితిన్‌కి, డైరెక్టర్ వెంకీ, శ్రీలీలకి థాంక్యూ. రాబిన్‌హుడ్‌తో తెలుగు ఇండస్ట్రీలోకి రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాల్లో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నాను అన్నారు. హీరో నితిన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఆర్ డైరెక్టర్ రామ్ కుమార్, ఎడిటర్ కోటి, డిఓపి సాయి శ్రీరామ్ ఈ ముగ్గురు చాలా అద్భుతమైనటువంటి వర్క్ ఇచ్చారు. జీవీ ప్రకాష్ కుమార్ వండర్ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఆల్రెడీ సాంగ్స్ పెద్ద హిట్ అయ్యాయి. బీజీఎం అదిరిపోతుంది. సినిమా చూస్తున్నప్పుడు మీరే చెప్తారు. మా సినిమాలో నటించిన అందరి ఆర్టిస్టులకి థాంక్యూ సో మచ్. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. మార్చి 28న మీరు చూస్తారు. ఇది నాకు శ్రీలీలకి సెకండ్ మూవీ. ఫస్ట్ సినిమా పెద్దగా ఆడలేదు. ఈ సినిమా డెఫినెట్‌గా ఆడుతుంది. మా ఇద్దరికీ హిట్ పెయిర్ అనే పేరు వస్తుంది. ఈ సినిమా అందరూ ఎంజాయ్ చేస్తారు. కేతిక తన ప్రజెన్స్‌తో సర్ప్రైజ్ సాంగ్‌ని మరో లెవల్‌కి తీసుకెళ్ళింది అన్నారు. హీరోయిన్ శ్రీల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మార్చి 28న మా సినిమా వస్తుంది. మీరందరూ మనస్ఫూర్తిగా ఆదరించాలని కోరుకుంటున్నాను. మైత్రి మూవీ మేకర్స్ నా హోం బ్యానర్ లా అయింది. నవీన్‌కి రవికి ధన్యవాదాలు అన్నారు డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నితిన్ అన్న నాకు ఫ్యామిలీ పర్సన్. నేను ఆయన దిల్ సినిమాకి ఫ్యాన్‌ని. ఆయన అ ఆ సినిమాకి అసోసియేట్‌గా పని చేశాను మేము ఇద్దరం కలిసి భీష్మ లాంటి సూపర్ హిట్ తీశాం. భీష్మ తర్వాత ఈ సినిమాని చేసాం. ఈ సినిమాని ఇంత గ్రాండ్‌గా చేసామంటే కారణం నవీన్ రవి అన్నారు. కేతిక శర్మ మాట్లాడుతూ, డేవిడ్ వార్నర్‌తో స్టేజ్‌ని షేర్ చేసుకోవడం డ్రీమ్ ట్రూ మూమెంట్. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన నిర్మాతలు రవి నవీన్‌కి థాంక్యూ సో మచ్ డైరెక్టర్ వెంకీ చాలా సపోర్ట్ చేశారు. శేఖర్ మాస్టర్ అద్భుతంగా కొరియోగ్రఫీ చేశారు. నితిన్ స్క్రీన్ ప్రజెన్స్ మైండ్ బ్లోయింగ్. శ్రీలీల వెరీ బ్యూటిఫుల్ పర్సన్ ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు.



# ఆకతాయిలపై ధైర్యంగా..



ఆకతాయి చేయి పట్టుకున్నాడు ఎలా తప్పించుకోవాలి? కిడ్నాప్‌కి ప్రయత్నిస్తే ఎదుర్కోవడమెలా? మెడలో గొలుసు లాగితే ఏం చేయాలి... ఇలా ఎన్నింటికో సమాధానం చూపిస్తోంది 'ఆద్య' విద్యార్థినులు అకృత్యాలు, ఈవ్‌టీజింగ్ వంటి వాటినుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో ఈ కార్యక్రమం ద్వారా సిద్ధం చేస్తున్నారు శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు. ఈ పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అలాంటివారికి వేధింపులు అడ్డుగా నిలవకూడదు అనే ఉద్దేశంతో తీసుకొచ్చిందే 'ఆద్య' కార్యక్రమం. మహిళా దినోత్సవం సందర్భంగా అమ్మాయిల్లో ఆత్మ స్థైర్యం నింపడం, ఆత్మరక్షణ పద్ధతులు నేర్పడం ఈ కార్యక్రమ ఉద్దేశం. నెలరోజులపాటు జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేలా ఎస్పీ రత్న శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆత్మరక్షణే కాదు, మహిళా సాధికారత సవాళ్లు, వాటిని అధిగమించడం, ప్రేమ, వ్యామోహాలు, సోషల్ మీడియా వంటి వాటికి ఆకర్షితులు కాకుండా. జాగ్రత్తపడటం ఇలా ఎన్నో అంశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. టీనేజీలో శారీరకంగా, మానసికంగా వారిలో మార్పులొస్తాయి. ప్రపంచం అద్భుతంగా తోస్తుంది. ఆ ఆకర్షణల బారినపడితే వెనకపడటం ఖాయం. అపాయాలు ఎదురయ్యే అవకాశాలూ ఎక్కువ. అందుకే ఈ సమయంలో, తప్పటడుగు వేయకుండా, ప్రమాదాల బారిన పడకుండా ఎలా అప్రమత్తంగా ఉండాలో కూడా చెబుతున్నాం. బాల్యవివాహాల వల్ల నష్టాలు, అఘాయిత్యాలు జరిగినప్పుడు ఎలా ఎదుర్కొవాలి, ఆపదవేళ ఎవరిని సంప్రదించాలి వంటివీ చెబుతున్నాం. వీటివల్ల స్వీయరక్షణపై అవగాహన వస్తుంది, చాలావరకూ నేరాలకూ అడ్డుకట్ట వేయగలం అంటున్నారు. □

# పాతికేళ్లుగా వ్యాధితో పోరాటం చేస్తూ..



చీకటి సొరంగం చివర వెలుతురు ఉన్నట్లే.. జీవితంలో కష్టాల వెంటే సుఖాలు వస్తుంటాయి. అందుకే కష్టాలకు కుంగిపోకుండా.. సానుకూల దృక్పథంతో ముందుకు సాగినప్పుడే జీవితాన్ని సార్థకం చేసుకోగలమంటోంది పరమేశ్వరి త్యాగరాజన్. ప్రాణాంతకమైన 'తలసేమియా మేజర్' ఆరోగ్య సమస్యతో బాధపడుతోన్న ఆమె.. శారీరకంగా, మానసికంగా, ఎమోషనల్‌గా పడని కష్టమంటూ లేదు. ఈ కష్టాలే తనను ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేంత దృఢంగా మార్చాయేమో అంటోందామె. పట్టుమని 18 ఏళ్లైనా బతకడమే గొప్ప విషయం అనుకున్న పరమేశ్వరి.. పాతికేళ్లుగా ఈ వ్యాధితో పోరాటం చేస్తోంది. తన జీవితానికంటూ ఓ సార్థకత ఉండాలన్న లక్ష్యంతో ప్రస్తుతం ఇదే వ్యాధిపై అందరిలో అవగాహన పెంచుతోంది. పరమేశ్వరిది తమిళనాడులోని తిరుచిరాపల్లి. ఆమె తల్లిదండ్రులకీ తలసేమియా ఉంది. దీంతో ఇదే వ్యాధితో పుట్టిన ఆమె అన్నయ్య పుట్టిన మూడు నెలలకే చనిపోయాడు. మరోవైపు పరమేశ్వరి మేన మామ కూడా ఇదే వ్యాధితో కన్నుమూశాడు. ఇలా తన కుటుంబంలో వంశపారం పర్యంగా ఉన్న ఈ అరుదైన వ్యాధి పరమేశ్వరికీ వచ్చింది. దీంతో నెలకోసారి రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ వ్యాధి కారణంగా తన బాల్య మంతా ఆస్పత్రుల చుట్టూ తిరగడంతోనే సరిపోయిం దంట. "రోజు తలసేమియా కారణంగా చిన్నతనంలో తరచుగా జబ్బు పడేదాన్ని. ఈ విధంగా ఒకట్రెండు చిన్న చిన్న సర్జరీలయ్యాయి. గుండె గురించి పేపర్లో చదివారు. ఇలాంటి అనారోగ్యాల కారణంగా స్కూల్‌కి వెళ్లలేకపోయారు. నా తోటి అందరూ ఆడుకుంటూ, చదువుకుంటూ జీవితాన్ని ఆస్వాదిస్తూంటే.. నేమో ఆస్వాయంగా ఉన్నప్పుడే. 18 ఏళ్లకు మించి బతకాల్సిన విషయం అందులో ఉంది.. ఇక శారీరకంగా ఎదుగుదల లేకపోవడం తో నన్ను చూసి అందరూ హేళన చేసేవారు.. ఇది నా మనసును మరింత కుంగదీసింది.



**వ్యాధిపై అవగా!** జీవితంపై ఆశను వదులుకొని చావు కోసం ఎదురుచూస్తోన్న పరమేశ్వరికి చూస్తుండగానే 18 ఏళ్ల నిండాయి. దీంతో ఆమె జీవితంపై తిరిగి ఆశలు రేకెత్తాయి. ఇన్నాళ్లూ ఏ చదువుకైతే దూరమైందో దానిపై దృష్టి పెట్టాలనుకుంది. ఈ విధంగానే ట్యూషన్లు పెట్టుకొని పదో తరగతి పూర్తిచేసిన పరమేశ్వరి.. ప్రస్తుతం స్థానిక యూనివర్సిటీలోనే డిగ్రీ చదువుతోంది. 18 ఏళ్ల నిండగానే జీవితంపై నాలో కొత్త ఆశలు చిగురించాయి. దేవుడు ప్రసాదించిన ఈ కొత్త జీవితాన్ని అనుక్షణం ఆస్వాదించాలన్న నిర్ణయానికొచ్చాను. ఈ ఆలోచనతోనే ముందుగా నన్ను నేను అంగీకరించా.. ఆ తర్వాత చదువుపై దృష్టి పెట్టా. కాస్త కుదురుకున్నాక నా జీవితానికంటూ ఓ సార్థకత ఉండాలని సంకల్పించుకున్నా. ఇలా ఆలోచిస్తున్నప్పుడే తలసేమియా బాధితుల్లో ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచాలన్న ఐడియా తట్టింది. అనుకున్నదే తడవుగా దీని గురించిన వీడియోలు రూపొందించడం మొదలు పెట్టా. ఈ వ్యాధి ఉన్న వాళ్ళు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? జీవిత భాగస్వామికి ఉంటే పిల్లలపై అది ఎంత వరకు ప్రభావం చూపుతుంది? డాక్టర్ చెకప్స్, చికిత్సలు.. ఇలా ప్రతి అంశంపై విడివిడిగా వీడియోలు రూపొందించి నా యూట్యూబ్ ఛానల్ 'పరము థాట్స్' లో పోస్ట్ చేసేదాన్ని. వీటికి మంచి స్పందన వచ్చింది. వ్యాధితో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రులు నాకు ఫోన్ చేసి వారి సందేహాలు తీర్చుకునే నా అనుభవా లను వారితో పంచుకుంటూ వారిలో ధైర్యం నింపేదాన్ని.. అంటూ చెప్పుకొచ్చింది పరమేశ్వరి.

**అసంతృప్తిగా ఉంది!** అటు యూట్యూబ్, ఇటు సోషల్ మీడియాలో తలసేమియా వ్యాధిపై అవగాహన కల్పించే వీడియోలను పోస్ట్ చేస్తూ ఎంతోమందిలో జీవితం పట్ల ఆశను రేకెత్తిస్తోన్న పరమేశ్వరి... కొన్నిసార్లు బాధితుల అవసరార్థం రక్తాన్ని కూడా సేకరించి అందుబాటులో ఉంచుతోంది.. తలసేమియా బాధితులు తరచూ రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ కోరికనే నేను నెలకోసారి రక్తమార్పిడి చేయించుకుంటున్నా. నాది "O+ve" బ్లడ్ గ్రూప్ కావడంతో సుల భంగా దొరుకుతుంది. అదే ఇతర బ్లడ్ గ్రూప్ వారికి ఈ వెసులుబాటు ఉండక పోవచ్చు. అలాంటి వాళ్ల కోసం దాతల్ని వెతికి వారికి సంబంధించిన సమాచా రాన్నీ అందించా. ఇలా ఎదుటివారికి సహాయం చేయడంలో ఎంతో సంతృప్తి దొరుకు తోంది. ప్రస్తుత ఆరోగ్య పరీక్షలు, మందులు, డాక్టర్ సలహాలు, కఠినమైన ఆహార నియమాలు.. ఇవన్నీ పాటిస్తూనే.. జీవితాన్ని ఆస్వాదిస్తున్నా.. వీలు చిక్కినప్పుడల్లా మీతో కలిసి పర్యటనలకు వెళ్తున్నారు. మన జీవితంలో మనకు న్నవి రెండే రెండు దారులు. ఒకటికష్టంతో కూడుకున్నది. రెండోది సానుకూల దృక్పథంతో నిండింది.. కాస్త ఆలస్యంగానైనా నేను రెండో దారిని ఎంచుకోవచ్చు.. బహుశా ఈ సంతోషం, సంతృప్తి నా ఆయుష్షును పెంచుతున్నాయేమో అనిపిస్తోంది.. అంటూ తన మాటలతోనూ అందరిలో స్ఫూర్తి నింపుతోంది తలసేమియా వారియర్. ప్రస్తుతం ఈ వ్యాధికి సంబంధించిన వీడియోలే కాదు. బ్యూటీ, ఫ్యాషన్, లైఫ్ స్టైల్, వినోదం.. వంటి అంశాల పైనా వీడియోలను రూపొందించి యూట్యూబ్‌లో పోస్ట్ చేస్తోంది పరమేశ్వరి. ప్రస్తుతం ఆమె యూట్యూబ్ ఛానల్‌కు 1.7 లక్షల మందికి పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. "Inspire Award" కూడా అందుకుందామె. □

# రోజూ మస్కారా వాడాల్సొస్తే ?



**కనురెప్పల్ని తీర్చిదిద్దుకోవడానికి చాలామంది మస్కారా వాడడం తెలిసిందే. అయితే రోజూ దీన్ని వాడడం వల్ల ఇందులోని రసాయనాలు కనురెప్పల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటునా నిపుణులు. ఒకవేళ వాడాల్సి వస్తే ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు.**

✦ కనురెప్పలకు పోషణనందించడానికి, అవి పొడిబారకుండా చేయడానికి మస్కారా పెట్టుకునే ముందు మస్కారా ప్రైమర్ అప్లై చేసుకోవడం మంచిది. ఫలితంగా రెప్పలు ఒత్తుగా, అందంగా కనిపిస్తాయి.

✦ ఫార్మాల్డి హైడ్, సింథటిక్.. వంటి రసాయనాలు/పదార్థాలు ఉపయోగించి తయారు చేసిన మస్కారాలు అస్సలు వాడకూడదు.

✦ సాధారణంగా మేకప్ ఉత్పత్తుల్ని ఏడాదికోసారి మార్చాల్సి ఉంటుంది. అదే మస్కారానైతే నెలలకోసారి మార్చమంటున్నారు నిపుణులు. అందుకే కొనే ముందే అవి ఎప్పుడు తయారయ్యాయి.. వాటి గడువు తేదీ ఎప్పటి వరకు ఉంది.. వంటి విషయాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించాల్సి ఉంటుంది.

✦ కనురెప్పలు ఒత్తుగా పెరగాలన్నా, మస్కారా ప్రభావం వాటిపై పడకుండా ఉండాలన్నా.. ఆహార నియమాల్లోనూ పలు మార్పులు చేసుకోవాలి. ఈ 'డి', 'ఇ'విటమిన్లు అధికంగా లభించే చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు.. ఎక్కువగా తీసుకోవాలి.



✦ మస్కారా కండిషనర్లు కూడా ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిలో నాణ్యమైనది. ఏంచుకుంటే కనురెప్పల్ని తేమగా ఉంచుకోవచ్చు.. ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.

✦ కేవలం మస్కారా మాత్రమే అప్లై చేసుకున్నప్పటికీ రాత్రి పడుకునే ముందు తొలగించు కోవడం మర్చిపో వద్దు. అలాగే మస్కారా బ్రష్లను కూడా వాడిన ప్రతిసారి శుభ్రం చేయాల్సిందే! ఇదేం పెద్ద పని' కాదు.. సింపుల్ గా వాటిని టిష్యూతో తుడిచేస్తే సరిపోతుంది. □

# తందూరీ చికెన్ మసాలా



మాంసాహార ప్రియులకు 'తందూరీ చికెన్' మహా ఇష్టమైన వంటకం. అందులోకి అవసర మయ్యే మసాలాను బయట కొనడం పరిపాటి. నిజానికి ఆ పొడర్ని ఇంట్లోనే చేయొచ్చు. అందుకుని ఎండు మిరప కాయలు 4, కాశ్మీరీ రెడ్ చిల్లీ 8,



ధనియాలు + టేబుల్‌స్పూన్‌లు, కసూరి మెంతి, జీలకర్ర, సోంపు 2 టేబుల్‌స్పూన్ల చొప్పున, డ్రై జింజర్ పౌడర్ 2 చెంచాలు, మిరియాలు, లవంగాలు, ఆంచూర్ పౌడర్, గార్లిక్ పౌడర్ చెంచా చొప్పున, పసుపు అర చెంచా, యాలకులు 12, నల్లజాతి 3 యాలకులు 2, దాజికాయ ముక్కల చెక్క, అంగుళం 4 ముక్కలుగా తీసుకోవాలి. వీటి పసుపుల్లో, పౌడర్లను పక్కనుంచి.. తక్కినవి దొరగా వేయించి చల్లారాకు, గ్రైండ్ చేయాలి. అందులో పౌడర్లను కలిపి.. తడి లేని పొడి సీసాలో భద్రం చేసుకోవాలి ఈ కొలతల ప్రకారం ఇంకొంచెం ఎక్కువ మోతాదులో చేసుకోవచ్చు. కానీ మరీ ఎక్కువ చేస్తే సువాసన తగ్గుతుంది కనుక ఐదారుసార్లకు సరిపోయేంత ఉత్తమం. □

# ఎక్కువ కాలం నిల్వవుంచితే ?

మనం రోజూ వంట చేసు కుంటాం. కానీ వచ్చిన చిక్కేమిటంటే. కొన్ని పదార్థాలు మిగిలిపోతుంటాయి. వాటిని పడేయలేక ఫ్రిజ్లో పెట్టిస్తాం. కానీ రిఫ్రిజిరేటర్ని వీలైనంత తక్కువ వాడమంటు న్నారు. ఆరోగ్య నిపుణులు. ఇంకా ఏం చెబుతున్నారంటే...

✦ పండ్లు, కూరగాయలు తాజాగా ఉన్నవి చూసి కొనండి. ఎక్కువ కొని ఫ్రిజ్‌లో ఉంచారంటే అందులో ఉండే పోష కాలు తగ్గి పోతాయి.



✦ వండినవి తాజాగా తినడం ఉత్తమం. మిగిలిన కూరలను మర్నాడు తింటే పరవాలేదు. మూడు రోజులు గనుక నిలవుంచా రంటే అది విషతుల్యమవుతుంది. మసాలా కూరలు, సలాడ్స్ మరీ ప్రమాదం.

✦ పాలు, చీజ్ లాంటి హై ప్రోటీన్ ఉన్న పదార్థాలకు చేరు తుంది. అందువల్ల వాటిని వెంటనే ఉపయోగించాలి.

✦ చేపలు, రొయ్యలు, పచ్చి మాంసం లాంటివి నిలవుంచి తినడం వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం ఉంది. ✦ అన్నం, పాస్తా, దుంపలు ఫ్రిజ్‌లో పెట్టకూడదు. ✦మర్నాడు పని సులువవు తుందని కూరగాయలను కట్ చేసి ఫ్రిజ్‌లో ఉంచినా నిల్వ చేరుతుంది.

✦ ఒకేసారి పనైపోతుంది కదాని ఎక్కువ పరిమాణంలో కూరగాయలు, పండ్లు కొనకుండా అవసరమైన వాటిని కొనడం.. అలాగే ఎంత ఖర్చవుతుందో అంచనా వేసి వంటచేయడం అలవాటు చేసుకుంటే పండ్లూ పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచనవసరం ఉండదు. □

# తల్లులకు అది అపోహే !



చాలా మంది తల్లులకి పిల్లల్ని చైల్డ్‌హోం వదిలేసి ఉద్యోగానికి వెళ్లాలంటే గిల్టీగా అనిపిస్తుంట పిల్లలు సరిగా ఎదగరేమో, నేనే దగ్గరుండి చూసుకోవాలేమో అని అపోహ పడుతుంటారు. దాంతో మూడు నాలుగేళ్ల వచ్చేవరకూ వాళ్లే చూసుకుంటూ ఉంటారు. అయితే, తోహోకు యూనివర్సిటీ తాజా అధ్యయనం ప్రకారం...

మూడేళ్లలోపు పిల్లల్ని చైల్డ్‌హోంలో ఉంచడం వాళ్లలో కమ్యూనికేషన్, వ్యక్తిగత, సామాజిక, ఫైన్ మోటార్ స్కిల్స్ వంటివి పెరిగాయట. ఇలా ఉన్న పిల్లలతో పోలిస్తే, చైల్డ్‌హోం పిల్లలకి కమ్యూనికేషన్, వ్యక్తిగత సామాజిక నైపుణ్యాలు అధికంగా ఉన్నాయట. వాళ్లమీద వాళ్లకు నియంత్రణ, కోఆర్డినేట్ చేసుకునే తత్వం ఎక్కువట. కాబట్టి, తల్లులు ఎలాంటి ఆందోళన, అపరాధ భావం లేకుండా కెరియర్ని నిర్మించుకోవచ్చు. □

# ఇళ్ళలో గులాబీ పెంపకం

✦. పువ్వుపూయగానే బాగా విచ్చుకొన్న తరువాత పువ్వును పువ్వును కోసి జానెడు వరకు కొమ్మలని కత్తిరించేయండి. ✦ ఉల్లిపొట్టు, బంగాళాదుంప పొట్టు సిగరెట్‌పీకలు ఎక్స్‌పైర్ అయిన మందులు మొక్కచుట్టూ వేయండి. టీ పొడి, కాఫీ పొడికూడా గులాబీమొక్కలకు మంచి ఎరువు ✦. నెలకి ఒక్కసారి మొక్కకు జానెడు వెడల్పులో రోజ్‌మిక్స్ చల్లండి. ✦. పండిన, ఎండిన ఆకులను కొమ్మలను తుంచేయండి. మొక్కఎంత గుబురుగా ఉంటే అంత ఎకునకవగా పూలు పూస్తాయి. □

# బెల్లాన్ని వీటితో కలిపి తీసుకుంటే ..



జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారా? అయితే బెల్లం తినాల్సిందే! మలబద్ధకం వేధిస్తోందా? దానికి బెల్లమే పరిష్కారం. నెలసరి నొప్పులతో సతమతమవుతున్నారా? బెల్లం ఉందిగా! ఇలా చెప్పుకుంటూ పోతే బెల్లం తింటే నయం కానీ అవరోగ్యమంటూ ఉండదంటే అది అతిశయోక్తి కాదు.

అయితే ఈ బెల్లాన్ని నేరుగా కంటే, కొన్ని పదార్థాలతో కలిపి తీసుకుంటే దాని సుగుణాలు రెట్టింపవుతాయంటున్నారు పోషకాహార నిపుణులు, ఆయా ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో బెల్లం మరింత ప్రభావవంతంగా పని చేస్తుంది. అజీర్తి దగ్గర్నుంచి ఆకలిని అదుపు చేసే దాకా, నెలసరి సమస్యల్ని తగ్గించడం దగ్గర్నుంచి చనుబాలు ఉత్పత్తి చేసేదాకా.. ఇలా ప్రతి ఒక్కటి బెల్లంతో ముడిపడి ఉంటుందట. ఈ రకమైన బెల్లాన్ని ఏయే పదార్థాలతో కలిపి తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయో తెలుసుకుందాం..

క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం.. వంటి ఎన్నో ఖనిజాలు, బికాంప్లెక్స్, 'సి', 'డి 2,' వంటి విటమిన్లు నిండిన బెల్లాన్ని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఈ భావన బీపీని అదుపు చేయడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం, నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం కలిగించ డం, రక్తహీనతను తగ్గించడం.. ఇలా బెల్లం చేసే మేలు ఎంతో!

**ఇలా తీసుకుంటే ప్రయోజనకరం !**



**బెల్లం +నెయ్యి ...** ఈ రెండూ కలిపి తీసుకుంటే మలబద్ధకం నుంచి విముక్తి పొందచ్చు.

**బెల్లం +ధనియాలు:** నెలసరి సమయంలో అధిక రక్తస్రావం నుంచి విముక్తి పొందచ్చు. నెలసరి నొప్పుల్నీ తగ్గించుకోవచ్చు. స్పాటింగ్ మాత్రమే అవుతోందని బాధపడే వారికి ఆ సమస్య తగ్గి ఎప్పటిలాగే పిరియడ్స్ ప్రారంభమవుతాయి.

**బెల్లం + సోంపు ..** నోటి దుర్వాసనను దూరం చేసుకోవచ్చు. దంతాలపై పాచి పేరుకుపోకుండా జాగ్రత్తపడచ్చు.

**బెల్లం + మెంతులు :** జుట్టు ఆరోగ్యం రెట్టింపనవుతుంది. కుదుళ్ల దృఢంగా మారతాయి. తెల్ల జుట్టు రాకుండా జాగ్రత్త పడచ్చు.

**బెల్లం + గోంద్ :** ఎముకల్ని దృఢంగా చేయడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ చక్కగా ఉపకరిస్తుంది. అలాగే పాలిచ్చే తల్లులు తీసుకుంటే చనుబాలు పుష్కలంగా ఉత్పత్తవుతాయి.

**3. బెల్లం +అలీవ్ గింజలు :** మనం తీసుకునే ఆహారంలోని ఫోలికామ్లం, ఐరన్‌ను శరీరం త్వరగా గ్రహించేందుకు ఈ ఫుడ్ కాంబినేషన్ తోడనపడుతుంది. ఇక చర్మంపై ఏరనపడిన పిగెనమంటేషన్‌ని తగ్గించడంతో పాటు జుట్టు పెరుగుదలకూ దోహదం చేస్తుంది.



**బెల్లం +నువ్వులు :** దగ్గు, జలుబు, ఫ్లూ.. వంటివి దరిచేరకుండా కాపాడుతుంది.

**బెల్లం +పల్లీలు ...** శరీరంలో సత్తువను పెంచడానికి, ఆకలిని అదుపు చేయ డానికి, ఆహారపు కోరికల్ని తగ్గించడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ అద్భుతంగా పని చేస్తుంది.

**బెల్లం + పసుపు ..** ఈ రెండూ కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

**బెల్లం + శొంఠి పొడి :** జ్వరం నుంచి త్వరగా కోలుకోవడానికి, శరీరంలోని వాపు తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది. □

# తెలుసుకుందాం..

వృత్తికోసం వ్యక్తిగత జీవితంలో రాజీ పడాల్సిందేనా' అనే ప్రశ్న తరచూ మహిళల్ని అడుగుతుంటారు. మగవాళ్లని అడగరు. ఎవరైనా ఈ విషయంలో కొన్ని త్యాగాలు చేయాల్సిందే. అయితే అవి సాధారణమే అనుకోవాలి. తప్ప అపరాధ భావనలో ఉండకూడదు. మహిళల్లో ఈ భావన ఎక్కువ. మగవాళ్ల వృత్తిరీత్యా కొద్ది రోజులు ఇంటికి దూరంగా ఉన్నా, ఆలస్యంగా వచ్చినా పట్టించుకోరు. కానీ ఇవే విషయాల్లో మహిళలు అపరాధ భావనతో ఉంటారు. దీన్ని వీడాలి. □

# విశ్వజనీన ప్రేమ

ఆధ్యాత్మికం

తన వద్దకు ఎవరైనా వచ్చి సన్యాసం స్వీకరిస్తానంటే రమణ మహర్షి ప్రోత్సహించే వారు కాదు.


'సన్యాసం అంటే సర్వం వదిలేయడం కాదు, సమస్తాన్నీ ప్రేమతో హృదయానికి హత్తుకోవడం' అని చెప్పేవారు. వ్యక్తిత్వాన్ని పరిత్యజించడమే సన్యాసం అని హితవు పలికేవారు.



ఒకసారి ఓ ఉద్యోగి మహర్షిని కలిసి సన్యాసం తీసుకుంటానన్నాడు. రమణులు 'సన్యాసమంటే ఇల్లు వదిలి పోవడం కాదు. ముందు నీ బాధ్యతలు నిర్వర్తించు' అని చెప్పడంతో అతను తిరిగాడు. తర్వాత అక్కడున్న వారిని ఉద్దేశించి సర్వసంగ పరిత్యాగమంటే బంధాల్ని తెంచుకోవడం, మమకారాల్ని, వాంఛల్ని తుంచేసు కోవడం అని బోధించారు. గుండు చేయించు కొని, కాషాయం ధరించడం సన్యాసం కాదని, అహంకారాన్ని వదిలిపెట్టడం దాని లక్ష్యమని రమణులు వివరించారు. సంసారాన్ని వదిలి కాషాయం కట్టడం కన్నా, ప్రేమతో ప్రపంచాన్ని తనలోకి తీసుకోవడం చాలా ఉత్తమం అన్నది రమణ మహర్షి మాట. మమకారం, అహం, ద్వేషం, కోరికలు.. ఇలా నిషేధం వదిలిపెట్టినవారు ప్రపంచంలో లీనమై ఉంటారు. వారు తమ ప్రేమను విశ్వ ప్రేమగా విస్తృత పరచి, సమస్త ప్రపంచాన్ని ప్రేమతో హృదయానికి హత్తుకుంటారు. రమణులు చెప్పిన విశ్వజనీన ప్రేమ ఇదే. □

# మహిళ రక్షాభరణం

ఏ పక్కనుంచి ఏ ప్రమాదం పొంచి ఉందో తెలియని రోజులివి. అందుకే మనల్ని మనం కాపాడుకునేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. దానికోసం బ్యాగుల్లో పెప్పర్ స్ప్రేలు, చిన్నచిన్న ఆయుధాల్ని తీసుకెళ్తుంటాం. కానీ విపత్కర పరిస్థితుల్లో మన బ్యాగుల్లో ఉన్న వస్తువుల్ని తీసే సమయం ఉంటుంది. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన గాడ్జెట్స్ ఇవి..



**ఓపెన్ పాయింట్ రింగ్స్ :** మహిళల రక్షణ కోసం మార్కెట్లోకి వచ్చిన సెల్ఫ్ డిఫెన్స్ ఆయుధాల్లో ఇదీ ఒకటి. వజ్రం, స్టీల్, మెటల్‌తో వీటిని తయారుచేస్తున్నారు. చూడటానికి వజ్రపుటుంగరంలానే ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో దాడికి ప్రయత్నించే వ్యక్తిని పిడికిలి బిగించి గుద్ది పట్టు విడిపించుకునేందుకు ఇవి సహాయపడతాయి.



**నింబ్ రింగ్స్ ...** మంచి ఫ్యాషన్ లుక్‌ని ఇస్తాయీ రింగ్స్. వీటి అడుగు భాగంలో సెన్సార్ బటన్ ఉంటుంది. ప్రమాదకర పరిస్థితుల్లో దాన్ని మూడుసార్లు టచ్ చేస్తే.. అలారం మోగుతుంది. కావాల్సిన వాళ్లకి అలర్ట్‌నూ పంపిస్తుంది. దీనిలో జీపిఎస్ ట్రాకర్ కూడా ఉంది.

**స్మార్ట్ లాకెట్..** సిల్వర్ రాగి రంగుల్లో చూడముచ్చటగా ఉండే



ఫ్యాషన్ చైన్స్ ఇవి. అవసరమైనప్పుడు లాకెట్‌ను టచ్‌చేస్తే చాలు. అలారం, అలర్ట్ జీపిఎస్ అన్నీ యాక్టివేట్ అవుతాయి. □

# ముంబై ఇండియన్స్ పడి లేచేనా?



## కెప్టెన్స్ మారినా మారని అదృష్టం

## 13 సీజన్లుగా ఫస్ట్ మ్యాచ్‌లో ఓటమి

## అయినా 5 సార్లు టైటిల్ కైవసం

**న్యూఢిల్లీ:** ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) చరిత్రలో ముంబై ఇండియన్స్ ఇండియన్ అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటి. ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ఈ జట్టుకు తొలి మ్యాచ్‌లో మాత్రం ఓడిపోవడం అలవాటుగా మారింది. ప్రస్తుత ఐపిఎల్ 2025, 18వ సీజన్‌లోనూ అదే సీన్ రిపీట్ అయింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఓటమిపాలైంది. దీంతో గత 13 సీజన్లుగా తొలి మ్యాచ్‌లో ఓడిపోయే పరంపర కొనసాగుతోంది. 2013 నుంచి ముంబై ఇండియన్స్ ఏ ఐపిఎల్ సీజన్‌లోనూ తొలి మ్యాచ్‌లో గెలవలేదు. చివరిసారిగా 2012లో తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది. అయినప్పటికీ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకొనిన ఐదు సార్లు టైటిల్ గెలుచుకుంది. ఈ 13 సీజన్లలో ముంబై ఇండియన్స్ ముగ్గురు కెప్టెన్లను మార్చింది. అయినా ఫలితం మాత్రం మారలేదు. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్లుగా ఉన్నా, తొలి మ్యాచ్‌లో విజయం సాధించలేకపోయారు. ఈ నెల 23న చెన్నైతో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో ముంబై తొలుత బ్యాటింగ్ చేసి 155 పరుగులు చేసింది. ముంబై బ్యాటింగ్ లైనప్ విఫలమైంది. చెన్నై బౌలర్ నూర్ అహ్మద్ 4 వికెట్లు తీశాడు. రచిన్ రవీంద్ర (65 నాటౌట్) రాణించడంతో చెన్నై విజయం సాధించింది. రుతురాజ్ గైక్వాడ్ (53) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై రికార్డ్ ఐపిఎల్‌లో అత్యధిక సీజన్లలో తొలి మ్యాచ్‌లో ఓడిన రికార్డు ముంబై పేరిట ఉంది. అయితే, ఇలా తొలి మ్యాచ్‌లో ఓడిపోయినా. ఆ తర్వాత పుంజుకుని ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2013, 2015, 2017, 2019, 2020లలో టైటిళ్లను ముంబై ఇండియన్స్ సాధించింది. ఆ సమయాల్లో కూడా ఐపిఎల్‌లో జరిగే తొలి మ్యాచ్‌లో ఓటములే ఎదురయ్యాయి. అదే సంప్రదాయాన్ని ఈ ఐపిఎల్ 18వ సీజనులోనూ పునరావృతం కావడం ముంబై ఇండియన్స్ అభిమానులకు ఇది నిరాశ కలిగించే విషయమే అయినప్పటికీ, టోర్నమెంట్ ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. మరి ఈ సారి ముంబై ఇండియన్స్ జట్టు పరిస్థితి ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా తయారయింది.



### ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రి రేస్‌లో..

# విజేతగా ఆస్కార్ పియాస్ట్రి

### హామిల్టన్, లెక్‌లెర్క్, పియరీ గ్యాస్లీలపై అనర్హత వేటు

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది ఫార్ములావన్ సీజన్‌లో మెక్లారెన్ జట్టు అదరగొడుతోంది. ఈ సీజన్‌లోని తొలి రేసు ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్‌జట్టు డ్రైవర్ లాండో నోరిస్ విజేతగా నిలిచాడు. ఇక రెండో రేసు చైనా గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్ జట్టుకే చెందిన రెండో డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి టైటిల్ సొంతం చేసుకున్నాడు. షాంఘైలో జరిగిన ప్రధాన రేసును పోల్ పొజిషన్‌తో ఆరంభించిన 23 ఏళ్ల పియాస్ట్రి రేసు ముగిసే వరకూ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకున్నాడు. నిర్ణీత 56 ల్యాప్‌ల రేసును ఆస్ట్రేలియా జాతీయుడైన పియాస్ట్రి అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 30 నిమిషాల 55.026 సెకన్లలో ముగించి ఛాంపియన్‌గా అవతరించాడు. 2023లో మెక్లారెన్ జట్టు తరఫునే ఫార్ములా వన్‌లో అరంగేట్రం చేసిన పియాస్ట్రి వరుసగా మూడో ఏడాది అదే జట్టుతో ఉన్నాడు. గత ఏడాది హంగేరి గ్రాండ్‌ప్రి, అజర్ బైజాన్ గ్రాండ్‌ప్రిలలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న పియాస్ట్రి తాజా గెలుపుతో తన కెరీర్‌లో మూడో విజయాన్ని అందుకున్నాడు. మెక్‌లారెన్‌కే చెందిన లాండో నోరిస్ రెండో స్థానంలో నిలిచాడు. నోరిస్ 1 గంట 31 నిమిషాల 04.774 సెకన్లలో గమ్యానికి చేరాడు. ఫార్ములా వన్ రేసులో ఓవరాల్‌గా 1-2 స్థానాలు మెక్‌లారెన్ జట్టు డ్రైవర్లే సొంతం చేసుకోవడం ఇది 50వ సారి అయింది. మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానంలో నిలువగా, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇక ఫెరారీ జట్టు డ్రైవర్లు చార్లెస్ లెక్‌లెర్క్, లూయిస్ హామిల్టన్ వరుసగా ఐదు, ఆరు స్థానాల్లో నిలిచారు. అలాగే పియరీ గ్యాస్లీ (ఆల్పైన్) 11వ స్థానంలో నిలిచారు. అయితే సాంకేతిక కారణాలరీత్యా రేసు ముగిశాక ఈ ముగ్గురిపై అనర్హత వేటు వేశారు. లెక్‌లెర్క్ 10 పాయింట్లను, హామిల్టన్ 8 పాయింట్లను చేజార్చుకున్నారు. 11వ స్థానంలో నిలిచినందుకు గ్యాస్లీకి ఎలాంటి పాయింట్లు లభించలేదు. ఫార్ములా వన్ నిబంధనల ప్రకారం రేసు ముగిసిన తర్వాత డ్రైవర్ల కారు కనిష్ట బరువు 800 కేజీలు ఉండాలి. అయితే లెక్‌లెర్క్, హామిల్టన్, గ్యాస్లీల కార్ల బరువు 799 కేజీలు చూపించింది. దాంతో ఈ ముగ్గురిపై రేసు నిర్వాహకులు వేటు వేసి వారిఫలితాలను రద్దు చేశారు.

## ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో శ్రీనిధి డ్రా



**న్యూఢిల్లీ:** ఐ-లీగ్ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి డెక్కన్ ఫుట్బాల్ క్లబ్ (ఎఫ్సీ) జట్టు ఆరో డ్రా నమోదు చేసుకుంది. చర్చిల్ బ్రదర్స్ ఎఫ్సీ జట్టుతో పనాజీలో జరిగిన మ్యాచ్‌ను శ్రీనిధి డెక్కన్ ఎఫ్సీ జట్టు 1-1 గోల్స్‌తో డ్రా చేసుకుంది. ఇంటర్ కాశీ జట్టుతో జరిగిన గత మ్యాచ్‌లో స్టాపేజ్ టైమ్‌లో గోల్ సమర్పించుకొని గెలవాల్సిన మ్యాచ్‌ను శ్రీనిధి జట్టు డ్రాతో సరిపెట్టుకోగా, చర్చిల్ బ్రదర్స్ జట్టుతో స్టాపేజ్ టైమ్‌లో (90+11వ నిమిషంలో) గోల్ సాధించి ఓడిపోవాల్సిన మ్యాచ్‌లో డ్రాతో గట్టెక్కింది. స్టాపేజ్ టైమ్‌లో లభించిన పెనాల్టీ కిక్‌ను శ్రీనిది. డెక్కన్ జట్టు స్టార్ ప్లేయర్ డేవిడ్ కాస్టనెడా గోల్గా మలిచాడు. ఈ లీగ్‌లో టాప్ గోల్ స్కోరర్‌గా కొనసాగుతున్న కాస్టనెడాకిది 15వ గోల్ కావడం విశేషం. అంతకు ముందు 29వ నిమిషంలో పాపె గసామా చేసిన గోల్‌తో చర్చిల్ బ్రదర్స్ జట్టు 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక 13 జట్లు పోటీపడుతున్న ఈ ఐ-లీగ్‌లో శ్రీనిధి డెక్కన్ జట్టు 20 మ్యాచ్‌లు పూర్తిచేసుకుంది. ఇందులో 7 మ్యాచ్‌ల్లో గెలిచి, మరో 7 మ్యాచ్‌ల్లో ఓడి, ఇంకో 6 మ్యాచ్‌లను డ్రాగా ముగించి 27 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది. శ్రీనిధి హైదరాబాద్ జట్టు తమ తదుపరి మ్యాచ్ ఈనెల 30 గోకులం కేరళ ఎఫ్సీ జట్టుతో ఆడుతుంది.

### సెపక్ తక్రా వరల్డ్ కప్‌లో..

## భారత్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ సెపక్‌తక్రా ప్రపంచకప్ 2025 డబుల్స్ ఈవెంట్స్ విభాగంలో, భారత మహిళల జట్టు రజత పతకాన్ని గెలుచుకోవడం ద్వారా అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించింది. బీహార్ రాజధాని పాట్నాలో మయన్మార్ జట్టుతో జరిగిన గట్టి పోటీలో ఆ జట్టు స్వర్ణాన్ని కోల్పోయింది. సెపక్ తక్రా ప్రపంచ కప్‌లో ఉమెన్స్ డబుల్స్ ఫైనల్‌లో భారత మహిళల జట్టు రజతంతో సత్తా చాటింది. ఈ మ్యాచ్‌లో భారత్ 0-2 (9-15,9-15)తో మలేషియాచేతిలోఓడింది. 20 దేశాలు పోటీపడుతున్న ఈ టోర్నీలో మహిళల డబుల్స్ ఈవెంట్‌ను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. కాగా మొదటి ప్రయత్నంలోనే భారత జట్టు రజతం దక్కించుకోవడం విశేషం. పురుషుల డబుల్స్‌లోనూ భారత జట్టు కాంస్యం గెలిచింది. ఈ టోర్నీలో భారత జట్టు ఇప్పటికే ఒక రజతం, మూడు కాంస్యాలు సాధించగా మరో మూడు విభాగాల్లో పతకాలు దక్కించుకునే దిశగా ముందుకు సాగుతోంది.

ఇక మహిళల డబుల్స్ విభాగంలో జపాన్ మరియు ఇరాన్ సంయుక్తంగా కాంస్యం సాధించాయి. డబుల్స్ ఈవెంట్‌లో, భారత పురుషుల జట్టు మలేషియాతో కలిసి కాంస్య పతకాన్ని గెలుచుకోవడంలో విజయవంతమైంది. పురుషుల డబుల్స్ చివరి మ్యాచ్ థాయిలాండ్ మరియు మయన్మార్ మధ్య జరిగింది. పురుషుల డబుల్స్‌లో థాయిలాండ్ స్వర్ణం, మయన్మార్ రజత పతకం గెలుచుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్లు కూడా ఈ రోజే ప్రారంభమయ్యాయి. సెపక్ తక్రా యొక్క సాధారణ కార్యక్రమాలు రేపటి నుండి జరుగుతాయి. పాట్నా సెపక్ తక్రా ప్రపంచ కప్ 2025 మార్చి 25న ముగియనున్నాయి.

# న్యూజిలాండ్‌కే టి20 సిరీస్

## ఏకపక్ష పోరులో 115 తేడాతో పాకిస్తాన్‌పై గెలుపు



**న్యూఢిల్లీ:** టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ కైవసం చేసుకోగా, పాకిస్థాన్‌కు పరాభవమే ఎదురైంది. నాలుగో టి20లో పాకిస్తాన్ చిత్తుగా ఓడింది. న్యూజిలాండ్‌లోని మోంట్ మాంగనీలో ఏకపక్షంగా సాగిన పోరులో ఆతిథ్య న్యూజిలాండ్ 115 పరుగుల తేడాతో పాకిస్తాన్‌పై గెలుపొందింది. ఫలితంగా 5 మ్యాచ్‌ల సిరీస్‌ను న్యూజిలాండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 3-1తో సొంతం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఓపెనర్లు సీఫెర్ట్, అలెన్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. బౌలర్‌తో సంబంధం లేకుండా ఈ జోడీ ఎడాపెడా బౌండరీలతో చెలరేగడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఇన్నింగ్స్ ఆరంభ ఓవర్లో 2 సిక్సులు బాదిన సీఫెర్ట్, అబ్రార్ వేసిన నాలుగో ఓవర్లో 6, 4, 6 కొట్టాడు. దీంతో 4 ఓవర్లు ముగిసేసరికి న్యూజిలాండ్ 54 పరుగులు చేసింది. ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్ (22 బంతుల్లో 44; 3 ఫోర్లు, 4 సిక్సులు), ఫిన్ అలెన్ (20 బంతుల్లో 50; 6 ఫోర్లు, 3 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగారు. బ్రేస్‌వెల్ (26 బంతుల్లో 46 నాటౌట్; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా, మార్క్ చాప్‌మన్ (24; 2 ఫోర్లు, 2 సిక్సులు), మిచెల్ (29; 1 ఫోర్, 1 సిక్స్) ఉన్నంతసేపు దూకుడు కనబర్చారు. పాకిస్తాన్ బౌలర్లలో హారీస్ రవూఫ్ 3, అబ్రార్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో పాకిస్తాన్ పూర్తిగా తడబడింది. 16.2 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. మొత్తం జట్టులో అబ్దుల్ సమద్ (30 బంతుల్లో 44; 4 ఫోర్లు, 2 సిక్సులు), ఇర్ఫాన్ ఖాన్ (24; 4 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. గత మ్యాచ్ సెంచరీ హీరో హసన్ నవాజ్ (1), కెప్టెన్ ఆఘా సల్మాన్ (1), మొహమ్మద్ హారీస్ (2), షాదాబ్ ఖాన్ (1), ఖుష్దిల్ షా (6) విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ 4, ఫోల్క్స్ 3 వికెట్లు పడగొట్టారు. ఇక ఇరు జట్ల మధ్య నామమాత్రమైన చివరి టి20 ఈ నెల 26న వెల్లింగ్టన్‌లో జరుగుతుంది.

# ఐదేళ్లలో మూడో అతిపెద్ద వాణిజ్య దేశంగా భారత్



**న్యూఢిల్లీ, మార్చి 24:** వచ్చే ఐదేళ్లలో ప్రపంచ వాణిజ్య వృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని డిహెచ్ఎల్ ట్రేడ్ అట్లాక్ నివేదిక అభిప్రాయపడింది. ఈ సమయంలో ప్రపంచ వాణిజ్యంలో భారత వాటా 6 శాతానికి చేరుకుంటుందని, ఇది చైనా 12శాతం, యుఎస్ 10శాతం తర్వాత మూడో స్థానానికి చేరుకుంటుందని నివేదిక తెలిపింది. ప్రధానంగా భారత్‌తో పాటు వియత్నాం, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ లాంటి ఇతర అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థలతో పాటు అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ ప్రాధాన్యత వేగంగా పెరుగుతోంది. ఈ దేశాలు వేగవంతమైన, ఆర్థిక వాణిజ్యంలో మొదట 30 దేశాల జాబితాలో ఉంటాయని నివేదిక అంచనా వేసింది. మిగిలిన దేశాల కంటే భారత్ మరింత వేగవంతంగా మూడో అతిపెద్ద వాణిజ్య దేశంగా నిలవనుంది. ఇటీవలి సంవత్సరాల గణాంకాల ప్రకారం, 2024లో ప్రపంచ వ్యాప్తంగా 13వ అతిపెద్ద వాణిజ్య దేశంగా ఉన్న భారత్, 2019- 2024 మధ్య ప్రతి యేటా 5.2శాతం వాణిజ్య వృద్ధి రేటును నమోదు చేసింది. అదే సమయం లో ప్రపంచ వాణిజ్య వృద్ధి రేటు 2 శాతం కంటే ఎక్కువ కావడం విశేషం. ఆర్థికంగా భారత్ స్థిరంగా ఉండడం, అంతర్జాతీయంగా అనేక దేశాలతో భారత్ కలిగి ఉన్న నెట్‌వర్క్ కూడా ప్రపంచ వాణిజ్యంలో వాటా పెరుగుదలకు కారణమని నివేదిక పేర్కొంది. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, అమెరికా, చైనాలతో సన్నిహితంగా లేని దేశాలతో వాణిజ్యవాటా క్రమంగా పెరుగుతోంది. ఇది 2016లో 42శాతం నుంచి 2024లో 47శాతానికి చేరుకుందని నివేదిక వెల్లడించింది.

# వాణిజ్యం

## చిన్న విక్రేతలకు అమెజాన్ గుడ్‌న్యూస్..

**ముంబై, మార్చి 24:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ తమ వేదికపై ఉత్పత్తులు విక్రయించే చిన్న విక్రేతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. 135 కేటగిరీలకు చెందిన రూ.300 కంటే తక్కువ విలువ కలిగి 1.2 కోట్ల ఉత్పత్తులకు సెల్లర్ ఫీజును రద్దు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఏప్రిల్ 7నుంచి ఇది అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు తమ వేదికను ఉపయోగించుకొని ఉత్పత్తులు విక్రయించినందుకుగానూ సెల్లర్ల నుంచి అమెజాన్ కమీషన్ తీసుకుంటుంది. ఈ మొత్తం కేటగిరీని బట్టి 2 శాతం నుంచి 16శాతం వరకు ఉంటుంది. అమ్మకం ధర ఆధారంగా ఈ ఫీజును నిర్ణయిస్తుంటుంది. దీంతోపాటు వెయిట్ హ్యాండ్లింగ్, షిప్పింగ్ ఛార్జీలను కూడా అమెజాన్ తగ్గించింది. ఈజీ




షిప్, సెల్లర్ ఫ్లెక్స్ వంటి ఇతర ఫుల్‌ఫిల్‌మెంట్ ఛానెల్స్‌ద్వారా చేసే షిప్పింగ్ రేట్లను రూ.77 నుంచి రూ.65కి తగ్గించినట్లు అమెజాన్ తెలిపింది. వెయిట్ హ్యాండ్లింగ్ ఫీజును కూడా కేజీకి రూ.17 వరకు తగ్గిస్తున్నట్లు పేర్కొంది. సెల్లర్ ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ వస్తువులను షిప్పింగ్ చేసినప్పుడు రెండో వస్తువుపై 90శాతం మేర సెల్లింగ్ ఫీజును ఆదా చేసుకోవచ్చని అమెజాన్ ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త ఫీజు విధానంలో రెండు కొంటే 10 శాతం తగ్గింపు వంటి ఆఫర్లను ప్రకటించడం ద్వారా సెల్లర్లు ఎక్కువ ఆదా చేసుకోవడం వీలుపడుతుందని అమెజాన్ తెలిపింది. తక్కువ ధరకు, మరిన్ని ఉత్పత్తులను విక్రయించుకోవడానికి వీలుగా తమ వేదికను తీర్చిదిద్దే ఉద్దేశంతో ఫీజు విధానంలో మార్పులు చేపట్టినట్లు అమెజాన్ ఇండియా డైరెక్టర్ అమిత్ నందా తెలిపారు. చిన్న విక్రేతలకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. 2024 సెప్టెంబర్‌లోనూ 59 రకాల ఉత్పత్తులపై సెల్లర్ ఫీజును 3 నుంచి 12శాతం మేర తగ్గించింది.

## జోరు తగ్గని స్టాక్ సూచీలు



**ముంబై, మార్చి 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్‌లోనూ సూచీలు భారీగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా లాభపడడంతో చాలా రోజుల తర్వాత మళ్లీ 78 రోజుల మార్కును అందుకుంది. నిఫ్టీ 23,700 స్థాయిని దాటింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి రూ.418 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం ఒక శాతం మేర లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 77,456.27 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,107.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1078.87 పాయింట్ల లాభంతో 78వేలకు కాస్త దూరంలో 77,984.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 23,700 పాయింట్ల మార్కును దాటింది. చిరికి 307.95 పాయింట్లు లాభపడి 23,658.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.64కు చేరింది. ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. గత కొన్ని నెలలుగా విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలకు దిగడంతో మార్కెట్లు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నాయి. గత మూడు నాలుగు సెషన్లుగా నెట్ బయ్యర్లుగా నిలుస్తుండడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. శుక్రవారం పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దాదాపు రూ.7,470 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అమెరికాలో బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం కూడా మన మార్కెట్లకు పాజిటివ్‌గా మారింది.

## ఎటిఎం ఛార్జీల పెంపు




**ముంబై, మార్చి 24:** ఎటిఎం ఇంటర్‌ఛేంజ్ ఫీజుల పెంపునకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఆర్థిక లావాదేవీలకు రూ.2, ఆర్థికేతర లావాదేవీలకు రూ.1 ఛార్జీలను పెంచింది. మే 1 నుంచి అమల్లోకి రానున్న ఈ ఛార్జీల పెంపు పరిమిత ఎటిఎం నెట్‌వర్క్ ఉన్న చిన్న బ్యాంకులపై ఎక్కువ ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. పెంచిన ఇంటర్‌ఛేంజ్ ఫీజులను కస్టమర్లకు బదిలీ చేయాలా వద్దా అనే దానిపై బ్యాంకులు ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కానీ చివరికి భారాన్ని వినియోగ దారులపైనే వేస్తారన్న చర్చ సాగుతోంది. గత పదేళ్లలో ఇంటర్ చేంజ్ ఫీజులను సవరించినప్పుడల్లా బ్యాంకులు ఆ భారాన్ని కస్టమర్ల పైనే వేశాయి. ఈసారి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ ఉండదని, బ్యాంకులు కస్టమర్లకు ఫీజులు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎటిఎం ఇంటర్ చేంజ్ ఫీజు అనేది ఎటిఎం సేవలను ఉపయోగించడానికి ఒక బ్యాంకు మరొక బ్యాంకుకు చెల్లించే ఛార్జీ. ఆర్‌బిఐ గతంలో 2021 జూన్‌లో ఇంటర్‌చేంజ్ ఫీజును సవరించింది. నగదు ఉపసంహరణ వంటి ఆర్థిక లావాదేవీలకు ఇంటర్ఛేంజ్ ఫీజును రూ.17 నుంచి రూ.19కి, బ్యాలెన్స్ ఎంక్వైరీలు వంటి ఆర్థికేతర లావాదేవీలకు ఇంటర్ఛేంజ్ ఫీజును రూ.6 నుంచి రూ.7కు పెంచారు. ఇంటర్ఛేంజ్ ఫీజుల పెంపునకు అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పిసిఐ) మార్చి 13న బ్యాంకులు, ఇతర వాటాదారులకు తెలియచేసింది. ఇంటర్‌ఛేంజ్ ఫీజుల పెంపును అమలు చేసేందుకు ఎన్‌పిసిఐ ఆర్‌బిఐ అనుమతి కోరింది. ప్రస్తుత ఫీజు విధానంలో కార్యకలాపాలు నడపడం ఆర్థికంగా కష్టంగా ఉన్న వైట్ లేబుల్ ఎటిఎం ఆపరేటర్ల విజ్ఞప్తుల మేరకు ఇంటర్ ఛేంజ్ ఫీజును పెంచినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## అదానీ గ్రూప్‌కు రూ.3.4 లక్షల కోట్ల నష్టం..



**ముంబై, మార్చి 24:** 2025 ఆర్థిక సంవత్సరం అదానీ గ్రూప్‌కు చాలా అస్థిరంగా ఉంది. గ్రూప్ కంపెనీల షేర్లలో గణనీయమైన క్షీణత కనిపించింది. ఈ క్షీణతకు ప్రధాన కారణం అమెరికాలో వచ్చిన ఆరోపణలే. దీనిని అదానీ గ్రూప్ ఎప్పుడూ అంగీకరించలేదు. స్టాక్ మార్కెట్ డేటాను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ మార్కెట్ 21 శాతం లేదా రూ.3.4 లక్షల కోట్ల నష్టాన్ని చవిచూసింది. నివేదిక ప్రకారం.. అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. ఈసంవత్సరం వారి మార్కెట్ కేపిటలైజేషన్‌లో దాదాపు సగభాగాన్ని తుడిచిపెట్టాయి. ఆతర్వాత అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఉంది. అదానీగ్రీన్ ఎనర్జీ మొత్తం మార్కెట్ క్యాప్ రూ.1.46 లక్షల కోట్లు కాగా, మార్చి 28, 2024న, ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజు, కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2.90 లక్షల కోట్లుగా నమోదైంది. దీని అర్థం కంపెనీ తన మార్కెట్ క్యాప్‌లో దాదాపు 50 శాతం కోల్పోయింది. ఈ సంవత్సరం షేరు ధర 27 శాతం పడిపోయిన గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్, మార్కెట్ క్యాప్‌లో రెండవ అతిపెద్ద క్షీణతను రూ. 94,096 కోట్లకు చేరుకుంది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ కూడా క్షీణతను చూసింది. అదే కాలంలో దాని మార్కెట్ కేపిటలైజేషన్ రూ.33,029 కోట్లు లేదా 11.40 శాతం తగ్గింది. అదానీ టోటల్ గ్యాస్ మార్కెట్ క్యాప్ 31.84శాతం తగ్గింది. అంటే కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.32,411.40 కోట్లు తగ్గింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ మార్కెట్ క్యాప్ 18.95 శాతం తగ్గి రూ.14,546.59 కోట్లకు చేరుకుంది. అదానీ యాజమాన్యంలోని సిమెంట్ స్టాక్స్ కూడా క్షీణించాయి. ఏసీసీ, అంబుజా సిమెంట్స్ వరుసగా 23.10శాతం, 15.92శాతం పడి పోయాయి. అదానీ విల్మార్ 17.35శాతం క్షీణించగా, సంఘి ఇండస్ట్రీస్ 36.84శాతం క్షీణించాయి. ప్రాంతీయ అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ అదానీ పవర్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో 2.11శాతం స్వల్ప క్షీణతను చూసింది. 2025లో అదానీ స్టాక్ క్షీణతకు విస్తృత స్టాక్ మార్కెట్ బలహీనతతో సహా అనేక కారణాలు కారణమని చెప్పవచ్చు. మార్చి 31, 2025తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత ఈక్విటీ మార్కెట్ స్థూల ఆర్థిక సవాళ్లు, బలహీనమైన పట్టణ వినియోగం, ట్రంప్ సుంకాల చుట్టూ అనిశ్చితితో సహా భౌగోళిక రాజకీయ నష్టాలను ఎదుర్కొంటుంది.

## 5జి విస్తరణపై నోకియా నివేదిక..




**ముంబై, మార్చి 24:** దేశంలో వివిధ టెలికం సంస్థలు 5జి నెట్‌వర్క్ పరిధిని విస్తరిస్తున్నాయి. ఇందుకోసం అవసరమయ్యే మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఇటీవల విడుదలైన 'నోకియా 2024 మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్ రిపోర్ట్' దేశీయ 5జి నెట్‌వర్క్ విస్తరణను విశ్లేషించింది. దేశవ్యాప్తంగా మెరుగవుతున్న టెలికం కనెక్టివిటీని ఈ నివేదిక హైలైట్ చేసింది. 2024లోనే 5జి డేటా ట్రాఫిక్ మూడు రెట్లు పెరగడం విశేషం. మెట్రోపాటిటన్ ప్రాంతాల్లో మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ వాడయంలో 5జి నెట్‌వర్క్ ప్రస్తుతం 43శాతం వాటాను కలిగి ఉంది. 2023 నుంచి ఈ వాటా దాదాపు రెట్టింపు అయింది. 2024లో ప్రతి వినియోగదారుడి సగటు నెలవారీ డేటా వినియోగం 27.5 జిబికి చేరుకుంది. గత ఐదేళ్లలో 19.5శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు చొప్పున ఈ వినియోగం పెరిగింది. స్మార్ట్‌ఫోన్లు పెరగడం, మెరుగైన ఇంటర్నెట్ సేవలు, డిజిటల్ కంటెంట్ వ్యాప్తి ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి. దేశంలో 5జి ఎకోసిస్టమ్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అందుకు కావాల్సిన పరికరాలు, మౌలిక సదుపాయాలు రెట్టింపు అవుతున్నాయి. 2025 నాటికి దేశంలో దాదాపు 90శాతం స్మార్ట్‌ఫోన్లు 5జి సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని అంచనా.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.